www.manatelangana.news

Mana Telangana

# మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 14 | సంచిక: 165 | సోమవారం | 15 డిసెంబర్, 2025

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు : 14 | వెల రూ.5.00

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



ములుగు మండలం, పత్తిపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

## ఫస్ట్ ఫేజ్ ఫలితాలే

# రిపీట్

- రెండో విడత పల్లెపోరులో కాంగ్రెస్ జయభేరి • మెజార్టీ స్థానాలు గెలుచుకున్న హస్తం • బిఆర్ఎస్‌కు రెండో స్థానం
- బిజెపి కన్నా ఇతరులకే ఎక్కువ స్థానాలు • ఉదయం స్వల్ప సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగిన పోలింగ్
- 85.86% నమోదు • మెదక్ జిల్లాలో లాటరీతో విజేత నిర్ధారణ • నిర్మల్ జిల్లాలో ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన అభ్యర్థి
- ఓటేసిన పలువురు ప్రజాప్రతినిధులు • సంగారెడ్డి జిల్లాలో మరణించిన వ్యక్తికి పట్టం

**మనతెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్రంలో రెండో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయబావుటా ఎగురవేశారు. మొదటి విడతలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని జోష్ మీదున్న ఆ పార్టీ, రెండో విడతలోనూ విజయపరంపర కొనసాగించింది. 193 మండలాల్లో 3,911 గ్రామ పంచాయతీ సర్పంచి స్థానాలకు, 29,913 వార్డు స్థానాలకు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగింది. రాత్రి 11 గంటల వరకు ప్రకటించిన 3,867 సర్పంచి స్థానాలకు, 29,831 వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల ఫలితాలను ప్రకటించింది. అందులో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,217 సర్పంచి స్థానాల్లో విజయం సాధించింది. బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు 1,180, బిజెపి మద్దతుదారులు 262 స్థానాల్లో గెలుపొందారు. 618 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. రెండో విడతలో మొత్తం 4,331 సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, అందులో 415 స్థానాలు ఏకగ్రీవం కాగా, 5 స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. దాంతో 3,911 సర్పంచి స్థానాలకు, 29,913 వార్డు స్థానాలకు పోలింగ్ తరువాయి 13లో



ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు





ఆదివారం ఢిల్లీలోని రాంలీల మైదానంలో జరిగిన 'ఓట్ చోరీ–గద్దీ చోడ్' మహాధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక తదితరులు

## రాజ్యాంగం రద్దుకు

# కమలం కుట్రలు

- రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది.. • ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఓటు హక్కు ఇవ్వొద్దని గోల్వాల్కర్ వాదించారు.. • కానీ, గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించారు.. • అందుకే నేడు ప్రభుత్వాల ఏర్పాటులో వారుకూడా భాగస్వాములు కాగలిగారు..
- ఓట్ చోరీ తర్వాత ఆధార్, రేషన్ కార్డులను రద్దు చేయడానికి బిజెపి యత్నాలు • ఓట్ చోరీపై రాహుల్ సమరానికి తెలంగాణ సంపూర్ణ మద్దతు • ఢిల్లీ ఓట్ చోర్ గద్దీ చోడ్ ధర్నాలో సిఎం రేవంత్




మహాధర్నాలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మన తెలంగాణ**/హైదరాబాద్: రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బిజెపి కుట్ర చేస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఓట్ చోరీ తర్వాత ఆధార్, జమీన్, రేషన్ కార్డులనూ రద్దు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఓట్ చోరీ – గద్దీ చోడ్ పేరిట ఢిల్లీలోని రాం లీలా మైదానంలో ఏఐసిసి ఆదివారం నిర్వహించిన మహా ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. ఈ మహా ధర్నాలో ఏఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, పలువురు ఏఐసిసి నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పిసిసి చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్, వివిధ రాష్ట్రాల ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ నాడు మహాత్మా గాంధీ, అంబేద్కర్ తదితరులు రాజ్యాంగాన్ని రచించుకోవాల్సిన అవసరం ఉందని చర్చిస్తున్నప్పుడు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎంఎస్ గోల్వార్కర్ దళితులకు, గిరిజనులకు, మైనారిటీలకు, పేదలకు ఓటు హక్కు కల్పించరాదని అన్నారని చెప్పారు. అయితే గాంధీ, అంబేద్కర్ అదేమీ పట్టించుకోకుండా అందరికీ తరువాయి 13లో

## మోడీని గద్దె దింపుతాం

- సత్యం, అహింస ఆయుధంగా బిజెపిని చిత్తు చేస్తాం • ఢిల్లీ మహాధర్నాలో రాహుల్ ప్రతిజ్ఞ 3



## కాంగ్రెస్‌కు ఇది సానుకూల ఓటు

- ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసానికి ఈ విజయం అద్దం పడుతున్నది • బిఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు...బిజెపికి అధికారం రాదు • మంత్రివర్గ ప్రక్షాళన అధిష్ఠానం చూసుకుంటుంది
- నేను మంత్రివర్గంలో చేరే ప్రసక్తి లేదు • కెసిఆర్ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానం కెటిఆర్‌కు లేదు • ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ 3

## బిజెపికి వర్కింగ్ ప్రెసిడెంట్

- బీహార్ మంత్రి నితిన్ నబిన్ నియామకం • ప్రధాని మోడీ హర్షం • నడ్డా వారసుడిగా జాతీయ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశం? • పార్టీలో కీలక పదవిని చేపట్టిన పిన్న వయస్కుడిగా రికార్డు 2





## సాగు నీటి కోసం..

# పోరుబాట

- 19న కెసిఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ఎల్‌పి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం
- నదీ జలాలపై కేంద్రం వద్ద రాష్ట్రం మోకరిల్లడంపై కెసిఆర్ ఆగ్రహం
- నదీ జలాల హక్కుల పరిరక్షణకు ప్రజా ఉద్యమాలు తప్పవని నిర్ధారణ
- ప్రత్యక్ష ప్రజా పోరాటాలకు కార్యాచరణ ఖరారు చేయనున్న సమావేశం

**మనతెలంగాణ**/హైదరాబాద్: రైతుల నీటి హక్కులపై ఉద్యమానికి ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ సమాయత్తమవుతోంది. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఈ నెల 19వ తేదీన తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు బిఆర్ఎస్ఎల్‌పి సమావేశం, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనున్నది. కృష్ణా, గోదావరి జలాలతోపాటు సాగునీటి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. కృష్ణా గోదావరి జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి, పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకు పోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి మీద చర్చించనున్నారు. దాంతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గోదావరి కృష్ణా జలాలను కొల్లగొడుతున్న కూడా దానిని అడ్డుకునే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హక్కులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బిఆర్ఎస్ భావిస్తున్నది. ఇందులో భాగంగా తదుపరి నిర్మించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చించనున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 91 టిఎంసిలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 45 టిఎంసీలు ఇస్తే చాలు అని కేంద్రం ముందు దేబిరించడం బాధాకరమని, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 45 టిఎంసిలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరిల్లి రావడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమే అని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమే అని బిఆర్ఎస్ పార్టీ పేర్కొంటుంది. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి నల్లగొండ ప్రజల రైతాంగ ప్రయోజనాలు తరువాయి 13లో



సూర్యాపేట జిల్లా లింగంపల్లి గ్రామంలో ఉప్పల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## మేం తిరగబడితే

# రాష్ట్రం ఆగమే..

- ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు • కాంగ్రెస్ అరాచకాలను తట్టుకొని గెలిచిన అభ్యర్థులకు అభినందనలు • గులాబీ సైనికులకు శిరస్సు వంచి పాదాభివందనం • మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 3

## ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్ భారత్

- ఈ టైటిల్ సాధించిన తొలి ఆసియా జట్టుగా సరికొత్త రికార్డు
- ఇటలీతో జరిగిన ఫైనల్స్‌లో భారత్ ఘనవిజయం 14





## యూదుల పండగపై

# పేలిన తూటా

## 12 మంది దుర్మరణం

- ఆస్ట్రేలియా సిడ్నీ బీచ్‌లో ఉగ్రదాడి • వేడుకల్లో పాల్గొంటున్న జనంపై విచక్షణ రహితంగా కాల్పులు
- పలువురికి తీవ్రగాయాలు
- 50 రౌండ్లు కాల్చిన దుండగులు • ఎదురుకాల్పుల్లో ఓ దుండగుడి మృతి
- ఆస్ట్రేలియా ప్రధాని దిగ్భ్రాంతి • మోడీ సంతాపం 12



ఆదివారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు అందుకుంటున్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్

# విత్తన చట్టంపై కార్పొరేట్ సవరణం

**మన తెలంగాణ**/హైదరాబాద్: ప్రతి ఏటా నకిలీ విత్తనాలతో రైతుల నష్టపోతుడంటంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నకిలీ విత్తనాలను కట్టడి చేసేందుకు నూతన "విత్తన చట్టం 2025" ను తీసుకురానుంది. ఈ క్రమంలో విత్తన చట్టం కఠినంగా అమలు కాకుండా కార్పొరేట్ కంపెనీలు కుట్రలు చేస్తున్నాయనే ప్రచారం ఒక వైపు వినిపిస్తోంది. ఒకసారి చట్టం అమలు చేస్తే రైతులకు నాసిరకం విత్తనాలు, అమ్మకాలు చేసి అడ్డుగోలుగా దోచుకునే పరిస్థితులు ఉండబోవని కంపెనీలు భావిస్తున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో చట్టంలోని కొన్ని నిబంధనలను తొలగించి తమ నకిలీ విత్తన వ్యాపారానికి ఢోకా లేకుండా చూసుకునేందుకు కంపెనీలు పైరవీలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ నూతన చట్టం రాష్ట్ర రైతులకు హాని చేసేవిధంగా ఉందని సాక్ష్యాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వ్యాఖ్యానించారు. ముసాయిదా బిల్లు కంపెనీలకే వత్తాసు పలికే విధంగా కేంద్రం రూపొందించిందని ఆరోపించారు. అయితే చట్టం రూపకల్పన పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ చెపుతోంది. ఈ చట్టం పూర్తిగా రాష్ట్రాల అధికారాలు హరించే విధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ ఆరోపిస్తోంది. చట్టంలో నకిలీ విత్తనాలతో రైతుల నష్టపోతున్న నేపథ్యంలో సదరు కంపెనీలు నుండి నష్టపరిహారం చెల్లించే విధంగా చట్టంలో నిబంధనలు ఉంటే విత్తనాల కంపెనీలు నాణ్యమయిన విత్తనాలు తయారు చేస్తాయని వ్యవసాయ శాఖ పేర్కొంటుంది. కంపెనీలపై నియంత్రణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ చేతిలోకి వెళ్లడంతో సామాన్య రైతులకు జరిగే న్యాయం ప్రశ్నార్థకంగా మారనుంది. ముసాయిదాలో నూతన విత్తన తయారీలో కంపెనీలకు స్వీయ ధృవీకరణకు అనుమతి ఇవ్వడం, స్థానిక వాతావరణ, ఇతర అనుకూలతలతో సంబంధం లేకుండా తరువాయి 13లో

## వరి సేకరణ లక్ష్యం పెంచాలి

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి ఉత్తమ్ లేఖ 2





# రాములోరి గోటి కోటి తలంబ్రాలకు వరి కోత

**వడ్లు వలిచే కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే..**

**మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి వచ్చే యేడాదిలో నిర్వహించే కల్యాణ మహోత్సవానికి గోటి కోటి తలంబ్రాలకు వరికోతలు మొదలయ్యాయి. యేటా ఖమ్మం నగరానికి చెందిన శ్రీ లక్ష్మి బాలాజీ సేవా సమితి కోటి గోటి తలంబ్రాలు రాములోరికి అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి సంబంధించి ఈ ఏడాది సెప్టెంబర్ 7న చింతకాని మండలం, వందనం గ్రామంలో వేముల పల్లి సీతారాంబాబు పొలంలో సమితి ఆధ్వర్యంలో వరి పంట సాగు చేశారు. ఆ రాములోరి దయ వల్ల పంట బాగా పండి చేతికి వచ్చినట్లు సమితి అధ్యక్షురాలు వద్దే లక్ష్మి తెలిపారు. ఆదివారం సమితి సభ్యులతో కలిసి ఆ పంటను కోసినట్లు చెప్పారు. త్వరలో పలు ఆలయాల్లో ఈ వడ్లు వలిచేందుకు పంచనున్నట్లు తెలిపారు. ఈ వడ్లు వలిచే కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ వడ్లు వలిచి కోటి గోటి తలంబ్రాల తయారీలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, తద్వారా ఆ సీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి బాలాజీ సేవా సమితి సభ్యులు విజయలక్ష్మి, రేవతి, మౌనిక, రజిత, విజయ, లక్ష్మి, శ్రావణి, రాము, పూర్ణ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు

**ఢిల్లీలో రాష్ట్రపతి నుంచి అవార్డు స్వీకరించిన ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్**

**మన తెలంగాణ/హైదరాబాద్:** భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు 2025లో భాగంగా రాష్ట్ర పనితీరు అవార్డు విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి ద్వితీయ బహుమతి లభించింది. రాష్ట్ర నియమిత ఏజెన్సీ (ఎస్‌డిఎ) పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టిజిఆర్‌ఇడిసిఒ) ఆధ్వర్యంలో ఇంధన పరిరక్షణ, ఇంధన సామర్థ్యం రంగంలో తెలంగాణ కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు ఈ అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆదివారం తెలంగాణ ప్రభుత్వం తరపున ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, టిజిఆర్‌ఇడిసిఒ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వి.అనిల ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్‌ఇడిసిఒ జనరల్ మేనేజర్ జిఎస్‌వి ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.వెంకట రమణ కూడా పాల్గొన్నారు. ఇంధన పరిరక్షణలో తెలంగాణ చేపట్టిన నిరంతర, ప్రభావవంతమైన కార్యక్రమాల వల్ల వచ్చిన గుర్తింపుగా ఈ అవార్డు వచ్చిందని వారు పేర్కొన్నారు. ముఖ్యమైన విజయాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో అమలు చేసిన కూల్ రూఫ్ డెమో ప్రాజెక్ట్ ఒకటని తెలిపారు. ఇది 36,746 చదరపు అడుగుల విస్తీర్ణంలో అమలు చేయడం ద్వారా ఏటా సుమారు 7,000 కెడబ్ల్యుహెచ్ విద్యుత్ ఆదా అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇది పట్టణ ఉష్ణ ద్వీప ప్రభావాలను తగ్గించడానికి, భవనాలలో ఉష్ణ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి దోహదపడుతుందని తెలిపింది.

## ఖరీఫ్‌లో వరి సేకరణ లక్ష్యాన్ని పెంచాలి

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీకి మంత్రి ఉత్తమ్ లేఖ**



**మన తెలంగాణ/హైదరాబాద్ :** ఖరీఫ్ 2025–26 లో ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగిన నేపథ్యంలో కేంద్రం నిర్దేశించిన సేకరణ లక్ష్యం సరిపోవడం లేదని, రైతులు నష్టపోకుండా ఉండాలంటే వరి సేకరణ లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నులు (54 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం)కు పెంచాలని కోరుతూ తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాశారు. అదే విధంగా రాష్ట్రంలో నిల్వ సామర్థ్యం పెంచేందుకు అదనంగా 15 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మించేందుకు కేంద్ర పథకాల కింద మంజూరు చేయాలని కోరారు. గత సంవత్సరాల పెండింగ్ సబ్సిడీల విషయాన్ని కూడా లేఖలో మంత్రి ప్రస్తావించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించిన కీలక ఆపరేషనల్, ఆర్థిక సమస్యలపై కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఆయన అన్నారు. రబీ 2024–25 సీజన్‌కు అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఉడికించిన బియ్యం లక్ష్యాన్ని కేటాయించాలని, ఖరీఫ్ 2024–25కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ గడువును 2026 జనవరి 31 వరకు పొడిగించాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే రేక్‌ల కొరత కారణంగా ఎఫ్‌సిఐ గోదాముల్లో ఉడికించిన బియ్యం నిల్వలు పెరిగాయని, వాటి తరలింపుకు అదనపు రేకులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2014–15లో అధిక మిల్లింగ్ బియ్యానికి సంబంధించి రూ. 1,468 కోట్ల సబ్సిడీ విడుదల చేయాలని, అలాగే 2022 ఏప్రిల్‌లో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై) కింద పంపిణీ చేసిన 89,988 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన రూ.343.27 కోట్ల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ అంశాలపై త్వరితగతిన అనుకూల నిర్ణయాలు తీసుకుంటే రాష్ట్రంలో ధాన్యం సేకరణ సజావుగా సాగడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ఆర్థిక భారం కూడా తగ్గుతుందని వెల్లడించారు.

## మరణించిన ఉద్యోగికి ఎన్నికల డ్యూటీ

**అధికారుల నిర్లక్ష్యానికి మచ్చుతునక**

**మన తెలంగాణ/కడెం :** మృతి చెందిన ఉద్యోగికి ఎలక్షన్ డ్యూటీ వేసిన సంఘటన నిర్మల్ జిల్లా, కడెం మండలం, పెద్దూర్ తండాలో చోటుచేసుకుంది. ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు వీలుగా పెద్దూరు తండాకు చెందిన హార్టికల్చర్ ఉద్యోగికి అధికారులు డ్యూటీ వేశారు. దీంతో పలువురు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గ్రామానికి చెందిన సదరు ఉద్యోగి మరణించడంతో, కానీ అతనికి ఎలక్షన్ డ్యూటీ వేయడమేంటని పలువురు ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించే ఎన్నికల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యమని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు రాజేష్ నాయక్ విమర్శించారు. ఇప్పటికైనా ఉద్యోగుల జాబితా పూర్తిగా తెలుసుకున్నాకే ఎన్నికల విధులకు కేటాయించాలని అన్నారు.

## చిరుత దాడి, రెండు లేగదూడలు బలి

**మన తెలంగాణ/దోమకొండ:** కామారెడ్డి జిల్లా, దోమకొండ మండలం, అంబర్పేట్ గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున బెంజరం ప్రవీణ్‌రెడ్డి, రంగోలు స్వామిగౌడ్‌కు చెందిన రెండు ఆవు దూడలను వ్యవసాయ బావి వద్ద చిరుత పులి కొరికి చంపిందని మాచారెడ్డి అటవీ క్షేత్ర అధికారి రమేష్ తెలిపారు. ఈ నేపథ్యంలో చిరుత ఆనవాళ్లు గుర్తించేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా చిరుత కదలికలను గుర్తిస్తామని అన్నారు. గ్రామంలో చిరుత సంచరిస్తున్నట్లు అనుమానిస్తున్నామని, అంబర్పేట్, ఈ గ్రామానికి చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు ఒంటరిగా వ్యవసాయ బావుల వద్దకు వెళ్లకూడదని ఆ గ్రామాల్లో అవగాహన కల్పించామన్నారు. గ్రామ శివార్లలో ఒంటరిగా తిరగకుండా వ్యవసాయ బావుల వద్ద బర్లు, ఎడ్లు, మేకలు, పాడిపశువులను ఉంచొద్దని ఆయన సూచించారు.

# కమలానికి కార్యనిర్వాహక అధ్యక్షుడు

- బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబీన్ సిన్హా
- బీహార్‌కు చెందిన మంత్రికి పగ్గాలు
- 45 ఏళ్ల వయసులోనే జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు
- ప్రధాని నరేంద్ర మోడీ హర్షం

**న్యూఢిల్లీ :** బిజెపి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హాను నియమించారు. ఆదివారం బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయనకు ఈ కార్యనిర్వాహక బాధ్యతలు ఖరారు చేశారు. నితిన్ నబీన్ ఇప్పుడు బీహార్ రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. 45 సంవత్సరాల నితిన్ పార్టీకి ఇప్పుడున్న జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా స్థానంలో వెళ్లుతారని భావిస్తున్నారు. అయితే ఆయనకు పూర్తి స్థాయి అధ్యక్ష బాధ్యతలు కాకుండా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఆయన ఎంపిక గురించి సమావేశం తరువాత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన వెలువరించారు. నబీన్ బీహార్ పిడబ్ల్యుడి మంత్రిగా ఉన్నారు. పాట్నాలోని బంకీపూర్ స్థానం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాయస్థ కులానికి చెందిన నబీన్ వయస్సు 45 సంవత్సరాలు. ఈ విధంగా చూస్తే బిజెపికి అతి చిన్న వయస్కుడైన అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న నేతగా నిలిచారు. ఇప్పటి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఈ పదవికి 2020లో నియమితులు అయ్యారు. తమ పూర్తి కాలం ముగించుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల దశలో పార్టీ సారథ్య బాధ్యతల నిర్వహణను కూడా బిజెపి నేతగా నిర్వర్తించారు. నబీన్ నియామకం పట్ల ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఆయన కష్టపడి పనిచేసే కార్యకర్త అన్నారు. ఉత్సాహవంతుడు, అంకితభావంతో పనిచేసే నబీన్‌తో పార్టీ మరింత శక్తివంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ అధ్యక్షులు అయిన నబీన్ తండ్రి నబీన్ కిశోర్ ప్రసాద్ శర్మ , ప్రముఖ బిజెపి నేత. మాజీ ఎమ్మెల్యే, బంకీపూర్ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. సీనియర్ నబీన్ మృతితో ఈ స్థానంలో ఎమ్మెల్యేగా వచ్చిన నితిన్ తన పట్టు బిగిస్తూ సాగుతున్నారు. పాట్నాలో జన్మించిన నబీన్ ఇటీవలి బీహార్ ఎన్నికల్లోనూ తమ పాత స్థానం నుంచే సమీప ప్రత్యర్థిపై 51000కు పైగా ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. వచ్చే ఏడాది పలు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఈ దశలో పార్టీ కార్యనిర్వాహక కీలక బాధ్యతల్లోకి వచ్చిన నితిన్‌పై రాష్ట్రాలలో బిజెపి బలోపేతం దిశలో కీలక చర్యలు తీసుకోవల్సిన బాధ్యత ఏర్పడింది.అయితే ఆనవాయితీకి భిన్నంగా ఆయనను కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ప్రకటించడం పట్ల రాజకీయ వర్గాలు పలు విధాలుగా వ్యాఖ్యానాలకు దిగాయి. బిజెపి పార్టీపరమైన వ్యవహారాలలో యువతరానికి విశేష ప్రాధాన్యత ఇవ్వాలని, కార్యకర్తల స్థాయిలో మరింత అనుసంధానంతో పార్టీ ప్రజల్లోకి దూసుకువెళ్లాల్సి ఉందనే ఆలోచనల క్రమంలోనే నితిన్ నియామకం జరిగినట్లు వెల్లడైంది.



పాట్నాలో జరుగుతున్న కార్యకర్తల సదస్సులో నితిన్ నబీన్‌ను అభినందిస్తున్న బిజెపి ఎంపి రవిశంకర్‌ప్రసాద్

### పాటుపడే కార్యకర్తకే బాధ్యత

**నబీన్ ఎంపిక వెనుక మోడీ, షా కీలక పాత్ర**

అధికార బలీయ జాతీయ పార్టీ బిజెపిలో ఓ బీహారీ నేతకు కీలకమైన పార్టీ బాధ్యత అప్పగించారు. ఇప్పుడు బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్ కాబోయే పూర్తి స్థాయి అధ్యక్షులు కానున్న బీహారీ నేత నితిన్ నబీన్ ఎంపిక రాజకీయ వర్గాలలో విస్మయం కల్గించింది. జెపి నడ్డా స్థానంలో అవకాశం కోసం పలువురు సీని యర్ నేతలు ఎదురుచూశారు. కానీ పని చేసే వారికే పట్టం అనే సూత్రానికి అనుగుణంగానే వర్కింగ్ నబీన్ నియామకం జరిగింది. ఇటీవలి బీహార్ అసెంబ్లీ, చత్తీస్‌గఢ్‌లో పార్టీ ఇంచార్జీగా బిజెపి విజయానికి ఆయన చేసిన కృషిని అధినాయకులు, ముఖ్యంగా మోడీ, అమిత్‌షా గుర్తించారు. ఐదు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. బనిక్‌పూర్ నియోజక వర్గంలో ఓటర్లకు కృతజ్ఞతల సభల్లో తీరిక లేకుండా ఉన్న దశలోనే ఆయనకు బిజెపి నేత అయినట్లు సమాచారం పంపించి, పార్టీ అధినాయకత్వం విచిత్రమే చేసింది. కాయస్థ కులానికి చెందిన నబీన్ పవిత భూమి పుత్రుడు అని , పైగా సామాన్య జనం సంస్కృతి ఆచార వ్యవహారాలను క్షుణ్ణంగా తెలుసుకున్న వ్యక్తి అని కూడా ప్రధాని ప్రత్యేకంగా కితాబు ఇచ్చారు.



యుపి సిఎం ఆదిత్యనాథ్‌తో పంకజ్ చౌదరి

# యుపి బిజెపి అధ్యక్షుడిగా పంకజ్ చౌదరి

**ప్రస్తుత కేంద్ర మంత్రికి బాధ్యత**

**లక్నో :** ఉత్తరప్రదేశ్ బిజెపి నూతన అధ్యక్షులుగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి :యమితులు అయ్యారు.ఆదివారం ఆయన నియామకం గురించి కేంద్ర మంత్రి పియూష్ గోయల్ అధికారికంగా లక్నోలో ప్రకటించారు. బిజెపికి అత్యంత కీలకమైన యుపిలో పార్టీ సారథ్య బాధ్యతల నిర్వహణ ఎవరికి అప్పగించాలనే అంశంపై ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌లు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాఠక్ సమక్షంలో చౌదరి పేరును ప్రకటించారు. ఒక్కరోజు క్రితం శనివారం నాడు ఈ పదవికి చౌదరి ఒక్కరే అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ముందస్తు నిర్ణయం మేరకే ఆయన ఎన్నికను అధికారికంగా ఇప్పుడు పార్టీ అధినాయకత్వం తరఫున వెల్లడించారు. బిజెపి జాతీయ మండలి కొత్త సభ్యుల పేర్లను కూడా ఆదివారం పియూష్ గోయల్ ప్రకటించారు. దీనితో ఇప్పుడు మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 120కి చేరింది.

## ప్రజలతో ప్రభుత్వం ఫుట్‌బాల్ ఆడడం రాహుల్‌కి కనిపించడం లేదా?

**కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజం**



**మనతెలంగాణ/హైదరాబాద్:** ప్రజలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుతున్న రాజకీయ ఫుట్ బాల్ కనిపించడం లేదా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఏఐసిసి అగ్ర నేత రాహుల్‌గాంధీని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చిన వెంటనే వాలిపోతానని చెప్పిన రాహుల్‌గాంధీ ప్రజా సమస్యలను పక్కన పెట్టారని ఆయన ఆదివారం 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజల కష్టాల కంటే ఫుట్ బాల్ మ్యాచ్ చూసేందుకే రాహుల్‌గాంధీ ప్రాధాన్యం ఇచ్చారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలు వర్ణనాతీతం అని ఆయన పేర్కొన్నారు. పేదల ఇండ్లు కూలుస్తున్నారని, జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. వృద్ధులకు పెన్షన్లు అందడం లేదని, విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ జరగలేదని, రైతు బంధు విడుదల చేయలేదని, ఆరు గ్యారంటీలు గల్లంతయ్యాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

# రిటైర్ అయినా కుర్చీవదలని ఉద్యోగులు

- జెఎండి అండదండలతో ఇష్టారాజ్యం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగ దివ్యాంగులు

**మన తెలంగాణ / హైదరాబాద్ :** ఉద్యోగం, ఉపాధి లేక చదువుకున్న నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతుంటే మరో వైపు పదవీ విరమణ పొందిన కుర్చీ వదలని ఉద్యోగులు ఒకే చోట పాతుకుపోయి పనిచేయడం నిరుద్యోగుల ఆగ్రహానికి కారణమవుతోంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమంది ఉద్యోగులు రిటైర్ అయిన తర్వాత కూడా కుర్చీ వదలకుండా అదే పోస్టులో, అదే స్థానంలో కొనసాగుతున్న పరిస్థితి దివ్యాంగుల కార్పొరేషన్‌లో నెలకొంది. డిగ్రీలు, పిజీలు లాంటి ఉన్నత విద్యనభ్యసించిన దివ్యాంగ నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కోసం వేచి చూస్తుంటే, ఉద్యోగం కాదు కదా తమకు కనీసం ఉపాధి అయినా కల్పించాలని మొరపెట్టకుంటున్నా దివ్యాంగుల సంక్షేమశాఖ, దివ్యాంగుల కార్పొరేషన్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు వంశరాజ్ రామచంద్ర ఆందోళన వ్యక్తంచేశారు. చదువుకున్న దివ్యాంగ యువత చాలా మంది ఉన్నా దివ్యాంగుల కార్పొరేషన్‌లోనే ఖాళీ స్థానాలు భర్తీ చేయకుండా రిటైర్డ్ అయిన వారినే కొనసాగిస్తూ సంస్థ యాజమాన్యం దివ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. దివ్యాంగుల కార్పొరేషన్ కేంద్ర కార్యాలయంలో కీలక స్థానాల్లో కొంతమంది రిటైర్డ్ అయ్యి కూడా కొనసాగుతున్నారని, వారిపై అనేక ఆరోపణలు ఉన్నాయని ఆయన తెలిపారు. సంస్థ యాజమాన్యం అండదండలతోనే రిటైర్డ్ సిబ్బంది కొనసాగుతున్నారని, సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సంస్థ జెఎండి ఉద్దేశపూర్వకంగా వారిని కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. వారిని తొలగించి వారి స్థానాల్లో నిరుద్యోగ దివ్యాంగ యువతను తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకున్నా దివ్యాంగ విద్యావంతులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కాగా తెలంగాణ ఏర్పడిన తర్వాత దివ్యాంగుల సంక్షేమ శాఖలో గత 12 ఏండ్లుగా ఒకే చోట పాతుకుపోయి జెఎండి పనిచేస్తున్నారని, జెఎండితో పాటు రిటైర్డ్ ఉద్యోగులను వారి స్థానాల నుండి తప్పించినప్పుడే సంస్థ మనుగడ సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోక పోవడం పట్ల దివ్యాంగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జెఎండిపై ప్రారంభంలో సంస్థ చైర్మన్ కూడా ఆరోపణలు చేసినా ఇప్పటి వరకు విచారణ జరిపించక పోవడంపై దివ్యాంగులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జెఎండితో పాటు రిటైర్డ్ సిబ్బంది టైం పాస్ చేస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వంశరాజ్ రామచంద్ర పేర్కొన్నారు. కాగా సంస్థ ప్రధాన కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులను కొనసాగిస్తూ, సంస్థ యూనిట్లలో ఉద్యోగుల పదవీ విరమణతో యూనిట్లు మూతపడుతున్నా వారిని ఎందుకు కొనసాగించడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్కడ వారిని కొనసాగించినట్లైతే కనీసం యునిట్లు మూతపడేవి కావని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వంశరాజ్ రామచంద్ర కోరారు.

# హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం

- ముఠా గుట్టు రట్టు చేసిన హెచ్‌న్యూ
- ముగ్గురు అరెస్టు
- రూ.4.65 లక్షల విలువైన 11 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం

**మన తెలంగాణ/హైదరాబాద్ :** హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. డ్రగ్స్ సరఫరా, విక్రయాలకు పాల్పడుతున్న డ్రగ్స్ ముఠా గుట్టును హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రట్టు చేసింది. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌న్యూ), మాసబ్ ట్యాంక్ పోలీసులు ఆదివారం సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఎండిఎంఎ విక్రయిస్తున్న పేడ్లర్ ఒకరు, ఇద్దరు సబ్‌పేడ్లర్లను అరెస్ట్ చేశారు. అరెస్టయిన నిందితుల వద్ద నుంచి 11 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌తోపాటు మూడు మొబైల్ ఫోన్లు, బైక్, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ డ్రగ్స్ విలువ రూ. 4.65 లక్షలు ఉంటుందని హెచ్‌న్యూ అధికారులు వెల్లడించారు. ఈ ఎండి ఎంఎ డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్ తీసుకు వచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.



నిందితులు కార్తీక్ అలియాస్ అలెక్స్, బాలాజీ, దీపక్‌గా గుర్తించామన్నారు.1 గ్రాము ఎండిఎంఎ డ్రగ్స్‌ను సాచెట్లుగా ప్యాకింగ్ చేసి నిందితులు విక్రయించారన్నారు. నిందితుల్లో ఒకరైన బాలాజీ గతంలో ఎన్‌డిపిఎస్ కేసులో నిందితుడిగా ఉన్నారని హెచ్ న్యూ అధికారులు వెల్లడించారు. ఈ కేసులో అతడు అరెస్ట్ అయి, ఆ తర్వాత విడుదలై మళ్లీ ఈ డ్రగ్స్ వ్యాపారంలోకి వెళ్లాడని పోలీసులు చెప్పారు. ప్రకాశం జిల్లా, పెర్నమిట్ట నివాసి ఉప్పుటూరి కార్తీక్ అలియాస్ కార్తీక్ అలియాస్ అలెక్స్ ఆర్థిక సమస్యల కారణంగా చదువుకు స్వస్తి పలికాడని పోలీసులు తెలిపారు. పాల ఏజెన్సీ, గ్రానైట్ వ్యాపారాలలో విఫల ప్రయత్నాలు చేసిన తర్వాత, అతను నిరుద్యోగి అయ్యాడన్నారు. అతను అప్పుడప్పుడు మద్యం సేవించేవాడని తెలిపారు. గత ఐదు నెలలుగా ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నాడన్నారు. ఈ కాలంలో, అతను నేర నేపథ్యం ఉన్న తన బావమరిది బాలాజీతో సహవాసం చేయడం ప్రారంభించాన్నారు. ఈ నేపథ్యంలో కార్తీక్ ఎండిఎంఎ సేకరణ గురించి తెలుసుకున్నాడని,.పరారీలో ఉన్న సరఫరాదారుల నుండి డ్రగ్ కొనుగోలు చేయడానికి బెంగళూరుకు వెళ్లడం ప్రారంభించాడని పోలీసులు తెలిపారు. అతను ఎండిఎంఎని 1గ్రామ్ సాచెట్‌లలో తిరిగి ప్యాక్ చేసి లాభం కోసం హైదరాబాద్‌లో విక్రయించాడన్నారు. బాలాజీ అతని నుండి సాచెట్‌లను కూడా కొనుగోలు చేసి తిరిగి అమ్మాడని తెలిపారు. మరో నిందితుడు చిరుమామిళ్ల బాలాజీ నెల్లూరుకు చెందిన నేరేడ్‌మెట్ నివాసి. 2022లో తన తండ్రి మరణం తర్వాత తన వృద్ధ తల్లికి మద్దతు ఇస్తున్నాడన్నారు. బాలాజీ తన బి.ఎస్‌సి పూర్తి చేశాడని తెలిపారు. 2016లో (ఎలక్ట్రానిక్స్)లో చేరి, ఆ తర్వాత తన తండ్రి పాల వ్యాపారాన్ని నిర్వహించి, నెలకు రూ.22,000 సంపాదిస్తున్నాడన్నారు. అతను అవివాహితుడు, ఇద్దరు వివాహిత అక్కలు ఉన్నారు. అతను మద్యం, వోడ్కా, సిగరెట్లు తాగుతాడన్నారు, ఎండిఎంఎ వాడతాడని పోలీసులు తెలిపారు.

# 20న కొలువుదీరనున్న పంచాయతీ పాలకవర్గాలు

**మన తెలంగాణ/హైదరాబాద్:** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే పంచాయతీ కార్యాలయాల్లో కొత్త కార్యవర్గాలు కొలువు దీరేందుకు వీలుగా ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పాలకవర్గాలు లేక పంచాయతీలు సవాలక్ష సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా నిధుల సమస్యను ఎదుర్కొంటున్న ప్రభుత్వం కొత్త పాలక వర్గాలను సమావేశ పర్చాలని, తద్వారా కేంద్రానికి నివేదికలు పంపి ఆర్థిక సంఘం నిధులు రాబట్టుకునేందుకు శరవేగంగా పావులు కదుపుతోంది. దీనిలో భాగంగా ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లతో ప్రమాణస్వీకారం చేయించేందుకు వీలుగా పంచాయతీ కార్యవర్గాల తొలి సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరక్టర్ సృజన ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 20న తొలి సమావేశం నిర్వహించి కొత్తగా ఎన్నికైన వారితో ప్రమాణం చేయించాలని ఆదేశించారు. ఈ మేరకు ఆయా జిల్లాల అధికారులకు ఆ ఉత్తర్వుల్లో అధికారికంగా సమాచారం అందజేశారు. ఇందుకు వీలుగా ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది. కొత్త పాలక వర్గాలతో ప్రమాణస్వీకారం చేయించేందుకు ఈ నెల 9న ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులకు ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు తమ తమ జిల్లాల్లోని మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఈ సమాచారం అందించాలని పంచాయతీరాజ్ శాఖ డైరక్టర్ ప్రతి జిల్లా అధికారులకు జారీ చేసిన సర్క్యులర్‌లో ఆదేశించారు. ఆ మేరకు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# కెసిఆర్ కుమార్తె కాబట్టే కవిత లీడర్ అయ్యారు

- నేను పార్టీ మారడంపై హరీశ్‌రావుకు సంబంధం లేదు
- ఆ విషయంలో కవిత ఆరోపణ తప్పు
- కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యలు


**మన తెలంగాణ/హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కె. కవిత బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కుమార్తె కావడం వల్లే నాయకురాలు అయ్యారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. తనది ఎప్పుడైనా డైరెక్ట్ ఫైట్ ఉంటుందని కాగా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు వెనుక నుంచి పొడుస్తారని జగ్గారెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో విమర్శించారు. తాను, హరీష్‌రావు ఇద్దరమూ రాజకీయ శత్రువులమే అయినా పని విషయంలో ఇద్దరమూ పని పురుగులం అని ఆయన తెలిపారు. సంగారెడ్డిలో తాను రాహుల్‌గాంధీ సభ నిర్వహించినప్పుడు హరీష్‌రావును కెసిఆర్ తిట్టినట్లు తనకు సమాచారం ఉందన్నారు. దీంతో ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తనను ఓడించేందుకు హరీష్‌రావు తీవ్రంగా ప్రయత్నించారని ఆయన చెప్పారు. హరీష్‌రావుపై కోపంతోనే తాను బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చే రానని కవిత చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ మీ మధ్య ఉన్న పంచాయితీలోకి తనను ఎందుకు లాగుతారని ప్రశ్నించారు. తాను పార్టీ మారడానికి హరీష్‌రావుకు సంబంధం లేదన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆహ్వానం మేరకు తాను కాంగ్రెస్‌లో చేరానని జగ్గారెడ్డి చెప్పారు. కెసిఆర్, చంద్రబాబు నాయుడు కూడా గతంలో కాంగ్రెస్‌లో నాయకులేనని ఆయన తెలిపారు.



**నేను డిస్ట్రబ్ అయ్యాను..**

పార్టీలో తాను ఒక విషయంలో డిస్ట్రబ్ అయ్యానని జగ్గారెడ్డి బాధను వ్యక్తం చేశారు. అదేమిటని విలేకరులు పదే పదే ప్రశ్నించినా, ఆయన చెప్పకుండా దాట వేశారు. సమయం వచ్చినప్పుడు చెబుతానని అన్నారు. ఆ సమయం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించగా, వచ్చే ఏడాది మేలో చెబుతానని ఆయన సమాధానమిచ్చారు.

# కొనసాగుతున్న ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ



**మన తెలంగాణ/హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ మూడో రోజు ఆదివారం కొనసాగింది. విచారణలో ప్రభాకర్ రావును అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ చేయమని ఎవరు ఆదేశాలు ఇచ్చారు?, ఎలాంటి సాంకేతికత వాడారు?, వాటిని ఎక్కడి నుండి కొనుగోలు చేశారు? పబ్లిక్ డేటా ఎలా ట్యాపింగ్ చేశారు? అనే అంశాలపై సిట్ అధికారులు ప్రధానంగా విచారిస్తున్నారు. ప్రభాకర్ రావుకు చెందిన ఐదు ఐ క్లౌడ్ ఖాతాలలో ఇప్పటికే రెండు పాస్‌వర్డ్ రీసెట్ చేయగా మిగిలిన వాటిని తెరచి చూసేవిధంగా అధికారులు విచారిస్తున్నారు. దీంతో పాటు ప్రభాకర్‌రావు ఐదు జీమెయిల్ ఖాతాలు వినియోగించారని గుర్తించిన సిట్ వాటితోపాటు క్లౌడ్‌లో ఉన్న సమాచారంపై ఆరా తీస్తోంది.

ఒక ఐ క్లౌడ్‌కు సంబంధించి అమెరికాలో ఉన్న డివైస్‌లో లాగిన్ అయినట్లు గుర్తించిన సిట్ అక్కడ ఎందుకు లాగిన్ చేయాల్సి వచ్చిందని నిందితుడిని ప్రశ్నిస్తోంది. డిలీట్ చేసినా వాటిలో తన వ్యక్తిగత డేటా మాత్రమే ఉందని, ఫోన్ ట్యాపింగ్‌కు చెందిన ఎటువంటి డేటా డిలీట్ చేయలేదని ప్రభాకర్‌రావు చెప్పినట్టు సమాచారం. అయితే సుదీర్ఘంగా విచారిస్తున్నా ప్రభాకర్ రావు మాత్రం గతంలో చెప్పినట్లుగానే అంతంత మాత్రంగానే సమాధానాలు చెపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కీలకమయిన సాంకేతిక ఆధారాలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. ఆయనకు చెందిన క్లౌడ్ తెరిచినా పెద్ద ప్రయోజనం కనిపించకపోవడంతో వాటిని ఫోరెన్సిక్ విశ్లేషణ ద్వారా ఆధారాలు సేకరించాలని సిట్ అధికారులు బావిస్తున్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు మొత్తం 26 హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని, వాటి స్థానంలో ఏడు కొత్త హార్డ్ డిస్క్‌ల ఏర్పాటు, వీటితో పలు ఫోన్లలో డేటా సైతం తొలగించినట్లు గుర్తించిన అధికారులు వీటిపై ప్రధానంగా విచారిస్తున్నారు. ఈ క్రమంలో గూగుల్ జీమెయిల్, ఐ క్లౌడ్ ఖాతాల్లో ఉన్న డేటా కోసం కంపెనీని సంప్రదించేందుకు అధికారులు సిద్ధమయినట్లు తెలుస్తోంది.



## అంబులెన్స్‌లో వచ్చి ఓటేశాడు..

మన తెలంగాణ/వలిగొండ: తాను అనారోగ్యంతో బాధపడుతున్నా కూడా ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటిచెప్పేవిధంగా అంబులెన్స్‌లో పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఒక వ్యక్తి ఓటు వేసి ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడానికి వలిగొండ మండల కేంద్రానికి చెందిన బత్తిని సత్యనారాయణ గౌడ్ వచ్చాడు. అయితే, ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నా కూడా ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటిచెప్పేలా అంబులెన్స్‌లో వచ్చి ఓటు వేశాడు. పలువురు వ్యక్తులు నేటి యువత అతనిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని హితవు పలికారు.

## అభ్యర్థి భర్త అదృశ్యం, ప్రత్యక్షం



మన తెలంగాణ/చేగుంట: మెదక్ జిల్లా, చేగుంట మండలం, గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో నిలిచిన సర్పంచ్ అభ్యర్థి చేర్యాల సవిత భర్త జనార్ధన్‌రెడ్డి శనివారం రాత్రి ప్రచారం నిర్వహించి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో పోలీసులు వస్తున్నారనే భయంతో ఇంటికి రాకుండా అదృశ్యమయ్యాడు. జనార్ధన్‌రెడ్డి కనబడకపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐ, సిబ్బందితో గ్రామ శివారులో డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాతో వెతికినా కనబడలేదు. అయితే, ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు పొలాల్లో పరుగెత్తుకుంటూ కనబడడంతో పోలీసులు అతనిని పట్టుకున్నారు. తమ విచారణలో అన్ని బయటకు వస్తాయని డిఎస్‌పి తెలిపారు. అన్ని కోణా ల్లో విచారణ చేపడతామని తెలిపారు.

### ఎన్నికల్లో ఓడిపోతానని డ్రామా..ప్రత్యర్థుల ఆరోపణ

గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో పలువురు పోటీ చేస్తుండగా చేర్యాల సవిత భర్త జనార్ధన్‌రెడ్డి కావాలనే డ్రామా ఆడి, ఆదివారం ఉదయం వరకు కనబడకుండాపోయి 70 శాతం పోలింగ్ అయిన తరువాత బయటకు వచ్చాడని అతని ప్రత్యర్థులు ఆరోపించారు. కేవలం సానుభూతితో గెలవాలనే ఉద్దేశంతో ఈ డ్రామా ఆడాడని, గ్రామంలో మళ్లీ ఎన్నిక నిర్వహించాలని అధికారులను డిమాండ్ చేశారు.

## నిమిషం ఆలస్యం.. తప్పని నిరాశ



మన తెలంగాణ/ములుగు జిల్లా ప్రతినిధి: ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సమయం నియమించడంతో ఒక్క నిమిషం ఆలస్యంతో ఓటరు వెనుతిరిగిన సంఘటన ఆదివారం ములుగు జిల్లా, మల్లంపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి అదే గ్రామానికి చెందిన వేముల కుమారస్వామి వచ్చాడు. అప్పటికే సమయం మధ్యాహ్నం ఒంటి గంట కావడంతో పోలీసులు పోలింగ్ కేంద్రం గేటు మూసివేశారు. సమయం గడిచిపోయిందని, ఓటు వేయడానికి వీలు లేదని పోలీస్ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది చెప్పడంతో చేసేదేమీ లేక సదరు ఓటరు తన ఓటు హక్కు వినియోగించుకోకుండా ఉసూరుమంటూ తిరిగి వెళ్లిపోయాడు.

## చనిపోయినా.. గెలిచాడు


మన తెలంగాణ/రాయికోడ్: సంగారెడ్డి జిల్లా, రాయికోడ్ మండలంలో చనిపోయిన వ్యక్తి సర్పంచ్‌గా విజయం సాధించాడు. వివరాల్లోకి వెళ్తే.. పిపడ్‌పల్లి గ్రామంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపు తర్వాత కాంగ్రెస్ మద్దతుదారు, సర్పంచ్ అభ్యర్థి చల్కి రాజు 8 ఓట్లతో గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. తనను సొంత పార్టీ వాళ్లే మోసం చేస్తున్నారనే ఆవేదనతో కొద్దిరోజుల క్రితం రాజు ఆత్మహత్య చేసుకున్నాడు. తాజా ఫలితాల్లో అతను సర్పంచ్‌గా విజయం సాధించడం విశేషం. కాగా, చనిపోయిన వ్యక్తి సర్పంచ్‌గా ఎన్నికైన నేపథ్యంలో అధికారులు మరోసారి ఇక్కడ ఎన్నిక నిర్వహించనున్నారు. అప్పటివరకు ఉపసర్పంచ్‌ను ఇన్చార్జి సర్పంచ్‌గా నియమిస్తామని తెలిపారు.



చల్కి రాజు (ఫైల్ ఫోటో)

## సైనికుడికి దక్కని ఓటు హక్కు!

### అధికారుల నిర్వాకంతో తీవ్ర ఆవేదన



మన తెలంగాణ/నిజామాబాద్ టౌన్ : దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి పని చేసే ఓ సిఆర్‌పిఎఫ్ జవానుకు సొంత గ్రామంలో ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం దక్కలేదు. నిజామాబాద్ జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మంచిప్ప గ్రామానికి చెందిన జవాన్ ప్రవీణ్ ఎదుర్కొన్న ఈ చేదు అనుభవం ఎన్నికల అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. పోలింగ్ రోజున తన ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రవీణ్ ప్రత్యేకంగా గ్రామానికి వచ్చారు. తీరా పోలింగ్ కేంద్రానికి వెళ్లగా, అక్కడి అధికారులు చెప్పిన మాట విని ఆయన కంగుతిన్నాడు. 'మీ ఓటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇప్పటికే రాజమండ్రికి పంపారు' అని అధికారులు తేల్చిచెప్పారు. అధికారుల నిర్వాకంతో తీవ్ర ఆవేదనకు గురైన జవాన్ అక్కడే నిరసనకు దిగాడు. దేశ సేవలో ఉన్న తన ఓటును, తన అనుమతి లేకుండా మరొక ప్రాంతానికి ఎలా కేటాయిస్తారంటూ అధికారులను నిలదీశాడు. తనకు జరిగిన ఈ అన్యాయంపై జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## లక్కీ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

మన తెలంగాణ/ హైదరాబాద్: సర్పంచ్ ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి సంబంధించిన ఫలితాలు ఒక్కో విధంగా బయటపడుతున్నాయి. తాజాగా మెదక్ మండలం చీపురుదుబ్బ తండా సర్పంచ్‌గా కేతావత్ సునీత డ్రాలో విజయం సాధించారు. మొత్తం 377 ఓట్లు ఉండగా అందులో 367 ఓట్లు పోలింగ్ అయ్యాయి. సునీత(కాంగ్రెస్), బీమిలి(బీఆర్ఎస్) తరఫున పోటీ చేయగా అనూహ్యంగా ఇద్దరికీ సమానంగా ఓట్లు వచ్చాయి. రెండు ఓట్లు చెల్లనివి కాగా ఒకటి నోటాకు పడింది. అయితే ఇద్దరు అభ్యర్థులకూ సమాన ఓట్లు రావడంతో రిటర్నింగ్ అధికారి వెంకటయ్య డ్రా తీశారు.

# ఓటు చోరీ బిజెపి డిఎన్‌ఎలోనే ఉంది

- మోడీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం • కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ప్రతిజ్ఞ • రాంలీలా మైదానంలో ఓట్ చోర్, గద్దీ చోడ్ ర్యాలీ • వేలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు • సత్యం, అహింస ఆయుధంగా బిజెపిని కాంగ్రెస్ చిత్తుచేస్తుందన్న రాహుల్ • ఎన్నికల కమిషనర్లపై చర్యలు లేకుండాచట్టం చేసిన మోడీ సర్కార్ • కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ చట్టం రద్దు చేస్తామన్న కాంగ్రెస్ నేత • ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, ప్రియాంక గాంధీ, ముఖ్యనేతలు




న్యూఢిల్లీ: ఓటు చోరీ అనేది బీజేపీ డిఎన్ ఏలోనే ఉందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం నాడు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో నరేంద్రమోడీ ఆర్ ఎస్ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగిస్తామని కాంగ్రెస్ ప్రతిజ్ఞ చేసినట్లు వెల్లడించారు. రామ్ లీలా మైదానంలో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఓట్ చోర్ గద్దీ ఛోడ్ అనే ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ ప్రెసిడెంట్ సోనియాగాంధీ , పలువురు నాయకులు హాజరైన సమావేశానికి హాజరైన వేలాది మంది ఓట్ చోరీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పేర్లను ప్రస్తావించి వారు బీజేపీ కోసం పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సత్యాన్నే నమ్ముకున్నదని, సత్యమే ఆయుధంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని స్పష్టం చేశారు. మోడీ అండ్ కో కు అధికారం ఉందని, అందుకే వారు ఓట్ చోరీలో మునిగి పోయారని ఆయన ఆరోపించారు. మోడీ, అమిత్ షా ఆధ్వర్యంలో ఓట్ల చోరీ పెచ్చుపెరిగి పోయింది, కానీ, చివరికి సత్యానికే జయం. సత్యం, అహింస ఆయుధంగా కాంగ్రెస్ బీజేపీ ఆర్ ఎస్ఎస్ సర్కార్ ను ఇంటిదారి పట్టిస్తాం అని మాజీ కాంగ్రెస్ చీఫ్ రాహుల్ అన్నారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా దేశం మారు మూల ప్రాంతాలనుంచి ఆరు లక్షల సంతకాలను కాంగ్రెస్ పార్టీ సేకరించిందని, వాటిని రాష్ట్రపతికి అందజేస్తారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఓట్ల చోరీ, డబ్బుచోరీ, భూమి చోరీ,(కబ్జాలు), (స్వతంత్ర ప్రతిపత్తిగల) సంస్థల చోరీ, ఉపాధి చోరీ, హక్కుల చోరీ, ఎన్నికల చోరీ ప్రజల చోరీ ఇలాంటి చోరీ లే బీజేపీ అధికారంలోకి రావడానికి నిచ్చెన అయ్యాయని రాహుల్ గాంధీ ఆవేశంగా అన్నారు. అండమాన్ నికోబార్ దీవులలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, ప్రపంచం సత్యాన్ని చూడదు. అధికారాన్ని చూస్తుంది. అధికారంలో ఉన్నవారినే గౌరవిస్తుందని ఆని దుయ్యబట్టారు. బీహార్ ఎన్నికల సమయంలో బీజేపీ రూ. 10,000 ఇవ్వడాన్ని, ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదని, వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదని గాంధీ ఆరోపించారు. బీజేపీతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కయిందని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల కమిషన్ పై ఎలాంటి చర్యలకు అవకాశం లేకుండా బీజేపీ సర్కార్ ఓ చట్టం చేసిందని, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని మార్చి, ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటామని,దీనికి కొంత సమయం పట్టవచ్చు కానీ, సత్యమే జయిస్తుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. దేశంలో ఓట్ల దొంగతనం ఎలా జరుగుతుందో, ఎలా దొంగఓట్లను జోడిస్తూ, అసలైన ఓటర్లను తొలగిస్తున్నారో తాము రుజువులతో సహా చూపామని, అయినా ఎన్నికలకమిషన్ తమకు సమాధానం ఇవ్వలేదని ఆయన ప్రజలకు వివరించారు. మోదీ సర్కార్ చిన్న వ్యాపారులను నాశనం చేసిందని, తప్పుడు జీఎస్టీ అమలు చేసిందని, నిరుద్యోగం, కాలుష్యం వంటి సమస్యలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.


### ఓట్ల దొంగతనంపై జ్ఞానేశ్ బృందం సమాధానం చెప్పాలి: ప్రియాంక

ఓట్ల దొంగతనానికి ఎన్నికలకమిషన్ ఎలా అనుమతినిచ్చిందో జ్ఞానేశ్ కుమార్ ఆయన సహచరులు దేశ ప్రజలకు జవాబు చెప్పాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వద్రా డిమాండ్ చేశారు. రామ్ లీలా మైదానంలో ఆదివారంనాడు ఓట్ చోర్.. గద్దీ ఛోడ్ ర్యాలీలో ఆమె ప్రసంగించారు. ఎన్నికలకమిషన్, సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ వంటి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలను దుర్వినియోగం అవుతున్నప్పుడు, ఆ దుష్ట సంప్రదాయాన్ని ప్రజలే ఎదుర్కోవాలని, నిరసనలు తెలుపాలని పిలుపు నిచ్చారు. బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రియాంక గాంధీ బీజేపీని సవాల్ చేశారు. అలా పోటీ చేస్తే ఎప్పటికీ గెలవలేమని బీజేపీ పార్టీకి తెలుసు అన్నారు ఆమె. బీహార్‌లో ఓడిపోయినందుకు విపక్షాలు, కాంగ్రెస్ శ్రేణులు నిరుత్సాహపడకూడదని, ఓట్లు చోరీ ద్వారానే బీజేపీ గెలిచిందన్న విషయం దేశం మొత్తానికీ తెలుసునని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంక అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా బీహార్‌లోని ప్రతి మహిళకు అక్కడి సర్కార్ రూ.10 వేలు చెల్లించినా, ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదని ప్రియాంక గాంధీ విమర్శించారు. ఇది ఓటు చోరీ కాకపోతే ఏమిటి అని గద్దించారు.

### బీజేపీ వాళ్లు గద్దర్, ఓట్ల చోరీలో మునిగి పోయారన్న ఖర్గే

ఓట్ చోరీ చేసే బీజేపీ వాళ్లు గద్దర్లు అని, కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. ప్రజల ఓటు హక్కును, మహోన్నత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు బీజేపీ సర్కార్ ను గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరెస్సెస్ సిద్ధాంతాలు, మనుస్మృతి సిద్ధాంతాలు దేశాన్ని నాశనం చేస్తాయని, కేవలం కాంగ్రెస్ విధానాలు మాత్రమే దేశాన్ని రక్షించగలవని ఖర్గే స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని అంతం చేసే ప్రయత్నంలో బీజేపీ ఆరెస్సెస్ నిమగ్నమై ఉన్నాయని, హిందుత్వ పేరుతో దేశంలో ప్రజలను మళ్లీ బానిసత్వంలోకి నెట్టివేయాలని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ దేశానికి స్వాతంత్రం తెచ్చిన సమయంలో మోదీ, షా పుట్టలేదన్న విషయం గుర్తుంచుకోవాలని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దేశం కోసం ఎన్నోత్యాగాలు చేసిన మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, బీఆర్ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా వీరు మాట్లాడతారని, ఆరెస్సెస్‌ను నిషేధించిన వల్లభాయ్ పటేల్‌కు, నెహ్రూకు చీలిక రాజకీయాలు చేస్తారని దానిని తాము అనుమతించబోమని ఖర్గే హెచ్చరించారు.

# నెల రోజుల్లో దేశానికి కొత్త ప్రధాని



- మరాఠా నేతకు తదుపరి అవకాశం
- జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైళ్లలో సంచలనాలు
- సీనియర్ కాంగ్రెస్ నేత చవాన్ వ్యాఖ్యలు

పుణే: మన దేశానికి వచ్చే నెలరోజులలోపే నూతన ప్రధాన మంత్రి రావచ్చు, అదీ కూడా కరడుగట్టిన మరాఠానేతనే కావచ్చు అని సీనియర్ కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ చెప్పారు. ఇది తన జోస్యం కాదని కాబోయే నిజం అని ఆదివారం చెప్పారు. ఈ నెల 19వ తేదీన అమెరికాలో అత్యంత వివాదాస్పద జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైళ్లు అధికారికంగా విడుదల అవుతాయని, దీనికి ఇక్కడ ప్రధాని వైదొలగడానికి లింక్ ఉందని తేల్చిచెప్పారు. పుణేలోని పింప్రి చించ్వాడా ప్రాంతంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 19వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా పలు కీలక పరిణామాలు సంభవిస్తాయన్నారు. ఈ రోజున ట్రంప్ భవితవ్యం తేల్చే ఫైళ్లు ఆయన అనుమతితోనే చట్టపరంగా అమెరికా కాంగ్రెస్ ద్వారా వెలుగులోకి వస్తాయి. సంబంధిత ఫైళ్లలో పలు స్టింగ్ ఆపరేషన్ల క్రమాలు ఉన్నాయి, పలువురు ప్రపంచ స్థాయి నేతల పేర్లు ఫైళ్లతో వెలుగులోకి వస్తాయి. ఈ దశలో ఇప్పటికే ఎవరి పేర్లు ఉన్నాయనేది సోషల్ మీడియాలో చక్కర్లకు దారితీసింది. ఇప్పుడున్న ప్రధాని మారితే తరువాతి అవకాశం మహారాష్ట్ర నేతకే దక్కుతుందని తెలిపారు.అయితే ఎవరు ప్రధాని అవుతారు? ఆ మరాఠా నేత ఎవరు ? అనేది చెప్పలేనన్నారు. 19వతేదీ ఎంతో దూరంలో లేదని, ఫైళ్లలోని వివరాలు కొన్ని ఫోటోలుగా ఇప్పటికే వెలుగులోకి వచ్చాయని చవాన్ చెప్పారు. ఈ డాటా ప్రకారం పలు ప్రపంచ స్థాయి నేతలు అందులోనూ ప్రధాన మంత్రులు, దేశాధ్యక్షులు ఇతర ప్రముఖుల పేర్లు ఉన్నాయన్నారు. డాటా విడుదలకు ఇక్కడి అంటే దేశ రాజకీయ స్వరూపం మారడానికి సంబంధం ఉందనేది తాను చెప్పదల్చుకున్నానని చవాన్ స్పష్టం చేశారు.

# మేం తిరగబడితే రాష్ట్రం ఆగమే

- ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు • బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజం • దాడులను తట్టుకొని 50 శాతం స్థానాల్లో గెలిచిన పార్టీ శ్రేణులకు అభినందనలు • కార్యకర్త మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ, రూ.5 లక్షల ఆర్థిక సాయం



మన తెలంగాణ/నూతనకల్ : పంచాయతీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులపై దాడులకు తెగబడుతోంది, మేము తిరగబడితే తట్టుకోలేరు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అధికార పార్టీకి ఘాటుగా హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ గూండాల చేతిలో దారుణ హత్యకు గురైన బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పల మల్లయ్య కుటుంబాన్ని ఆయన ఆదివారం పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ పార్టీ ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేవలం పంచాయతీ ఎన్నికలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతగా భయపడుతోందని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో అద్భుతాలు చేశామని, రుణమాఫీ, ఇళ్లు, రేషన్ కార్డులు ఇచ్చామని కాంగ్రెస్ చెబుతున్న మాటలు నిజమే.. అయితే, ఎన్నికలంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన 420 హామీలు అమలు చేసి ఉంటే ప్రజలే బ్రహ్మరథం పట్టేవారని, కానీ వైఫల్యాల భయంతోనే ఆ పార్టీ శ్రేణులు దాడులకు, దౌర్జన్యాలకు తెగబడుతున్నారని మండిపడ్డారు. 'పదేళ్లు మేము అధికారంలో ఉన్నాం.. ఏనాడూ మీలాగా ఆలోచించలేదు. మేం కూడా మీలాగే ఆలోచించి ఉంటే ఈరోజు కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ పరిస్థితి ఉండేదా?' అ ని ప్రశ్నించారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని, కాం గ్రెస్ నేతలు ఇప్పటికైనా దిక్కుమాలిన రాజకీయాలు మా ని, ప్రజలకు మంచి చేయడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు కొనసాగితే, ఇక సహించేది లేదని, తాము కూడా తిరగబడక తప్పదని వ్యాఖ్యానించారు. అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పి, పరిస్థితి చేయి దాటిపోతుందని హెచ్చరించారు. తెలంగాణలో ఇలాంటి హింసాత్మక సంస్కృతి గతంలో లేదని, ఇది మంచి పద్ధతి కాదని విజ్ఞప్తి చేశారు.

### మల్లయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం..

మల్లయ్య చనిపోయిన వెంటనే రావాలనుకున్నా, ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతోనే ఆగానని తెలిపారు. మల్లయ్య కుటుంబానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, తప్పకుండా మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, రాగానే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు.

### బిఆర్ఎస్ శ్రేణులకు అభినందనలు

కాంగ్రెస్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నా, మొక్కవోని ధైర్యంతో పోరాడి పంచాయతీ ఎన్నికల్లో సుమారు 50 శాతం సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను కైవసం చేసుకున్న గులాబీ సైనికులకు కెటిఆర్ శిరస్సు వంచి పాదాభివందనం చేశారు. ప్రజలంతా కెసిఆర్ పాలన కోసం, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఎ జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు మల్లయ్య యాదవ్, బూడిద బిక్షమయ్య, నేతలు భూపాల్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ రాక మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది

### మెస్సీ, రాహుల్‌ను ఉద్దేశించి సిఎం రేవంత్ రెడ్డి ట్వీట్



మన తెలంగాణ/ హైదరాబాద్:"మీ రాక మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది.." అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రముఖ ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీని, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆదివారం ట్వీట్ చేశారు. 'ది గోట్ ఇండియా టూర్'లో భాగంగా అర్జెంటీనా దిగ్గజం, ఫుట్ బాల్ ప్రముఖ ఆటగాడు లి యోనెల్ మెస్సీ శనివారం హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సందడి చేసిన సంగతి తెలిసిందే. తన ఆహ్వానం మేరకు హైదరాబాద్‌కు విచ్చేసి తె లంగాణ ప్రజలను కనువిందు చేసినందుకు తా ను ఇంకా రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మెస్సీ బృందానికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడకు విచ్చేసిన ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీకి తాను ఎంతో రుణపడి ఉంటానని రేవంత్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు.. బిజెపికి అధికారం రాదు




- మంత్రివర్గ ప్రక్షాళన అధిష్ఠానం చూసుకుంటుంది • నేను కేబినెట్‌లో చేరే ప్రసక్తే లేదు • కెసిఆర్ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానం కెటిఆర్‌కు లేదు • ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

మన తెలంగాణ/హైదరాబాద్: ''బిఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు...బిజెపికి అధికారం రాదు..'' అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఓట్ చోర్ .. గద్దీ చోడ్ పేరిట ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఏఐసిసి చేపట్టిన మహా ధర్నాలో పాల్గొనేందుకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ మంత్రివర్గ ప్రక్షాళన అంశాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. తనకు మంత్రివర్గంలో చేరేందుకు ఛాన్స్ లేదన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల ఎంపికలో బిసిలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చామని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నారని ఆయన చెప్పారు. అప్పుడు హైదరాబాద్‌తో పోటీ పడేందుకు ఎవరికీ సాధ్యం కాదన్నారు. ప్రజల్లో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉన్నంత అభిమానం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ళు అధికారంలో ఉండి చేయలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం రెండేళ్ళలో చేశామని ఆయన వివరించారు. ఓట్ చోర్ – గద్దీ చోడ్ పేరిట తమ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ప్రజా ఉద్యమంతో దేశ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మహా ధర్నాతో కేంద్రానికి 'సెగ' తగులుతుందని భావిస్తున్నానని ఆయన చెప్పారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణతో ఐదున్నర కోట్ల మంది ముందుకు వచ్చి సంతకాలు చేశారని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తమ జేబు సంస్థగా భావిస్తున్నదని మహేష్ కుమార్ గౌడ్ దుయ్యబట్టారు.

### రెండో విడత ఫలితాలు ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి అద్దం పట్టాయి

రెండో విడత జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయదుందుభి మ్రోగించడంతో ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసాం మరోసారి నిరూపితమైందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ పాలన పట్ల గ్రామీణ ప్రజల్లో ఉన్న ఆదరణ, సంతృప్తిని ఓట్ల ద్వారా నిరూపించారని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి సమస్యలను గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలు, రైతులు, యువత ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేశారని ఆయన తెలిపారు. ఈ విజయంతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే చర్యలు చేపట్టిందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# హైదరాబాద్ బుక్ ఫెయిర్-38వ పుస్తక ప్రదర్శన




పుస్తకమంటే జ్ఞానం. సర్వజన నేస్తం. అధ్యయనం పట్ల నేటి యువత ఆసక్తి చూపుతున్నది. సమాజ మార్పులో పుస్తకం పాత్ర కీలకం. ఇంటర్నెట్ యుగంలో పుస్తకం ప్రాధాన్యత తగ్గుతున్నదనేది ఒట్టిమాటే. ఉన్నత చదువుల్లో బిజీగా ఉండి కూడా యువత రచనలు చేయడం మంచి పరిణామం. ఆహ్వానించదగినది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా పుస్తక ప్రదర్శనలకు ఆదరణ పెరుగుతున్నది. ఆ దిశలోనే హైదరాబాద్ బుక్ ఫెయిర్ చెప్పుకోదగ్గ పుస్తక ప్రదర్శనగా ఎదిగింది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది పుస్తక ప్రియులను ఒక్కచోటికి చేర్చి జాతరను తలపిస్తున్నది. సమాజాన్ని మేల్కొలిపే అక్షర సమూహంగా బుక్ ఫెయిర్ మారింది. డిసెంబరు 19 నుంచి 29 వరకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో గల అందెశ్రీ ప్రాంగణంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో 38వ హైదరాబాద్ పుస్తక ప్రదర్శన జరుగనున్నది.

## పుస్తకాల సంబురం
డిసెంబర్ 19నుంచి 29 వరకు, 2025




జీవితంలో ఎవరైనా కోరుకునేది సుహృద్భావ వాతావరణంలో బతకాలన్నదే. భిన్నమైన ఆచారాలు, సాంప్రదాయాలు పుట్టుకతో రావచ్చు గాక, వారందరినీ కలిపి ఉంచేది మానవీయతనే. భిన్నత్వంలో ఏకత్వం అనే భావన చెడకుండా కొనసాగాలంటే దానికి అనుగుణమైన రచనలను సమాజంలోకి వెదజల్లాల్సిన అవసరముంది. అంతిమంగా మనుషులను విభజించని సాహిత్యం రావాల్సిన అత్యావశ్యకత ఉంది. దానికై ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సిన బాధ్యత యువ రచయితలపై ఉందని మేము భావిస్తున్నాము. మానవజాతిని కదిలించే శక్తి పుస్తకానికి ఉంది. అధ్యయనం చేయకపోతే ఎదుటివారు చెప్పేదే నిజమనే భావనలోకి కూరుకుపోతాం. డాక్టర్లుగా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా మరే ఉన్నత ఉద్యోగంలో రాణించాలన్నా సామాజిక స్పృహ తప్పనిసరి. పుస్తకజ్ఞానం ఉన్నవారే జీవితంలో రాణిస్తారు. ఉన్నత స్థాయిలో ఉన్నవారినెవరిని పరిశీలించినా అది మనకు కనిపిస్తున్నది. మంచి సమాజం కావాలంటే పుస్తకాలు చదవాలి.

బాలసాహిత్యం కొనుగోలు పెరగటం మంచి పరిణామం. చిన్నపిల్లలతో విరివిగా కథల పుస్తకాలు చదివించాలి. ఇది పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తుంది. ఏఐ టెక్నాలజీ, సోషల్‌మీడియా ఇంకేం వచ్చినా, పుస్తకాలకు శాశ్వత విలువ ఉంటుంది. పుస్తకం చదివితే వచ్చే మానసికానందం వెలకట్టలేనిది. ప్రభుత్వ తోడ్పాటు మరింత పెరగాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న జాతీయ పుస్తక ప్రదర్శన నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిది. కొన్నేండ్లుగా బుక్ ఫెయిర్ నిర్వహణకు ఎన్టీఆర్ స్టేడియాన్ని ఉచితంగానే ఇస్తున్నది. దీనిలో పుస్తకాల ప్రదర్శనలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ప్రచారానికి కొన్ని స్టాళ్లను కేటాయిస్తున్నాం. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు సొంత భవనమంటూ లేదు. సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు జరుపుకునేందుకు ఒక కాన్ఫరెన్స్ హాల్ ఉండాలి. సాహితీ ప్రముఖులు, పుస్తకాల పబ్లిషర్స్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఉండటానికి కొన్ని రూములతో కూడిన భవనం ఉండాలి. అలాచేస్తే హైదరాబాద్ బుక్ ఫెయిర్ విశిష్టత, కదలిక, పనివిధానం పెరుగుతుంది. మరింత మెరుగవుతుంది. ఆ వైపుగా ప్రభుత్వం సహకరించాలి.



పాఠశాలలు, కళాశాలల్లో సామాజిక, సాహిత్య శాస్త్రాల అధ్యయనం పెరగాలి. పాఠశాలలు, కళాశాలల్లో సామాజిక, సాహిత్య, శాస్త్రాలు చదువుకునే అవకాశాలను పెంచాలి. ఆవైపు పిల్లలను తీర్చిదిద్దాలి. నిజమైన చరిత్రలు నమోదు కావాల్సిన అవసరముంది. మరుగునపడిన పుస్తకాల ప్రస్తావన తెరపైకి తేవాలి. బుక్ ఫెయిర్‌లో నచ్చిన పుస్తకం, ప్రభావితం చేసిన పుస్తకం అనే థీమ్‌తో ప్రముఖ రచయితలు, కవులతో 'పుస్తక స్ఫూర్తి' చర్చావేదిక నడుస్తోంది. మరుగునపడిన అనేక పుస్తకాల ప్రస్తావన మళ్లీ తెరమీదికి వస్తోంది. కొత్తతరంలో ఆసక్తిని రేకెత్తించి, వాటిని చదవడానికి పురిగొల్పే వాతావరణాన్ని తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశం.

చదువు జ్ఞానానికి సింబల్. ప్రస్తుతం చదువుకోవడం జ్ఞానానికి సింబల్ అనే భావన నుంచి ఉద్యోగం కోసం చదువు అనే పరిస్థితి ఉంది. విద్యాలయాల్లో చదువుల నిర్వచనం మారి మార్కులతో విద్యను కొలిచే పద్ధతి వచ్చింది. దీంతో జనరల్ బుక్స్ చదవడం మానేసి ఆ సబ్జెక్ట్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి. ఉద్యోగాల సాధనకు పనికొచ్చే చదువే ముందుకొస్తున్నది. అందుకే సాహిత్య, సామాజిక, శాస్త్రాలను చదివే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్న ది. ఇది నాణానికి ఓవైపు మాత్రమే. మరోవైపు పరికించి చూస్తే రాయడం, చదవడం, అచ్చువేయడం వైపు యువత ఎక్కువ దృష్టి సారించడం శుభపరిణామం. కొందరు ఇండ్లనే గ్రంథాలయాలుగా మార్చుతున్నారు. గ్రామాల్లో వాటిని నిర్వహిస్తున్నారు. ఇది మంచి పరిణామం.

రాబోయే కాలంలో సాంస్కృతిక రంగాల్లో ఒక పునర్జీవనం, కొత్త చైతన్యం రాబోతున్నది. యువతను అధ్యయనం, రాయడం వైపు మళ్లించే బాధ్యత సామాజిక సంఘాలపైనా, ప్రభుత్వాలపైనా ఉంది. బుక్ ఫెయిర్‌ల లక్ష్యం పుస్తకాలు అమ్మడం, కొనడం అనే ప్రక్రియ మాత్రమే కాదు. పుస్తకాలను ప్రజల దగ్గరకు విస్తృతంగా చేర్చడం, మెరుగైన సమాజం దిశగా అడుగులు వేసేలా పౌరులను తీర్చిదిద్దడం లక్ష్యంగా ఉండాలి. ఈ పది రోజుల్లో కూడా పుస్తకాల మీద చర్చలు, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, స్కూల్, కాలేజీ పిల్లలు బుక్ ఫెయిర్‌ను సందర్శించేలా చేయడం ద్వారా పుస్తకాలు చదివే సంస్కృతి వైపు వారిని నడిపించే బాధ్యతను బుక్ ఫెయిర్ తలకెత్తుకున్నది.

ఇంతితై.. వటుడింతైనట్టుగా చిక్కడపల్లిలో సిటీ సెంట్రల్ లైబ్రరీలో నాలుగైదు పబ్లిషింగ్ సంస్థలు, సెల్లర్స్‌తో ప్రారంభమైన హైదరాబాద్ బుక్ ఫెయిర్ గణనీయమైన స్థాయికి నేడు చేరుకున్నది. మనదేశంలో కలకత్తా, బెంగుళూరు, ముంబై, ఢిల్లీ, జైపూర్ లాంటి బుక్ ఫెయిర్లతో పాటు జాతీయ స్థాయికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఎదుగుతుందనే ఆశ ఉన్నది.



**కవి యాకూబ్, మలుపు బాల్రెడ్డి, ఆర్.శ్రీనివాస్**

### పుస్తకాలకు పెరుగుతున్న ఆదరణ


38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ 2025 డిసెంబర్ 19 నుండి మొదలై 29 వరకు తెలంగాణ కళాభారతి (ఎన్.టి.ఆర్. స్టేడియం) లో జరుగబోతోంది. ఈ మొత్తం రోజుల్లో పన్నెండు నుండి పదిహేను లక్షలమంది పుస్తకాభిమానులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ సందర్భంగా పుస్తకాల స్టాల్స్‌లో వందల, వేల పుస్తకాలు కొలువుదీరనున్నాయి. ఆ పదిరోజులు పుస్తకాల పండుగే. ప్రతిరోజూ ఒంటి గంటకు ప్రారంభమయ్యే బుక్ ఫెయిర్‌లో 2 గంటల నుండి 5 గంటల వరకు తెలంగాణ బాలోత్సవం నిర్వహణలో పిల్లల కార్యక్రమాలు, ఐదింటి నుండి ఆరింటి వరకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆ తరవాత 'పుస్తక స్ఫూర్తి' కార్యక్రమం మూడు సెషన్లుగా సాగుతాయి. ఇందులో నచ్చిన పుస్తకం, ప్రభావితం చేసిన పుస్తకంపై చర్చలు, ప్రసంగాలు, కవి సమ్మేళనాలు ఉంటాయి. ఈ మూడు సెషన్లలో రెండు వందల వరకు సాహిత్యకారులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ సంవత్సరం కూడా పుస్తక ప్రాధాన్యతను తెలుపుతూ 'బుక్‌వాక్' ఒకరోజు పుస్తక ప్రేమికులతో కలిపి జరుగుతుంది. ఇంకో వైపు రెండవ వేదికపై కొత్త పుస్తకాలు, వాటి ఆవిష్కరణలు.. అదొక సందడి. 1985లో 38సంవత్సరాల క్రితం ప్రారంభమైన హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రతి ఏటా బుక్ ఫెయిర్‌లు నిర్వహిస్తోంది. గత సంవత్సరంలో లాగే 350 స్టాల్స్‌కు పైగా ఈ బుక్ ఫెయిర్‌లో ఉంటాయి. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలనుంచి కూడా పబ్లిషర్స్ వస్తున్నారు.


కవి యాకూబ్ (అధ్యక్షుడు)


మలుపు బాల్రెడ్డి (ఉపాధ్యక్షుడు)


ఆర్.శ్రీనివాస్ (వాసు) కార్యదర్శి

## స్వీకారం




దిగులు వర్ణం కవిత్వ సంపుటి
పేజీలు: 120
పుస్తకం వెల రూపాయలు : రూ.200/
ప్రతులకు సంప్రదించాల్సిన నంబర్:
9000594630

మెహ్ఫిల్
సాహిత్యకారులు, కవులు, కళాకారుల కూడలి
మీ రచనలను పంపవలసిన ఇమెయిల్: mehfil.manatelangana@gmail.com
'మెహ్ఫిల్' గెస్ట్ ఎడిటర్:

## వేరెవరికో కాపీరైట్ ఇవ్వలేను

తుఫాను విసురుకి నేలకేసి తలబాదుకునే చెట్టుగా
నా కథను చిత్రించడం సులువు
చినుకు స్పర్శకు తుళ్ళిపడి లేచే చిగురు రూపాన్ని
వాళ్ళు సరిగా గీయలేరు

వాళ్ళకు, కథలో లేని రంగుల్ని
అద్దడం వచ్చి వుండొచ్చు
ఆ కళతో వాళ్ళు
నా బ్లాక్ అండ్ వైట్ చిత్రాన్ని చెడగొడతారు

వాళ్ళకు, కథను బిగువుగా అల్లే నేర్పుండొచ్చు
ఆ నేర్పుతో వాళ్ళు నా ప్రవేశ
నిష్క్రమణల మీద హద్దుల్ని గీస్తారు

ప్రతి అంకం, ఇలాగే మొదలవ్వాలి
ఇలాగే ముగిసిపోవాలని
వాళ్ళకు కొన్ని సూత్రీకరణలుండొచ్చు
వాటి అనువర్తనంతో నా కథ
నాది కాకుండాపోతుంది

నేను నా కనురెప్పల మీద కలలుగా పూస్తాను
ఒక్కోసారికి కలలన్నీ తెంపేసుకుని
నీ స్వప్నమూ అవుతాను

వేరొకరైతే, కథ మొత్తాన్ని
హేతువులతో నింపేస్తారు
కథను కొన్నిచోట్ల ఊహలకు వదిలేయడం ఇష్టం

మీరే చెప్పండి ఊహలో, కలలో లేకపోతే
దాన్ని జీవితం అని ఎలాగంటాం?

సాంబమూర్తి లండ



# డేవిడ్ స్జాలైకు ప్రతిష్టాత్మక పురస్కారం

సాహితీ జగత్తులో ప్రతిధ్వనించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బుకర్ ప్రైజ్, ఈ ఏడాది హంగేరియన్ బ్రిటిష్ రచయిత డేవిడ్ స్జాలై రాసిన 'ఫ్లెష్' నవలకు దక్కింది. ఈ విజయం ఆధునిక కల్పనా సాహిత్య తాత్విక అన్వేషణ సరిహద్దులను మరింత విస్తృతం చేసింది. నిశితమైన జీవిత పరిశీలన, సున్నితమైన భావోద్వేగ చిత్రణలతో ఆధునిక సాహితీప్రియులను ఆకట్టుకుంటున్న స్జాలైకి ఈ పురస్కారం లభించడం, ఆయన రచనా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ విజయం ద్వారా ఈ బహుమతి గెలుచుకున్న తొలి హంగేరియన్, బ్రిటిష్ రచయితగా ఆయన చరిత్రలో నిలిచారు.

డేవిడ్ స్జాలై సమకాలీన సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న రచయిత. 1974లో కెనడాలో జన్మించినప్పటికీ, లండన్‌లో పెరిగి, ప్రస్తుతం వియన్నాలో నివసిస్తున్నారు. వివిధ సంస్కృతుల మధ్య పెరిగిన అనుభవం, వలస జీవితంపై ఆయనకు లోతైన అవగాహన కల్పించింది. ఆ అనుభవం ఆయన రచనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. 2016లో 'ఆల్ దట్ మ్యాన్ ఈజ్' నవలకు సైతం బుకర్ ప్రైయిజ్‌కు షార్ట్‌లిస్ట్ అయిన స్జాలై, ఆరు నవలలు, పలు రేడియో నాటకాలు రచించారు.

**డేవిడ్ స్జాలై-అస్తిత్వపు అన్వేషకుడు**

ప్రపంచ సాహిత్య వేదికపై నిర్లిప్తత, వాస్తవికత అనే రెండు ధ్రువాల మధ్య నిలబడి ఆధునిక మానవుని అంతరంగ మథనాన్ని సూక్ష్మంగా ఆవిష్కరించిన ఈ నవల కేవలం ఒక కథా సంపుటి మాత్రమే కాదు. ఇది సమకాలీన ప్రపంచంలో అస్తిత్వ శూన్యతను, వలసల వల్ల కలిగే మానసిక విచ్ఛేదనాన్ని, పురుషత్వ నిగూఢ అర్థాలను లోతుగా విశ్లేషించే ఒక సాహిత్య దర్పణం. స్జాలై రచన అనంతమైన శూన్యంలో ఉనికి కోసం పోరాడుతున్న ప్రతి జీవి నిశ్శబ్ద రోదనను ప్రతిబింబిస్తుంది.

**కథన శిల్పం-వచన వైవిధ్యం**

స్జాలై రచనా శైలి అసాధారణమైన పొదుపుదనంతో కూడుకున్నది. దీనిని విమర్శకులు 'శైలీపరంగా అస్థిపంజరం వంటిది'గా అభివర్ణించారు. ఈ పొదుపుదనం కేవలం శైలిపరమైన ఎంపిక మాత్రమే కాదు, ఇది ఒక తాత్విక వైఖరి. ఆయన గద్యం, అలంకారాలు, విస్తృత వర్ణనల బరువు లేకుండా కేవలం మౌలికమైన సత్యాన్ని మాత్రమే ఆవిష్కరిస్తుంది. ఇది ఒక స్ఫటికపు అద్దం వలే మౌలికమైన మానవ సత్యాన్ని యథాతథంగా పట్టి చూపిస్తుంది. ఈ సాంద్రమైన భాషా సంవిధానం పాఠకుడికి మరింత లోతైన భావనా ప్రపంచంలోకి ప్రవేశించే అవకాశాన్ని కల్పిస్తుంది. దీనికి కారణం ఏమంటే కథలోని కీలకమైన సంఘటనలను, ముఖ్యంగా ఇస్త్వాన్ జీవితంలోని చీకటి కోణాలైన జైలు జీవితం, యుద్ధ సేవలను రచయిత వివరంగా చెప్పకుండా ఉద్దేశపూర్వకంగా మౌనాన్ని పాటించడం ద్వారా ఆ ఖాళీలను పూరించాల్సిన భావనాత్మక భారాన్ని పాఠకుడికే బదిలీ చేస్తారు. తద్వారా ఆ హింస నిజమైన భారాన్ని పాఠకులు తమ అంతరంగంలో అనుభూతి చెందేలా ప్రేరేపిస్తుంది. ఈ కథన శిల్పం ద్వారా జీవితంలోని కొన్ని గాయాలు పైకి కనిపించకుండానే మనలో ఎంతగా లీనమైపోయి, మన అస్తిత్వాన్ని ఎలా శాసిస్తాయో రచయిత నిరూపించారు. నవలలోని ఈ నిర్లిప్త కథనం, ఇస్త్వాన్ పాత్ర భావోద్వేగ తిమ్మిరిని పాఠకులకు తెలియజేయడంలో అద్భుతంగా విజయం సాధించింది. ఇది స్జాలై ప్రయోగాత్మక కథన శిల్పానికి నిదర్శనం.



బుకర్ ప్రైజ్, విజేత రచయిత డేవిడ్ స్జాలై

### సమకాలీన జీవన తాత్వికతకు దర్పణం 'ఫ్లెష్' నవల

**నవల అంతరార్థం: 'ఫ్లెష్'**
**మానవ బలహీనతల సూక్ష్మ చిత్రణ**

'ఫ్లెష్' కేవలం ఇస్త్వాన్ వ్యక్తిగత కథ మాత్రమే కాదు. కథానాయకుడు ఇస్త్వాన్ జీవిత ప్రయాణం హంగేరీలోని పేదరికం నుండి లండన్‌లోని సంపన్న వర్గాల సేవకునిగా మారడం, ఈ వ్యవస్థలో ఒక మనిషి కేవలం శారీరక శ్రమకు పరిమితమైన ఒక సాధనంగా ఎలా మారుతాడో విశ్లేషిస్తుంది. అంతే కాకుండా, లండన్‌లోని సంపన్నుల ఇళ్లలో పనిచేస్తూ, వారికి అదృశ్య సేవకుడిగా మారతాడు. ఇస్త్వాన్ తన దేశంలో గౌరవం లేని శ్రమను, విదేశంలో గుర్తింపు లేని శ్రమగా మార్చుకుంటాడు. ఇక్కడ ఇస్త్వాన్ శరీరం కేవలం శ్రమ యంత్రంగా పరిగణించబడుతుంది. అతని వ్యక్తిత్వం, ఆకాంక్షలు పూర్తిగా విస్మరించబడతాయి. ఈ నవల, ఆధునిక కాపిటలిజంలో మానవ దేహం ఎలా ఒక వ్యాపార వస్తువుగా మారుతుందో లోతుగా తెలియజేస్తుంది. ఇస్త్వాన్ పాత్రలో స్జాలై ఒక అస్తిత్వ వాద సంక్షోభాన్ని ఆవిష్కరించారు. అతను ఏ సమాజానికీ పూర్తిగా చెందడు. హంగేరీలో లేడు, లండన్‌లో విలీనం కాలేదు. ఈ మధ్యస్థ స్థితి అతనిలో ఒక శాశ్వతమైన ఏకాంతాన్ని సృష్టిస్తుంది. నవలలోని ఏకాంత దృశ్యాలు ఇస్త్వాన్ ఒంటరిగా తిరుగుతూ, తన గతాన్ని, వర్తమానాన్ని, భవిష్యత్తును విశ్లేషించుకోవడం పాఠకులను కూడా తమ వ్యక్తిగత శూన్యంలోకి ప్రయాణించేలా చేస్తాయి.

స్జాలై పురుషత్వం అనే భావనను ప్రశ్నిస్తూ, అది పురుషుడికి బలం ఇవ్వడానికి బదులుగా ఎలా ఒక భారంగా మారుతుందో చూపించారు. ఇస్త్వాన్ హింసాత్మక చర్యలు, భావోద్వేగాలను అణచివేయడం అనేవి సమాజం అతనికి నేర్పిన విషపూరిత పౌరుషానికి ప్రతిబింబాలు. తన బలహీనతను దాచడానికి అతను శక్తిని ఉపయోగించాలనుకుంటాడు, కానీ అది మరింత బాధను మాత్రమే మిగులుస్తుంది.




**వర్తమాన సమాజానికి అద్దం**

బుకర్ న్యాయ నిర్ణేతల బృందం ఈ నవలలోని మానసిక వాస్తవికత, కథన శిల్పంలోని సాంద్రతను అసాధారణంగా ప్రశంసించారు. వారు ఈ నవలను 'గాయపడిన ప్రపంచ గ్రంథం'గా అభివర్ణించడం ద్వారా దాని తాత్వికతను గుర్తించారు. 'ఫ్లెష్' మరచిపోయే రచన కాదు. ఇది పాఠకుడిలో లోతైన ప్రశ్నలను రేకెత్తించి, జీవించడంలో ఉన్న నిశ్శబ్ద బాధను, అరుదైన సౌందర్యాన్ని ఏకకాలంలో అనుభూతి చెందేలా చేస్తుందని వారు ప్రకటించారు.

**సాహిత్యం-సత్యానికి, సంక్లిష్టతకు వారధి**

'ఫ్లెష్' బుకర్ ప్రైజ్ గెలుచుకోవడం ద్వారా సాహిత్య కర్తవ్యం కేవలం సౌందర్యారాధన కాదని, నిర్భయంగా సత్యాన్ని ఆవిష్కరించడం, నిశ్శబ్దంగా ఉన్న గొంతులకు స్థానం కల్పించడం అని డేవిడ్ స్జాలై మరోసారి నిరూపించారు. ఈ నవల సమకాలీన సాహిత్యంలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుంది.

విర్గో

## ది రియల్ ఫేస్ ఆఫ్ ఫేస్‌బుక్ ఇన్ ఇండియా

మన దేశ పౌరులపై సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాన్ని సోదాహరణంగా తెలుపుతూ 'ది రియల్ ఫేస్ ఆఫ్ ఫేస్‌బుక్ ఇన్ ఇండియా' అనే పుస్తకం 2019లో వచ్చింది. ఇంగ్లీషుతో పాటు 'ఫేస్ బుక్ కా అసలీ చెహరా' అని హిందీలో కూడా విడుదల చేశారు. రాబోయే రోజుల్లో సామాజిక మాధ్యమాల చేతుల్లో మన దేశం పరాధీనురాలు, పౌరులు కీలుబొమ్మలు అని ఆరేళ్ల క్రితమే ఈ పుస్తకంలో పేర్కొన్నారు. పుస్తక రచయిత పరంజయ్ గుహ థాకర్తా, సహ రచయిత సిరిల్ శామ్. పరంజయ్ ఓ సీనియర్ జర్నలిస్టు. తన 35ఏళ్ల జర్నలిస్టు జీవితంలో దేశంలోని అన్ని ప్రధాన ఆంగ్ల పత్రికల్లో పనిచేశారు.

### చదవాల్సిన పుస్తకం

ఫేస్‌బుక్, వాట్సాప్‌ల వాడకం వల్ల సమాచారం వెంటనే అందే మాట నిజమే కానీ, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌ను అది తప్పుడు, ద్వేషపూరిత సమాచార కర్మాగారంలా మార్చివేస్తుందని ఈ పుస్తకం పేర్కొంది. కాలజ్ఞానంలా ఇందులో చెప్పినట్లే ఎంతో చైతన్యవంతంగా కదిలే మనుషులను కూచున్న చోటే గంటల తరబడి కట్టివేసి ఏదో సాధిస్తున్నామనే భ్రమల్లో ఫేస్‌బుక్ పడేసింది. కామెంట్లతో సమాజాన్ని ఉద్ధరిస్తున్నట్లు అనుకునే రోజులు వచ్చేశాయి. భావజాల తర్కానికి బదులు ద్వేషించుకొని, నోటికొచ్చిన బూతులు తిట్టుకునే స్థాయికి ఫేస్ బుక్ తెచ్చింది.

ఇలాంటి సామాజిక మాధ్యమాలు బూటకపు, విద్వేషపూరిత, రెచ్చగొట్టే వార్తలను ప్రచారం చేస్తూ, దేశ పౌరుల ఆలోచన సరళిని మార్చివేస్తున్నాయని, పాలకుల పంచన చేరి వ్యాపార విస్తరణ దిశగా ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాయని, ఈ పుస్తకంలో సోదాహరణంగా వివరించారు. దేశంలోని బొగ్గుగని కార్మికులపై 'కోల్ కర్స్' అనే డాక్యుమెంటరీ పరంజయ్ నిర్మించారు. దేశంలోని పెట్రోలియం ఉత్పత్తుల ధరల్లోని అక్రమాలు ఎత్తిచూపుతూ 'గ్యాస్ వార్స్' అనే పుస్తకం రాశారు. 2008లో జరిగిన 2జి స్పెక్ట్రమ్ కుంభకోణంపై తొలి వ్యాసం రాసింది ఇతనే. ఇలా సుదీర్ఘ, సాహసోపేత పాత్రి కేయ చరిత్ర గల పరంజయ్ కలం నుండి దేశంలో ఫేస్ బుక్ లీలల గురించి వెలువడిన ఈ పుస్తకం సంచలనం సృష్టించింది. లక్షకు పైగా కాపీలు అమ్ముడుపోయి పాఠకుల మన్ననలు పొందుతోంది.

దేశంలోని వివిధ సంస్థల్లో ఫేస్‌బుక్ పెట్టిన పెట్టుబడుల వివరాలు, జియోకు కోరినంత ఆర్థిక బలాన్ని ఇచ్చిన ఫేస్‌బుక్ ఉదారతపై అధ్యాయాలుగా ఈ పుస్తకంలో వివరించారు. తొలి అధ్యాయాల్లో మన దేశంలో ఫేస్‌బుక్ ప్రజలకు ఎలా దగ్గరైంది, క్రమంగా దేశ పాలకుల అవసరాలు తీర్చుతూ ఎలా ముందుకొచ్చింది అనే వివరాలు ఉన్నాయి. తనకు నచ్చని మీడియా సంస్థలను, జర్నలిస్టులను, పాలకపక్షాన్ని విమర్శించేవారిని సెన్సార్ పేరిట ఫేస్ బుక్ పక్కన పెట్టిన తీరు వివరించారు.

ఫేస్‌బుక్‌పై ప్రముఖ పత్రికలు వ్యక్తపరచిన అభిప్రాయాలను కూడా ఇందులో పొందుపరిచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తున్న కథనాలకు కట్టడి చేసేలా ఫేస్‌బుక్ నియమాలను మార్చుకుందని కారవాన్ పత్రిక పేర్కొంది. ఫేస్‌బుక్‌కు దేశ శాసనాలపై, చట్టాలపై గౌరవం లేదని, అది లైసెన్స్ లేని తుపాకీ అని 'ది గార్డియన్' రాసింది.

మయన్మార్‌లో రోహ్యింగాల పట్ల ద్వేషం పెంచి వేలాది మంది మరణాలకు, వలసలకు ఫేస్‌బుక్ కారణమైందని ఐక్యరాజ్య సమితికి అందిన ఓ రిపోర్ట్‌లో ఉంది. హిందూస్తాన్ టైమ్స్ జర్నలిస్టు చార్లెస్ అస్సీసీ 'నేనెందుకు ఎఫ్‌బిని హేట్ చేస్తాను' అనే వ్యాసంలో 'ముందు అది మనుషుల్ని మూగవారిని చేస్తుందని, ఆ తర్వాత వారి జీవితాల్ని తన స్వాధీనంలోకి తెచ్చుకుంటుంది' అని రాశారు. అందుకే అనవసరంగా వేలు ఆడించకూడదు. ప్రతి స్పందన ఫేస్‌బుక్‌కు కొంత ఆదాయాన్ని, కొత్త సమాచారాన్ని అందిస్తుంది అని ఈ పుస్తకం ముందు జాగ్రత్తలు బోధిస్తోంది.




బద్రి నర్సన్

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఫుడ్ పాయిజనింగ్

విచారణ కమిషన్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్



**మన తెలంగాణ / హైదరాబాద్ :** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరుగుతున్నాయని సిపిఎం విమర్శించింది. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకుల బాలికల హాస్టల్‌లో నవంబర్ 12న కలుషిత పెరుగు, కుళ్ళిన కూరగాయల ఆహారం తిని 26 మంది విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతకు గురై కింగ్‌కోఠి, నీలోఫర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ ఘటన బయటకు రాకుండా ప్రిన్సిపాల్ ప్రయత్నించడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తోందన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టేందుకు ఒక విచారణ కమిషన్ ఏర్పాటు చేసి, తగు చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జాన్ వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జాన్ వెస్లీ, సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్, ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి అశోక్‌రెడ్డిలతో కలిసి కింగ్ కోఠిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను, వారి తల్లిదండ్రులను, డాక్టర్లను కలిసి విద్యార్థినిల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో ఉప్మారవ్వ, పులిసిపోయిన పెరుగు, కుళ్ళిపోయిన కూరగాయలు, నాసిరకం పప్పులు, ముక్కిపోయిన బియ్యం పెట్టడం వల్లే ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పదేపదే జరుగుతున్నాయని ఆరోపించారు. జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, మాదాపూర్ ప్రైమరీ స్కూల్‌లో జరిగిన ఘటనల వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకోకముందే, బాగ్‌లింగంపల్లి ఘటన జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దంపడుతోందన్నారు. తక్షణమే కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

# ఢిల్లీ దిగి వచ్చేలా పోరాడుతాం

- బిసిల చలో ఢిల్లీతోనైనా కేంద్రం కళ్ళు తెరవాలి
- చలో ఢిల్లీకి బయలుదేరిన బిసి నేతలు
- జెండా ఊపి ఢిల్లీకి సాగనంపిన జాజుల శ్రీనివాస్ గౌడ్



**మన తెలంగాణ / హైదరాబాద్ :** బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ గల్లీలో ఉద్యమించినట్టుగానే ఇక 15వ తేదీ నుండి ఢిల్లీలో ఉద్యమిస్తామని బిసి జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బిసిల చలో ఢిల్లీ ద్వారా ఢిల్లీ దిగివచ్చేలా బిసిల పోరాటం ఉంటుందని ఆయన అన్నారు. బిసి జెఎసి ఈనెల 15,16 తేదీలలో ఇచ్చిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఉదయం వందలాదిమంది ఉద్యమకారులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఢిల్లీకి వెళ్తున్న ఉద్యమకారులకు జాజుల శ్రీనివాస్ గౌడ్ బిసి జెండా ఊపి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశాల్లోని ఆమోదించాలన్నారు. చలో ఢిల్లీ ద్వారా నైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి బిసి రిజర్వేషన్లపై ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల ఢిల్లీ పర్యటనతో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని ఆయన తెలిపారు. ఢిల్లీ బయలుదేరిన వారిలో బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బి మణిమంజరి, కాటేపల్లి వీరస్వామి, కౌల జగన్నాథం, నంద గోపాల్, గూడూరు భాస్కర్, స్వర్ణ, గౌతమి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాసచారి తదితరులున్నారు.

## 16 నుండి హైదరాబాద్‌లో అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు

అతిథిగా డిజిపి శివధర్‌రెడ్డి

**మన తెలంగాణ / హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) ఆధ్వర్యంలో 26వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు మౌలాలీలోని ఆర్‌పిఎఫ్ శిక్షణా కేంద్రంలో ఈ నెల 16 నుండి 20 వరకు జరగనున్నాయి. 16 న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిజిపి బి. శివధర్ రెడి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. 1999 లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర పారామిలిటరీ దళాలు రొటేషన్ పద్ధతిలో నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు దీనిని అఖిల భారత పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ (ఎఐపిఎస్‌సిబి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కు (ఆర్‌పిఎఫ్) కేటాయించింది. డైరెక్టర్ జనరల్ (డిజి), ఆర్‌పిఎఫ్ ఈ బాధ్యతను దక్షిణ మధ్య రైల్వే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కు అప్పగించారు. ఎపి, అస్సాం పోలీస్, అస్సాం రైఫిల్స్, బీ హార్, బిఎస్‌ఎఫ్, ఛత్తీస్‌గఢ్, సిఐఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఐటిబిపి, జమ్మూ అండ్ కాశ్మీర్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఆర్‌పిఎఫ్, ఎస్‌ఎస్‌బి, తమిళనాడు, తెలంగాణ, కేంద్ర పారామిలిటరీ దళాల నుండి సుమారు ఇరవై నాలుగు జట్లు, 1500 మంది కళాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. ఈ పోటీలు బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్, డ్రమ్, స్ట్రోక్స్, బ్యూగిల్ కాల్స్ అనే మూడు విభాగాలలో జరుగుతాయి. బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ విభాగాలలో ఉత్తమ కండక్టర్‌కు స్వచ్ఛమైన వెండి పతకం బహుకరించబడుతుంది. డిసెంబర్ 20న జరిగే ముగింపు వేడుకలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ ప్రదానం చేయబడుతుంది. డిసెంబర్ 17న చార్మినార్ వద్ద, డిసెంబర్ 18న తెలంగాణ సచివాలయం వద్ద సాయంత్రం 4 గం.ల నుండి 6 గంటల వరకు ప్రజల వినోదం కోసం ఫ్యూజన్ సంగీతం, సాంప్రదాయ శైలులు, దేశభక్తి ప్రదర్శనలతో బహిరంగ బ్యాండ్ ప్రదర్శనలు నిర్వహించబడతాయి.

## పదో తరగతి పరీక్షల టైం టేబుల్ సవరించాలి

పాఠశాల డైరెక్టర్‌కు బాలల హక్కుల సంక్షేమ సంఘం వినతి

**మన తెలంగాణ / హైదరాబాద్ :** ఎస్‌ఎస్‌సి పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్‌పై బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్‌ఎస్‌ఎస్) అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి పరీక్షలు నెల రోజుల పాటు నిర్వహించడంలో ఎలాంటి హేతుబద్ధత లేదని బిహెచ్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు. పరీక్షకు పరీక్షకు గరిష్టంగా 4 రోజుల వ్యవధి ఉందని, సాంఘిక శాస్త్రం పరీక్షకు 5 రోజుల వ్యవధి ఉందని, ఇది విద్యార్థుల మానసిక స్థాయిపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారన్నారు.


**ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

రిజిస్టర్డ్ కార్యాలయం : TC No.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్ రోడ్, తిరువనంతపురం -695034. CIN No.U65922KL2010PLC025624, కార్పొరేట్ కార్యాలయం : 12/ఎ 01, 13వ అంతస్తు, పరేక్ష్ క్రెసెంజో, ప్లాట్ నెం.సి38 & సి39, బాంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (తూర్పు) ముంబయి- 400051.

**సవరణ**

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ... "మన తెలంగాణ"లో తేదీ : 13.12.2025న ... 1) MHFLRESKHM000005010456, 1. ... 2) MHFLRESKUK000005013358, ... 3) MHFLRESNGR000005013218, ... తేది : 15.12.2025న ... 13.12.2025 ...

సం/- అధీకృత అధికారి



**స్వాధీనత ప్రకటన**

**ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**

CIN: U67100MH2007PLC174759

రిటైల్ సెంట్రల్ & నమోదిత కార్యాలయం: ఎడెల్‌వైస్ హౌస్, OFF CST రోడ్, కలీనా, ముంబయి-400098

అనుబంధం-IV- (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... (రూల్ 3)తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన ... [illegible]

| క్ర. సం. | అప్పుదారు పేరు | ట్రస్ట్ పేరు | రుణ ఖాతా నెంబర్ | రుణగ్రహీత పేరు & సహ రుణగ్రహీత (లు) పేరు | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తము | స్వాధీనత తేదీ | స్వాధీనత రకం |
|---|---|---|---|---|---|---|---|
| 2. | మెస్సర్స్ హోచనా ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] | EARC TRUST SC- 423 | HL0026/ HHYH00 001897 | 1) శ్రీమతి లక్ష్మీ [illegible] 2) శ్రీ [illegible] | 07.02.2025 & తేదీ: 07.02.2025 నాటికి రూ.24,65,612.93 | 12.12.2025 | భౌతిక స్వాధీనత |

ఆస్తి వివరాలు: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ... గల 271 చ.గ.లు లేదా 226 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.583/పి ... నెం.42 గల ఖాళీ ప్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.41, దక్షిణం: ప్లాట్ నెం.43, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.49.

... ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ... [illegible]

ప్రదేశం: తెలంగాణ
తేదీ: 15.12.2025

సం/- అధీకృత అధికారి
ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Asset Reconstruction



**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 23rd December 2025 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs

| S. No. | Account Name | Client ID | No.of Acc. | Bal.Outstanding as on 11/12/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **SECUNDERABAD** | | | | |
| 1 | HANUMANLAL SIRVI | 3395020 | 014 | 17,06,857.00 | 300.05 |
| | **SOMAJIGUDA** | | | | |
| 2 | GARIDEPALLI MAHESWARI | 5017413 | 001 | 12,10,838.00 | 131.60 |
| | **KUKATPALLY** | | | | |
| 3 | SURENDRA KUMAR | 3947921 | 003 | 1,76,539.00 | 32.10 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

TELANGANA
Date : 15.12.2025

Sd/-
Authorized Officer, CSB Bank



**బహిరంగ ప్రకటన (ఫారం-ఎ)**

(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ దివాళాకు వ్యక్తిగత హామీదారుల కోసం బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు న్యాయ నిర్ణేత అథారిటీకి దరఖాస్తు) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

**శ్రీమతి. కొప్పురావూరి లీలా కుమారి (గ్లోబ్ ఎన్ సప్లైయర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు) యొక్క రుణ దాతలకు హెచ్చరిక**

1. ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు శ్రీమతి. కొప్పురావూరి లీలా కుమారి, నివాసం. ప్లాట్ నెం.404, ... CP (IB) No. 351/95/HDB/2022, లోని IA (IBC) No. 387/2025 ... తేదీ 28.11.2025 ...
2. ... తేదీ 22.12.2025 ...
3. ... తేదీ 22.12.2025 ...

బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క అదనపు వివరములు :
శ్రీ మురళీ మోహన్ చెవుటూరి,
చిరునామా: పైన తెలిపిన విధంగా, ఇ-మెయిల్: mohan.chevuturi@gmail.com, మొబైల్ : 8978844588

తేదీ: 15.12.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- మురళీ మోహన్ చెవుటూరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ

గమనిక : ... 2016 ...



**బహిరంగ ప్రకటన (ఫారం-ఎ)**

(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ దివాళాకు వ్యక్తిగత హామీదారుల కోసం బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు న్యాయ నిర్ణేత అథారిటీకి దరఖాస్తు) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

**శ్రీమతి. రాయపూడి రమా దేవి (BAKEYS ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు) యొక్క రుణ దాతలకు హెచ్చరిక**

1. ... CP (IB) No. 367/95/HDB/2022, లోని IA (IBC) No. 386/2025 ... తేదీ 28.11.2025 ...
2. ... తేదీ 22.12.2025 ...
3. ... తేదీ 22.12.2025 ...

బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క అదనపు వివరములు :
శ్రీ మురళీ మోహన్ చెవుటూరి,
చిరునామా: పైన తెలిపిన విధంగా, ఇ-మెయిల్: mohan.chevuturi@gmail.com, మొబైల్ : 8978844588

తేదీ: 15.12.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- మురళీ మోహన్ చెవుటూరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ

గమనిక : ... 2016 ...



**బహిరంగ ప్రకటన (ఫారం-ఎ)**

(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ దివాళాకు వ్యక్తిగత హామీదారుల కోసం బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు న్యాయ నిర్ణేత అథారిటీకి దరఖాస్తు) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

**శ్రీ డి.శ్రీనివాస్ (వరల్డ్ మెట్రిక్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు) యొక్క రుణ దాతలకు హెచ్చరిక**

1. ... తేదీ 28.11.2025 ...
2. ... తేదీ 22.12.2025 ...
3. ... తేదీ 22.12.2025 ...

బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క అదనపు వివరములు :
శ్రీ మురళీ మోహన్ చెవుటూరి,
చిరునామా: పైన తెలిపిన విధంగా, ఇ-మెయిల్: mohan.chevuturi@gmail.com, మొబైల్ : 8978844588

తేదీ: 15.12.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- మురళీ మోహన్ చెవుటూరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ

గమనిక : ... 2016 ...



**బహిరంగ ప్రకటన (ఫారం-ఎ)**

(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ దివాళాకు వ్యక్తిగత హామీదారుల కోసం బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు న్యాయ నిర్ణేత అథారిటీకి దరఖాస్తు) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

**శ్రీ వాసిరెడ్డి రమేష్ (వరల్డ్ మెట్రిక్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు) యొక్క రుణ దాతలకు హెచ్చరిక**

1. ... (DIN 02281481) ... CP (IB) No. 371/95/HDB/2022, లోని IA (IBC) No. 384/2025 ... తేదీ 28.11.2025 ...
2. ... తేదీ 22.12.2025 ...
3. ... తేదీ 22.12.2025 ...

బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క అదనపు వివరములు :
శ్రీ మురళీ మోహన్ చెవుటూరి,
చిరునామా: పైన తెలిపిన విధంగా, ఇ-మెయిల్: mohan.chevuturi@gmail.com, మొబైల్ : 8978844588

తేదీ: 15.12.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- మురళీ మోహన్ చెవుటూరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ

గమనిక : ... 2016 ...



**నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** (NEDFi)

రిజిస్టర్డ్ ఆఫీస్: NEDFi హౌస్, జి.ఎస్. రోడ్, దిస్‌పూర్, గువహతి-781006
ఫోన్: +91 361 222 22 00,
ఫ్యాక్స్: +91 361-2237733/ 2237734

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**SARFAESI చట్టం 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును) క్రింద స్థిరాస్తుల అమ్మకం**

**బయానా మరియు డాక్యుమెంట్ల దాఖలు ఆఖరి తేదీ, సమయం: 30.12.2025న సా॥ 4.00గం॥ల వరకు**

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసు ప్రకారం దిగువ ఆస్తి/లను నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకమీదట కార్పొరేషన్) యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకొని వాటిని దిగువ వివరించిన విధంగా దిగువ తెలిపిన బకాయిలు మరియు వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు మొదలగు వాటిని రాబట్టుకొనుటకు **ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే, అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ లేని పద్ధతిన** వాటిని విక్రయించే హక్కుతో దిగువ రుణ ఖాతాల కోసం బకాయిలు చెల్లింపులో విఫలమైన మీదట దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొనుచూ సదరు ఆస్తులు అమ్మకం ద్వారా సదరు బకాయిలు వసూలు చేసుకొనుటకు ప్రతిపాదిస్తున్నారు. అమ్మకం వెబ్‌సైట్ వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును. **ఇ-వేలానికి సంబంధించి వివరాలు దిగువ తెలుపబడినవి:**

| ఖాతా పేరు | ఆస్తి వివరాలు | డిమాండ్ నోటీసు తేదీ/ రావలసిన బకాయి | రిజర్వు ధర | బయానా | కనీస బిడ్ పెంపుదల మొత్తం | ఇ-వేలం తేదీ/ సమయం | ఆస్తి తనిఖీ |
|---|---|---|---|---|---|---|---|
| మెస్సర్స్ సూర్యోదయ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ (I) ప్రైవేట్ లిమిటెడ్ (CIN No. U70102TG2008 PTC062380) రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 45, 7-1-644, ఇఎస్‌ఐ హాస్పిటల్ దగ్గర, సుందర్ నగర్ కాలనీ, హైదరాబాద్ తెలంగాణ - 500038 | **కొల్లేటరల్ :** (ఎ) "సియోరా హెల్త్ సిటీ ఫేజ్ - 1, జైనపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, బీబీనగర్ మం॥, యాదాద్రి భువనగిరి రెవెన్యూ జిల్లా, హైదరాబాద్, టి.ఎస్ వద్ద ఉన్న సర్వే నంబర్లు 224/పి, 225/పి, 256/పి & 257/పి లోని ప్లాట్ నంబర్లు 118, 119, 120, 123, 124 & 125ల క్రింద 860.37 చ.మీ.ల విస్తీర్ణం కలిగిన నివాస ఓపెన్ ప్లాట్ల సమానమైన తనఖా. ఆస్తి **శ్రీమతి బెజవాడ శైలజ** పేరు మీద ఉంది. (బి) యాదాద్రి భువనగిరి రెవెన్యూ జిల్లాలోని బీబీనగర్ మండలం, జైనపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ, **సియోరా హెల్త్ సిటీ, ఫేజ్ - 1లో** ఉన్న సర్వే నెంబర్లు 224/పి, 225/పి, 257/పి లోని ప్లాట్ నెంబర్లు 121, 122 & 126 క్రింద 686 చ.గ.లు లేదా 576.58 చ.మీ.ల నివాస **ఖాళీ ప్లాట్** ఏరియా యొక్క సమానమైన తనఖా. ఆస్తి **శ్రీమతి బెజవాడ శైలజ** పేరు మీద ఉంది. రెండు ప్లాట్ల సరిహద్దులు దిగువ తెలుపబడినవి : **ప్లాట్ నెం. 118 విస్తీర్ణం 194 చ.గ.లు** ఉత్తరం: ప్లాట్ నెం. 119 దక్షిణం: ప్లాట్ నెం. 117 తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు పడమర: ప్లాట్ నెం. 125 **ప్లాట్ నెం. 119 విస్తీర్ణం 167 చ.గ.లు** ఉత్తరం: ప్లాట్ నెం. 120 దక్షిణం: ప్లాట్ నెం. 118 తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు పడమర: ప్లాట్ నెం. 124 **ప్లాట్ నెం. 120 విస్తీర్ణం 167 చ.గ.లు** ఉత్తరం: ప్లాట్ నెం. 121 దక్షిణం: ప్లాట్ నెం. 119 తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు పడమర: ప్లాట్ నెం. 123 **ప్లాట్ నెం. 121 విస్తీర్ణం 297 చ.గ.లు** ఉత్తరం: పొరుగువారి భూమి దక్షిణం: ప్లాట్ నెం. 120 తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 122 & యుటిలిటీ ఏరియా **ప్లాట్ నెం. 122 విస్తీర్ణం 222 చ.గ.లు** ఉత్తరం: యుటిలిటీ ఏరియా దక్షిణం: ప్లాట్ నెం. 123 తూర్పు: ప్లాట్ నెం. 121 పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు **ప్లాట్ నెం. 123 విస్తీర్ణం 167 చ.గ.లు** ఉత్తరం: ప్లాట్ నెం. 122 దక్షిణం: ప్లాట్ నెం. 124 తూర్పు: ప్లాట్ నెం. 120 పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు **ప్లాట్ నెం. 124 విస్తీర్ణం 167 చ.గ.లు** ఉత్తరం: ప్లాట్ నెం. 123 దక్షిణం: ప్లాట్ నెం. 125 తూర్పు: ప్లాట్ నెం. 119 పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు **ప్లాట్ నెం. 125 విస్తీర్ణం 167 చ.గ.లు** ఉత్తరం: ప్లాట్ నెం. 124 దక్షిణం: ప్లాట్ నెం. 126 తూర్పు: ప్లాట్ నెం. 118 పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు **ప్లాట్ నెం. 126 విస్తీర్ణం 167 చ.గ.లు** ఉత్తరం: ప్లాట్ నెం. 125 దక్షిణం: ప్లాట్ నెం. 127 తూర్పు: ప్లాట్ నెం. 118 & 117 పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు | 19.03.2025 12.05.2025 ("బిజినెస్ స్టాండర్డ్" మరియు "మన తెలంగాణ" పత్రికల్లో డిమాండ్ నోటీసు ప్రచురించడమైనది) 19.03.2025 నాటికి **రూ. 5,58,27,707/- (రూపాయలు ఐదు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల ఏడు మాత్రమే)** భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలు మొదలగునవి అదనము | రూ. 1,54,35,000/- (రూపాయలు ఒక కోటి యాభై నాలుగు లక్షల ముప్పై ఐదు వేలు మాత్రమే) | రూ. 15,43,500/- (రూపాయలు పదిహేను లక్షల నలభై మూడు వేల ఐదు వందలు మాత్రమే) | రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్షా మాత్రమే) | 20.01.2026న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు ప్రతిది 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో | 22.12.2025 26.12.2025 మ॥ 1.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు |

**ఇ-వేలం సంబంధిత వివరాలు దిగువ తెలుపబడినవి:**

(1) ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే, అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ లేని పద్ధతిన ఇ-వేలం నిర్వహించబడుతుంది ... ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా వెబ్ పోర్టల్ (https://sarfaesi.auctiontiger.net)లో మరియు ... https://sarfaesi.auctiontiger.net ... (2) ... స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, GMC బ్రాంచ్, ఢంగాగర్, IFSC Code. SBIN0007700 కు జమ చేయాలి ... 10055610554 ... NEFT/RTGS ... (KYC) ... మొబైల్: 8000023297 | ఫోన్ నం. 9265562818/9265562821/079-68136842/6869 ఇమెయిల్: ramprasad@auctiontiger.net & support@auctiontiger.net ... శ్రీ రాహుల్ శర్మ 9246888062, ... (9133050546) ... EMD ... 25% ... 15 ... (ఫోన్ నెం. 98540-28205) ఇమెయిల్ ఐడి: satyajit@nedfi.com ... SARFAESI చట్టం 2002 ... https://sarfaesi.auctiontiger.net ... Celir LLP v. Bafna Motors (Mumbai) Pvt. Ltd. & Ors. (2023) ... (2025) ... (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6), 8(7), మరియు 9(1) ... సెక్షన్ 13(4) ... 2002 ... (10) ... సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ... [illegible]

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన**

30 రోజుల్లోపు వేలం బకాయిలు, అనుబంధిత ... ప్రకటనను రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు ఈ నోటీసు కూడా ఇవ్వబడును.

ప్రదేశం: గౌహతి
తేదీ: 15.12.2025

సం/-
అధీకృత అధికారి, NEDFi



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్, సంగారెడ్డి - 64092
రిలయన్స్ డిజిటల్ & ట్రెండ్స్ పైన, మియాపూర్ బస్ స్టాప్ దగ్గర, మియాపూర్, హైదరాబాద్ - 500049.

**స్వాధీనతా ప్రకటన**

రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొనుచూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్, సంగారెడ్డి (64092) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకదారు తేది: 29.09.2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు : శ్రీ [illegible] రమేష్ తండ్రి ఎం. [illegible], చిరునామా : ఇ.నెం. 3-3-287, ప్లాట్ నెం. 30, ఆర్య నగర్, జహీరాబాద్, సంగారెడ్డి - 502220, ఆస్తి : ఇ.నెం. 3-3-287, ప్లాట్ నెం. 30, ఆర్య నగర్, జహీరాబాద్, సంగారెడ్డి - 502220, హామీదారు : [illegible], ఇ.నెం. 3-3-345/1, ఆర్య నగర్, జహీరాబాద్, సంగారెడ్డి - 502220. ఖాతా నెం.లు: 62269450340 (HL), 62475323247 (Top Up) వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం తేది: 29.09.2025 నాటికి రూ. 6,61,389/- ... మరియు తేది: 30.09.2025 నుండి వడ్డీ & ఖర్చులు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత బకాయి మొత్తము చెల్లింపులో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 తో చదువబడును సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకదారు క్రింద తెలిపిన ఆస్తిని 09 డిసెంబర్, 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్, సంగారెడ్డి వారికి చెల్లించవలసిన రుణబకాయి మొత్తం రూ. 6,90,323/- ... మరియు తేది: 10.12.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు మొదలగు వాటిపై వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

... తేది: 07.11.2012 ... 6798/2012 ... [illegible]

తేది: 09.12.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మన తెలంగాణ క్లాసిఫైడ్స్

**COMMERCIAL LEASE /RENT**



COMMERCIAL BUILDING Suitable for Offices / Colleges / Schools/ Bank / Convention Hall / Hostel, G+5 Floors 10,000 Sft Building @ Prime Area at Attapur Pillar No 141

7406577878, 8886799012

MT-24-4366

**NDA COACHING**

NATIONAL DEFENCE ACADEMY

Examination April 2026

Join JET Online coaching

@ RS. 3999/-

JATADHARA EDUCATIONAL TECHNOLOGY

Contact :

7337285228

7416145227

MT-24-4247

**ASTROLOGY**

★ శ్రీ గురు రాఘవేంద్ర జ్యోతిష్య పీఠం, ప్రేమ, పెళ్లి కుటుంబ సమస్యలు విద్యా, ఉద్యోగం, ట్రాన్స్‌ఫర్, స్త్రీ, పురుషులకు ఎటువంటి కఠిన సమస్యలున్నా పరిష్కరించుదురు. నాచారం, హైదరాబాద్. ఫోన్ నెం.9030146368.

MT-24-3996

**HEALTH CARE**

★ షేరు బ్రాగాగనే 4 నుండి 5 సార్లు వెంట వెంటనే మూత్రం. పూర్తి ఉన్న లేకున్నా గంట గంటకి మూత్రం బట్టల్లో పడిపోవడం. బొట్టు బొట్టుగా, వస్తూ వస్తూ, మూత్రంలో రక్తం రావడం. మూత్రానికి వెళ్ళిన సంధి రెండు రోజుల్లో శాశ్వత కషాయం కలదు. వాసుప్రద కాకరిడ. ఫోన్ నెం.9491216014.

MT-24-4232

**BUILDING CONSTRUCTION**

KK CONSTRUCTIONS

★ మీ బడ్జెట్లో ఇండిపెండెంట్ ఇండ్లు విల్లాస్, అపార్ట్మెంట్స్ వాస్తు ప్రకారం క్వాలిటీ మెటీరియల్స్‌తో అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలచే కట్టించి (http://xn--oc6cvao8ba0gb6h. ph:9666883345) ఇవ్వబడును. ఫోన్ : 9666883345

MT-24-4241

**COMMERCIAL RENT**

★ Commercial Building For Rent G+2, Total 300 Sqyds Building at Rasoolpura, Begumpet With Municipal & Bore Water.Call : 9885661517.

MT-24-4230

**COMMERCIAL**

★ PLUG AND Play Fully Furnished 6000 Sft Office Space For Lease at Banjara Hills, Road No: 12, Above Himalaya Book World, 4th Floor, Car Parkings- 10, Work Stations-50, MD Cabins- 2, Manager Cabins- 6, Conference Rooms- 2, Discussion Cum Training, Pantry, Centralized A/C, Washrooms Ph. No 9849024090, 9247432964.

MT-24-4249

★ COMMERCIAL BUILDING For Lease at Cherlapally. 65000 sft Build Up Area. Ground+ 4 Floors, Each Floor 13,000 sft, Office Section Fully Furnished. MD Cabins, Account Cabins, Reception Cabins. Suitable For Educational Institutions, Electronic Units, Pharma & Any R & D. 9246349990, (HYHA/2526/C04932) 9849938889.

MT-24-4250

**శ్రీ రాఘవేంద్రస్వామి జ్యోతిష్యం**

★ శ్రీ రాఘవేంద్రస్వామి జ్యోతిష్యం : ఉద్యోగం, ఆర్థికం, ప్రేమలో విఫలం, ఆరోగ్యం, సంతానం, భార్యభర్తలు గొడవలు, శత్రు సమస్యలు, స్త్రీ పురుష వశీకరణ ఫోన్ ద్వారా పరిష్కారం. 9866066393

MT-24-4237

**FLATS FOR SALE**



★ మేడిపల్లి HMDA, RERA అప్రూవ్డ్ ఫ్లాట్లు 2BHK 1160 Sft & 3BHK 1500 Sft ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్, per sqft. 5000/- 3L ఎమినిటీస్ ఫోన్ నెం.9000451818.

MT-24-4248

**PLOT FOR SALE**



★ నాగార్జున సాగర్ హైవే ఫ్యూచర్ సిటీ, యాచారం లోన్లో గజం రూ.10,999/-, డిటిసిపి అప్రూవ్డ్ లేఅవుట్లో & పరంగ్ హైవే యాచారం గుడ్డు అతి సమీపంలో గజం రూ.5,999/- నుండి 9,999/- ఫ్రెష్ సేల్. 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఆఫర్. సంప్రదించు సెల్ : 9392112739, 9110356949.

MT-24-4360

★ Plot for sale 1435 sq yards prime location at jangaon college road highway facing.Contact : Rasheed. Ph. No. 9959810687, Raju 7075700210.

MT-24-4372

★ N/W Corner 251 Sq.yds Plot 200M from ORR Exit 8 Keesara in HMDA Gunrock Valley Layout for Sale 9426024841

MT-24-3998

**SRISAILAM HIGHWAY**

★ NH765 Srisailam Hwy Kadthal, Amangal. opp Bharat Future City DTCP (HMDA norms)/ RERA plots. Loan/EMI With Low budget. 3600 Acres. Spot registration. Ph: 8639507778 / 9491134340

MT-24-4235

**HAJ 2026**

IMPORTANT ANNOUNCEMENT

As per the official guidelines issued by the Ministry of Minority Affairs, Government of India, all intending Haj 2026 pilgrims are advised to complete their booking formalities with Authorised Haj Group Organisers (HGOs) on or before 15th January 2026.

Important: Before booking, always verify the registration, quota, and approval status of your chosen Haj Group Organisers.



Rate 567890/- for Booking Contact

ISSUED IN PUBLIC INTEREST BY

ARFATH TOURS HAJ & UMRAH GROUP

FOURWAYS CHGO FORUM

MT-24-4426

**LOST OF DOCUMENT**

I, **SHAIK SHARMILA** C/o. SHAIK SALEEM, R/o. 8-3-231/A/100, Sree Krishna Nagar, Near Chruch, Yousufguda, Hyd, TG-500045. while I was travelling from Budwel to Upperpally I Lost My original Sale Deed, on Dt: 12-12-2025, document Bearing Number **590 Register in the Year 2018, SRO serilingampally,** if any body found **cont: 9010744422**

NA-902

**VILLA FOR RENT**

★ 3 Premium Triplex Villas spacious semi furnished 3500 SFT 4 BHK + Media Room for rent in a luxurious gated community with clubhouse & amenities in a green serene environment near Suchitra NCL North Enclave Kompally. Ready to occupy. Call: 9949423335.

MT-24-4361

**LOST DOCUMENTS**

★ I, **BANDARI RAMANEESH GUPTA** S/o. B VENKATESH GUPTA R/o. P.No. 19, 3rd Flr, Jupiter Cly, Rd No. 1, Sikh Road, Diamond Point, Beside Swagruha Foods, Tirumalgiri, Manovikasnagar, Hyd- 500 009, I have Lost my Original Sale Deed register Document bearing no. **2187/2012, SRO-S R Nagar,** while Shifting House if anybody found plz **Contact - 95739 99989.**

MT-24-4398

★ I, **BANDARI RAMANEESH GUPTA** S/o. B VENKATESH GUPTA R/o.P.No.19, 3rd Flr, Jupiter Cly, Rd No.1, Sikh Road, Diamond Point, Beside Swagruha Foods, Tirumalgiri, Manovikasnagar, Hyd- 500 009, TS. I have Lost my Original register document bearing no. **2186/2012, SRO-S R Nagar,** while Shifting House if anybody found plz **contact - 95739 99989.**

MT-24-4398

**CHANGE OF NAMES**

★ I, **AHMED MOHAMMED MAHBOOB ALI** H NO 13-6-825/48 MOGHAL NAGAR KARWAN HYDERABAD CHANGED MY NAME AS **MOHAMMED AHMED** S/o. MOHAMMED MAHBOOB ALI

MT-24-4398

★ I, **VISHNU PRIYA PAKALA** W/o. SINGAM NARENDER RAO R/o.HNo.1-1-509/A, F.No. 505, CLASSIC ENCLAVE, GANDHINAGAR, SEC'BAD, HYD, TS -500080 Changed My Name As **VISHNU PRIYA**

MT-24-4398

★ I, **SHRISHYLAM REDDY MAMIDI** S/o. HANUMA REDDY MAMIDI R/o. HNo. 1-51/4, REGODE MANDAL, POCHARAM, MEDAK Dist TS-502290, Changed My Name As **SRISHAILAM REDDY MAMIDI**

MT-24-4398

★ I, **AMAR BIN ABDULLAH AWALGI** R/o. HNo.18-9-451, BALAPUR, ROAD, Chandrayangutta Hyd -500 005 TS Changed My Name As **OMER BIN ABDULLAH AWALGI** S/o. Late. ABDULLAH BIN SALEH AWALGI

MT-24-4398

★ I, **Adivi Srinivas Nagaraju** R/o. Block 7, Flat No-11, Kendriya Vihar,Opp Bus Body Building, Miyapur, K .V Rangareddy,TG, Changed My Name as **ADIVI SRINIVASA NAGA RAJU** S/o. ADIVI SRI RAMACHANDRA MURTHY

MT-24-4398

★ I, **Adivi Sreevalli** R/o. Block-7, Flat No-11, Kendriya Vihar Opp Bus Body Building Unit, Miyapur, K.V Rangareddy, T G, Changed my name as **ADIVI SRIVALLI** W/o. ADIVI SRINIVASA NAGA RAJU

MT-24-4398

★ I, **SATTIRAJU PADMA,** R/o. F.No. A-506, Patel's Green Front, Yapral, Sec'bad-500087 have changed my name from **SATTIRAJU LAKSHMI PADMAVATHY** to **SATTIRAJU PADMA** W/o.Sattiraju Sriram for all purposes.

MT-24-4398

★ I, **RAGHU,** R/o.H.No.302, SMR Vinay Elegance Kesav Nagar Colony, New Mettuguda, Sec'bad have changed my name from **RAGHU** to **RAGHU THALLAPALLI** S/o. Ramanadham for all purposes.

MT-24-4398

★ I, **MUSHNAM SUSHMA DEVI,** R/o. 302, SMR Vinay Elegance Kesav Nagar Cly, New Mettuguda, Sec'bad have changed my name from **MUSHNAM SUSHMA DEVI** to **SUSHMAA THALLAPALLI** W/o. RAGHU THALLAPALLI for all purposes.

MT-24-4398

★ I, **SYED IBRAHIM ATEEQ** R/o. HNo. 13-3-1145, Mustaidpura, Karwan Hyd - 500006, TS. Changed My Name As **SYED IBRAHIM** S/o. Syed Ghouse

MT-24-4398

★ I, **MOHAMMED MEHROZE** R/o. 17-8-572, Fathe Khan Bazar, Chanchalguda Hyd -500024, TS Changed My Name As **MOHD MAHROZ** S/o. Mohammed Mujeeb

MT-24-4398

**CHANGE OF NAME**

I, **ARISAPOGU SWEN OSWALD** S/o ARISAPOGU JOHN MARK resident of Plot No. 47,49, Nirmal Nagar, Defence Colony, United Church near Sainikpuri, Sainikpuri, Secunderabad Medchal- Malkajgiri District, 500094 Telangana have changed my name from **ARISAPOGU SWEN OSWALD** to **OSWALD SWEN** vide Affidavit dated 13/12/2025 at Hyderabad.

MT-24-3997

**CHANGE OF NAME**

I, **BOBBALA CHINMAI** W/o ARISAPOGU SWEN OSWALD resident of H.No 30-57/5, Ganesh Nagar, Old Safilguda, Moula Ali, Malkajgiri, Hyderabad, Medchal-Malkajgiri District, Telangana 500056 have changed my name from **BOBBALA CHINMAI** to **OSWALD SWEENY** vide Affidavit dated 13/12/2025 at Hyderabad.

MT-24-3997

**CHANGE OF NAMES**

★ I, **Abdul Salaam** S/o. Mohammed NaveedUddin R/o. HNo. 19-2-25/A/2, Sattar Bagh, Jahanuma Hyd TS. Changed my Name From **Mohammed Abdul Salaam** to **Abdul Salaam.**

MT-24-4398

★ I, **MOHAMMAD FATIMA.** W/o. WAHAB UR RAHMAN. R/o. 20-6-304/1, Roop Lal Bazar Shah Ali Banda Hyd- TG. I Have Changed my Name as **MOHAMMADI FATEMA.** as per my all I'd proofs

MT-24-4398

★ I, **ZEHRA** W/o Haji Syed Hussain, R/o H.No: 10-3-537, Vijay Nagar Colony, Hyderabad-500057, holding Passport No: M9692354, hereby change my name from **ZEHRA** to **ZEHRA ISMAILY** for all future purposes.

MT-24-4398

★ I, **Shahnaz** R/O. 23-1-99/1, 5th floor, Fno. 506, Royal plaza , Alijah Kotla, Charminar, HYD, TG. Changed my name as **Shahnaz Talat** W/O. Talat Imam.

MT-24-3997

★ I, **SHAKERA BEGUM ALIAS SABIHA** D/o MOHAMMED SIKANDER R/o. 17-7-759, BADA BAZAR, Yakutpura, Hyderabad -500023, T.S. Has Changed my Name as **"SHAKERA BEGUM"**

MT-24-3997

★ I, **HASNUDDIN AHMED** S/o MOINUDDIN AHMED R/o. 17-2-25/21, Chowni Nade Ali Baig, Yakutpura, Hyderabad -500023, T.S. Has Changed my Name as **"Hasan Uddin Ahmed"**

MT-24-3997

★ I **MALIHA HUSSAINI** W/o FARHAAN KHAN, R/o : 17-3-118/26/1, Imam Bada, Yakutpura, Hyderabad-T.G, I HAVE CHANGED MY NAME AS **SYEDA AIJAZ W/o FARHAAN KHAN**

MT-24-3997

★ I, **naremniza** W/O MOHAMMED abdul raheem R/O 18-8-245/B/79, moin bagh edi bazar hyderabad 500059 telangana, CHANGED MY NAME AS **NAIM UNNISA**

MT-24-3997

★ I, **SAVITRI KOLAKAR,** Resident of H No-B68, YEDLAPUR, SHAKTINAGAR, RAICHUR, KARNATAKA 584170, INDIA, I have Changed My Name as **SAVITRI TIPPANNA** KOLAKAR W/o. SUNIL KUMAR

MT-24-4398

★ I, **Khaja Begum** R/O 14-20-475/B, Borabanda, Hyd. In my passport no. A4571418 my husband's name is mentioned as **"Yousuf Salam"** which is Changed to **"Syed Younus"**

MT-24-4398

★ I, **GUNUPURU RAMA DEVI,** Resident of. VILLA NO 33, DOLLAR DREAMS VILLAS, BOWRAMPET, GANDIMAISAMMA, DUNDIGAL, MEDCHAL, TS 500043, I have Changed My Name as **GUNUPURU RAMA** W/o. GUNUPURU SWAMI NAIDU

MT-24-4398

★ I, **CHIRAVALLI SHANTHI LATHA** R/o 12-5-150/2, F.NO:G-1, DEEPIKA RESIDENCY, TARNAKA, SEC'BAD, Hyd, 500017, TS have changed my name as **SHANTHILATHA CHIRUVELLI** D/o DHARASUNDER SHARMA CHIRUVELLI

MT-24-4398

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించ డమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "మన తెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన తెలంగాణ Classifieds (క్లాసిఫైడ్స్)

9666799775

9848139980, 8106562588, 9000933614, 9000008350

---

ఓల్డ్ బోయిన్‌పల్లిలో అడ్డగోలుగా

# అక్రమ నిర్మాణాలు

- అనుమతులు ఒకలా... అంతస్థులు మరోలా
- నిద్రమత్తులో అధికారులు
- కింది స్థాయి సిబ్బంది చేతివాటంతో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు



**మన తెలంగాణ/కంటోన్మెంట్:** కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలోని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో అక్రమనిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అధికారులు పర్యవేక్షణ లోపంతో అక్రమనిర్మాణదారులు తమ ఇష్టానుసారంగా నిర్మాణాలను చేపడు జీహెచ్‌ఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత కొన్నినెలలుగా ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లోని మల్లికార్జున్‌కాలనీ, సిండికేట్ బ్యాంక్‌కాలనీ, మణికంఠకాలనీ, హైటెన్షన్ లేను ,అంజయ్యనగర్, హస్మత్‌పేట్ హరిజన బస్తీ , బోయిన్‌చెరువుకు ప్రాంతం, స్వర్ణదామనగర్, టీచర్స్‌కాలనీ,ఆర్‌ఆర్‌నగర్, వల్లభ్‌నగర్‌కాలనీలో యదేశ్చగా అక్రమనిర్మాణాలు కొనసాగుతున్న జీహెచ్‌ఎంసీ అధికారులు అటువైపు తొంగి చూడపోవటంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అక్రమనిర్మాణాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో పలు ప్రాంతాల్లో జీ ప్లస్ టు అనుమతులు తీసుకొని ఐదుంతస్థులు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసిన చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నోటీసులతో సరిపెట్టుకుంటున్న అధికారులు**

కొన్ని ప్రాంతాల్లో అక్రమనిర్మాణలను గుర్తించి వాటికి నోటిసులను జారీ చేస్తున్నప్పటికి నోటిసులు జారీ అయిన వెంటనే నిర్మాణదారులు అధికారులను ప్రసన్నం చేసుకోవటానికి మార్గాలను వెత్తుకొని అక్రమనిర్మాణాలను రక్షించుకుంటు న్నారు. నోటిసులు జారీ చేస్తున్నప్పటికి వాటిపై చర్యలు తీసుకోవటంలో అధికారులు విఫలం అవుతున్నారు. క్రిందిస్థాయి సిబ్బంది చేతివాటంతో అధికారు పర్యవేక్షణ లోపంతో అక్రమ నిర్మాణాలు ఆగటం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.





---

# మా రాజకీయ భవిష్యత్తు ఏమిటో?

- ఇప్పుడు పోటీ చేసేందుకు మిగిలినవి 53 వార్డులు?
- అంతర్మథనంలో శివారు మాజీ ప్రజాప్రతినిధులు
- 622 మందిలో సర్పంచ్‌లు, మేయర్‌లు, ఛైర్మన్‌లు





**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) పరిధి వరకు విస్తరించిన జీహెచ్‌ఎంసిలో చిన్నపాటి నేతల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఓఆర్‌ఆర్ లోపలి వైపున ఉన్న ఏడు మున్సిపల్ కార్పొరేషన్స్, 20 మున్సిపాలిటీలు జీహెచ్‌ఎంసిలో విలీనం చేయడం ద్వారా ఇప్పుడిప్పుడే రాజకీయంగా ఎదుగుతున్న నాయకులకు రాజకీయపరమైన మార్గాలు మూసుకుపోయినట్టుగా పలువురు మేయర్‌లు, మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామపంచాయితీల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. గ్రామాలు మునిసిపాలిటీలు, కార్పోరేషన్‌లలో కలపడం వల్ల సరే కాస్తంత వార్డు సభ్యులు కౌన్సిలర్లుగా, సర్పంచ్‌లు మునిసిపల్ ఛైర్మన్‌లు, మేయర్‌లుగా ఎదిగే అవకాశాలు వచ్చినట్టుగా భావించన వారికి. ఇప్పుడు గ్రేటర్‌లో విలీనం కావడం.. ససేమిరా ఇష్టంలేదన్నట్టుగా చెబుతున్నారు. వార్డుల పునర్విభజన ఇంకా మమ్మల్ని బాధించిందనేది వారిలోని ఆవేదనగా ఉంది. కార్పోరేటర్‌గా నిలవాలంటే కనీసం మా ప్రాంతాలు మాకు కూడా లేనట్టుగా కనిపిస్తున్న నేపథ్యంలో తామెలా రాజకీయ రంగంలో నిలదొక్కుకోగలమనేది వారిలోని ప్రధాన ప్రశ్న.

**622 వార్డులు...**

తెలంగాణ కోర్ అర్బర్ రీజియన్(టీసీయూఆర్)గా ఉన్న ఓఆర్ఆర్ పరిధిలోని 27 పురపాలికల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం 1312,24 చ.కి.మీ.ల పరిధిలో 10,92,514 జనాభా ఉన్నది. 7 కార్పొరేషన్లలో 215 వార్డులు, 20 మున్సిపాలిటీల్లో 407 వార్డులు.. మొత్తంగా 622 వార్డులు ఉన్నాయి. వీటితో పాటు 27 మునిపాలిటీల్లో 51 గ్రామాలను గతంలోనే విలీనం చేయడంతో వాటిలోని 51మంది సర్పంచ్‌లు, సుమారు 500 వార్డు సభ్యులు ఉన్నారు. వీరంతా.. భవిష్యత్తు రాజకీయ రంగంపై ఆశలు పెంచుకుంటూ.. అంచానాలు వేసుకుంటూ.. తన వర్గాలను పెంచుతూ పలు రకాల ఆలోచనలు, ప్లాన్‌లు చేసుకుంటున్న తరుణంలో గ్రామాలను మునిసిపాలిటీల్లో, మునిసిపాలిటీలను జీహెచ్‌ఎంసిలో ప్రభుత్వం విలీనం చేస్తూ ఉత్తర్వులను జారీచేసింది. అనంతరం వార్డుల పునర్విభజనను కూడా పూర్తిచేయడంతో తాము కార్పొరేటర్‌గా నిలిచేందుకు పోటీ పడాల్సి వస్తుందనీ, గ్రామాలకు చెందిన, మునిసిపాలిటీలకు చెందిన రాజకీయ నాయకులు తీవ్రంగా పోటీపడాల్సి వస్తుందనే యోచనలో వారు కాస్త అసహనానికి లోనవుతున్నారు.

**శివారులో 53 వార్డులే..**

జీహెచ్‌ఎంసీలో విలీనమైన 27పట్టణ స్థానిక సంస్థలను 53 వార్డులుగా పునర్విభజన జరిగినట్టు తెలుస్తోంది. విలీనమైన యూఎల్బీలను మాత్రం 53 మునిసిపల్ వార్డులుగా ఏర్పాటుచేశారనేది అధికార వర్గాల్లోని అభిప్రాయం. కొన్ని మున్సిపాలిటీల్లో ఒక్కోవార్డుతోనే సరిపెట్టారు. జనాభా తక్కువగా ఉండడంతోనే వార్డులను కుదించినట్టు అధికారులు చెబుతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను నాలుగు వార్డులుగా చేశారు. బండ్లగుడ జాగీర్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లను మూడేసి వార్డులుగా చేశారు. 622 మంది ఇప్పుడు 53 వార్డులకు పోటీ పడాల్సిన పరిస్థితి. ఇందులో మేయర్‌లు, ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఉన్నారు. వీరందరూ పోటీపడి తమతమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు ఇలా రావడం కాస్తంత అసహనాన్ని కలిగిస్తుందని వారు ఆగ్రహంగా ఉన్నారు. ఇదిలా ఉంటే.. పాత జీహెచ్‌ఎంసీలో 150 వార్డులను 40వేల నుంచి 50వేల జనాభా ప్రాతిపదికన 247వార్డులకు పెంచారు. పాతబస్తీలో గతంలో 50కి పైగా వార్డులుంటే పునర్విభజనతో 70కిపైగా పెరిగాయని అధికారులు చెబుతున్నారు.

**ఆశలు.. అడియాశలాయేనా..?**

ఓఆర్‌ఆర్ పరిధిలోని 51 గ్రామపంచాయతీలను సమీప మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీల్లో కలిపేసిన ప్రభుత్వం.. మునిసిపాలిటీల్లో పోటీచేయొచ్చని, వార్డుల పునర్విభజన ఎప్పుడు జరుగుతుందా..? అని ఎదురు చూస్తున్న రాజకీయాల్లోని ఆశావాహులకు ఈ పురపాలికలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడంతో వారి భవిష్యత్తును వారు ఊహించుకోలేని పరిస్థితిలోకి చేరిందనేది వారిలోని వాదన. స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులుగా ఒక్కొక్క మెట్టు ఎక్కేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ విలీనం తమకు పెద్ద దెబ్బేనని పలువురు రాజకీయ నేతలు వాపోతున్నారు. 27 పట్టణ స్థానిక సంస్థల్లో 622 మంది వార్డుల సభ్యులు, 27మంది మేయర్/ఛైర్మెన్ పదవుల్లో ఉన్న వారు ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటి..? అని వాపోతున్నారు. 51గ్రామ పంచాయతీల్లో 51మంది సర్పంచ్ పదవులు, సుమారు 500లకు పైగా వార్డుల సభ్యులు తమతమ రాజకీయ భవిష్యత్తుకు పెద్ద అవరోధంగా భావిస్తున్నారు. తమను రాజకీయంగా ఎదగకుండ చేయడానికే ప్రభుత్వం విలీనం చేసిందనేది కూడా వారిలో వ్యక్తమవుతోంది.

| తేదీ | అభ్యంతరాల సంఖ్య |
|---|---|
| 10 | 40 |
| 11 | 280 |
| 12 | 373 |
| 13 | 408 |
| 14 | 227 |

---


చాకలి ఐలమ్మ వర్సిటీలో

# మెస్ ఇన్‌ఛార్జి వేధింపులు

- షీ టీమ్‌కు విద్యార్థినుల ఫిర్యాదు



**మన తెలంగాణ/గోషామహల్:** కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయంలో వేధింపుల ఆరోపణలు కలకలం రేపాయి. విశ్వవిద్యాలయంలో పీజీ చదువుతున్న విద్యార్థినులు, తాము ఉంటున్న ఉస్మానియా యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్‌లో మెస్ ఇంచార్జీ వినోద్ తమను వేధిస్తున్నాడంటూ షీటీమ్ పోలీసులకు ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థినులు తమ ఆవేదనను ఆడియో రూపంలో వెల్లడించారు. మెస్ ఇంచార్జీ వినోద్ ప్రవర్తన వల్ల హాస్టల్‌లో ఉండాలంటే భయంగా ఉందని, విద్యార్థినుల భద్రతే ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వినోద్ వల్ల అనేకమంది విద్యార్థినులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థినులు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రహస్యంగా ఆన్‌లైన్ ద్వారా షీ టీమ్ పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. తమ పేర్లు బయటకు వస్తే కెరీర్‌కు, భవిష్యత్తుకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేశామని, ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి, మెస్ ఇంచార్జీ వినోద్‌పై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత విద్యార్థినులు షీటీమ్ పోలీసులను కోరుతున్నారు.



"Hostel Harassment: We Won't Suffer in Silence" Add label

Teju Reddy 22:59
to HYDSHETEAM

Dear Respected Madam,

We, the students of VCIWU Women's University, are compelled to bring to your notice a distressing issue that has been affecting us deeply. The behavior of *M. Vinod*, *the mess* *in-charge in our ladies hostel*, has crossed all boundaries of decency and respect. He consistently targets us with unwarranted comments and behavior, making us feel humiliated, uncomfortable, and most of all, utterly unsafe in the very place that is supposed to be our sanctuary.

*We are hesitant to even mention* *our names*, ``fearing the repercussions on our careers and hostel seats, but we cannot continue to suffer in silence``. Our safety and well-being are being severely compromised, and we implore you to take immediate and stern action against this individual.

His actions have created a hostile environment in the hostel, leaving us feeling vulnerable and scared. **We are worried about* *our protection and well-being*, *and it's your responsibility to* *ensure that we can live and study* *without fear of harassment or intimidation*.

---

# డ్రంకన్ అండ్ డ్రైవ్‌లో భారీగా పట్టుబడ్డ మందుబాబులు





**మన తెలంగాణ/హైదరాబాద్:** నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వీకెండ్‌లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 850 మందికి పైగా పట్టుబడినట్లు ఆదివారం పోలీసులు వెల్లడించారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. డిసెంబర్ 12, 13 తేదీల్లో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 460 మందిని పట్టుకున్నారు. వీరిలో 350 మంది ద్విచక్ర వాహనదారులు, 25 మంది ఆటో డ్రైవర్లు, 85 మంది కార్ల డ్రైవర్లు ఉన్నారు. ఇక సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రైవ్‌లో 407 మంది పట్టుబడ్డారు. వీరిలో 290 మంది ద్విచక్ర వాహన దారులు, 90 మంది కార్ డ్రైవర్లు, 18 మంది ఆటో డ్రైవర్లు, 9 మంది భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. డ్రంక్ డ్రైవింగ్ విషయంలో ఏమాత్రం సహించేది లేదని, ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. గత వారం (డిసెంబర్ 8 –13) సైబరాబాద్ పరిధిలో 385 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు విచారించగా 16 మందికి జైలు శిక్ష, జరిమానా విధించాయి. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ సెక్షన్ కింద గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

# హైదరాబాద్

## సెంట్రల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తా

పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**మన తెలంగాణ/మాదాపూర్:** సెంట్రల్ పార్క్ ఫేస్ 1 కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సెంట్రల్ పార్క్ ఫేస్ 1 కాలనీలో కల్చరల్ సెంటర్ భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సెంట్రల్ పార్క్ ఫేస్ 1 కాలనీలో కల్చరల్ సెంటర్ భవనం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవనం అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. నేటితో కాలనీ వాసులకు అందుబాటులోకి రావడం జరుగుతుందన్నారు. ఈ కల్చరల్ సెంటర్‌లో చిన్న చిన్న సమావేశాలు, సభలు, ఫంక్షన్‌లు నిర్వహించుకునేందుకు వీలుగా కల్చరల్ సెంటర్‌ను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కాలనీకి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమాజంలో పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లు, యాంత్రిక జీవనానికి పరిష్కారం చూపించేవి ఇలాంటి కల్చరల్ సెంటర్స్‌లో అంటూ అభిప్రాయపడ్డారు. ఇంతటి అద్భుతమైనకల్చరల్ సెంటర్ భవనాన్ని నిర్మించుకోవడం చాలా సంతోషం కలిగిస్తోందన్నారు. కాలక్షేమం, పుస్తకం పఠనం, వార్త పత్రికలు చదువుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ, ధనుంజయ, హరికృష్ణ, సంతోష్, మురళీధర్, ప్రసాద్‌రావు, చంద్రశేఖర్, సతీష్‌కుమార్, శ్రీదర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, మల్లేష్‌గౌడ్, మల్లేష్, పవన్ పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడి



**మన తెలంగాణ/అల్వాల్:** మల్కాజ్గిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధి దీన్ దయాల్ నగర్‌లో కొనసాగుతున్న స్టామ్ వాటర్ డ్రైనేజ్ పనులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బిఆర్‌ఎస్ నాయకులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును పరిశీలించి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసులు డ్రైనేజ్ పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బిఆర్‌ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, బద్దం హేమంత్ రెడ్డి, తులసి సురేష్, చిన్నం శ్రీనివాస్, శివగౌడ్, బాలకృష్ణ, సర్వేశ్ యాదవ్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, పేపర్ శీను తదితర నాయకులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




**మన తెలంగాణ/ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం చందాన డాన్స్ అకాడమీ గురువర్యులు కూచిపూడి నాగ చందన శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శుక్లమ్ భరధరం, జతిస్వరం, చంద్రచూడా, అష్టలక్ష్మి, గోవిందా నామాలు, తాండవ నృత్యకారి, శ్యామలే మీనాక్షి, గణేష్ పంచరత్న, మహాలక్ష్మి అష్టకం, భావములోన, సతులాల, కృష్ణం కలయ సఖీ, రామాయణ శబ్దం మొదలైన అంశాలను కళాకారులూ పల్లవి, హర్షిత్, సహాన, శాన్వి కృష్ణ, కుషిత, సమన్వి, ధన్విక, గౌరి, తనుష్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హితవు



**మన తెలంగాణ/అల్వాల్:** మల్కాజ్గిరి సర్కిల్ పరిధి వినాయక్ నగ ర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో యువ నాయకుడు ముద్దం సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో, అరుంధతి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య, కంటి శిబిరం కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, పేద ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య సదుపాయాలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అరుంధతి హాస్పిటల్ తరపున ఇలాంటి సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, ధర్మేష్ యాదవ్, హేమంత్ రెడ్డి, తులసి సురేష్, బాలకృష్ణ, సర్వేశ్ యాదవ్, చిందం శ్రీనివాస్, హేమంత్ పటేల్, సుమన్, శివ, వినీత్‌తోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రకటనల్లోనే నాలాల అభివృద్ధి?

- అప్పులు చేసి మరీ.. పనులు
- వర్షాలొస్తే.. తప్పని వరద తిప్పలు
- తీసుకున్న రూ. 680 కోట్లు రుణాలు
- చేసిన, చేపట్టిన, చేపట్టాల్సిన నాలా పనులకు రూ. 667.28 కోట్లు



**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** గ్రేటర్ హైదరాబాద్‌లో వందల కోట్లు వెచ్చిస్తున్నా.. నాలాల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా తయారైందనే విమర్శలున్నాయి. ప్రతి ఏటా పూడిక తీత పేరున, నాలాలా అభివృద్ధి పేరిట వందల కోట్లు జీహెచ్‌ఎంసి అప్పులు చేసి మరీ పనులు చేపడుతున్నది. అయినా, పనుల్లో నాణ్యత లేకపోవడం, ప్రణాళికాబద్ధంగా లేవని, తూతూ మంత్రంగా పూర్తిచేస్తున్నట్టు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలోని పలు చోట్ల వర్షకాలంలో నాలాల రిటైనింగ్ వాల్ కొట్టుకపోవడం, నాలాలు కృంగడం, కూలడం జరుగుతున్న సంఘటనలు తరుచూ వెలుగుచూస్తున్నాయి. గత ఐదేండ్లుగా ఎస్‌ఎన్‌డిపి పేరుతో నగరంలోని నాలాలను సమూలంగా అభివృద్ధి పరుస్తున్నామని వందల కోట్లు అప్పులుగా చేసి మరీ పనులను చేపట్టినా.. వర్షం వచ్చినప్పుడల్లా నాలాలు పొంగిపొర్లడం, సమీప బస్తీలను ముంచెత్తడం, నాలాల్లో మనుషులు సైతం కొట్టుకుపోవడం పరిపాటిగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏండ్లతరబడి నాలాల డెవలప్‌మెంట్ పేరిట పనులు సాగుతూనే ఉన్నాయి.

### రూ. 680 కోట్లు అప్పులతో..

గ్రేటర్ నగరంలోని సుమారు 1000 కి.మీ.ల మేర ఉన్న నాలాలను అభివృద్ధి పరిచేందుకు, ముఖ్యంగా వర్షా కాలంలో నాలాల నుండి వరద ముంపు ప్రమాదాన్ని తగ్గించేందుకుగానూ ఎస్‌ఎన్‌డిపి పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలను రూపొందించి జీహెచ్‌ఎంసి పనులు చేపడుతోంది. ఇందుకుగానూ రూపీటర్మ్‌లో న్ పేరిట రూ. 680 కోట్లు అప్పులు చేసినట్టు అధికార వర్గాల సమాచారం. అయితే. గ్రేటర్‌లో జోన్‌ల వారిగా నాలాల పనులు చేపట్టినా.. అది అనుకున్న మేర ఫలితాన్ని రాబట్టడంలేదనేది ప్రధాన విమర్శ. గ్రేటర్ హైదరాబాద్‌లో 950–1000 కి.మీ.ల వరకు నాలాలు ఉన్నట్టు సమాచారం. ఎస్‌ఎన్‌డిపి మొదటిదశ 2021లో 78.31 కి.మీ.ల నాలాలను 46 పనులుగా చేపట్టినా.. అవి ప్రకటనల్లోనే కనిపిస్తున్నాయనే విమర్శలున్నాయి. ఎస్‌ఎన్‌డిపి రెండో దశ 2024లో 450 కి.మీ.ల నాలాల్లో నుండి 175.83 కి.మీ.లు విస్తరించిన 415 పనులను ప్రతిపాదించారు. ఖైరతాబాద్ జోన్ (2024)లో 172.256 కి.మీ నాలాలను పూడిక తీయడం, అభివృద్ధి పరచడానికి ప్రతిపాదించి ఆమోదించారు. ఈ తరహా పనులన్నీ ప్రకటనల్లో కనిపిస్తున్నాయేగానీ, అక్కడ పనులు మాత్రం నామమాత్రమేనంటూ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

### సికింద్రాబాద్ జోన్‌లో..

సికింద్రాబాద్ జోన్ పరిధిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంతంలో రూ. 1.61 కోట్లతో పనులు చేపట్టి పూర్తిచేసినట్టు అధికారులు వెల్లడిస్తున్నారు. ఎంప్లాయి కాలనీ – సాయి ఎన్‌క్లేవ్ (నేరేడ్‌మెట్ కూడలి) వరకు రూ. 6.26 కోట్లు. బండచెరువు – ఆర్‌టిసి కాలనీ వరకు రూ. 1.74 కోట్లుగా పరిపాలనాపరమైన అనుమతులు తీసుకున్నారు.

### చార్మినార్ జోన్ పరిధిలో...

బిస్మిల్లా కిరాణ స్టోర్– అలీ హోటల్ వరకు రూ. 1.61 కోట్లు. మిల్లట్ నగర్ – బిస్మిల్లా కిరాణస్టోర్ వరకు రూ. 2.54 కోట్లు. అరోరా కాలేజ్ – మన్నాన్ కుంట వరకు రూ. 4.62 కోట్లు. డబీర్‌పూర్ దర్వాజ – ఫరాహత్‌నగర్ ఓపెన్ నాలాకు రూ. 11.55 కోట్లు. మౌలా కా చిల్లా – హైదరాబాద్ ఇస్లామిక్ స్కూల్ వరకు రూ. 6.55 కోట్లు. బండ్లగూడ హౌసింగ్ కాలనీ– ఎర్రకుంట వరకు రూ. 33 కోట్లు. మురికినాలా సన్ని గార్డెన్ – శివాజీనగర్ వరకు రూ. 27.50 కోట్లు. నూరమ్మ చెరువు – మీర్‌ఆలం ట్యాంక్ వరకు రూ. 53.35 కోట్లు. అరుంధతీ నగర్ – అక్బర్‌నగర్ వరకు మురికినాలా(పి9)కు రూ. 9.9 కోట్లు. కిషన్ బాగ్ రోడ్– మూసీనది వరకు రూ. 8.47 కోట్లు. యాకుత్ పురా– అమన్ నగర్ తలాబ్‌కట్ట వరకు పరిపాలనా అనుమతులను తీసుకున్నారు. పనులు పురోగతిలో ఉన్నట్టు అధికార వర్గాలు స్పష్టంచేస్తున్నాయి. కానీ, వీటిపై విమర్శలే అధికంగ ఉన్నాయి.

### ఎల్‌బీనగర్ జోన్‌లో..

పెద్దచెరువు (నాచారం) – నల్లచెరువు(ఉప్పల్) వరకు రూ. 22.38 కోట్లు. రామాంతాపూర్ చెరువు – ఉస్మానియా యూనివర్సిటి వరకు రూ.12.61 కోట్లు. రెడ్డి కాలనీ – జెవిఎస్ రెడ్డి స్విమ్మింగ్ పూల్ వరకు రూ.9.66 కోట్లు. కెకె గార్డెన్ – వందనపురి కాలనీ వరకు రూ. 7.49 కోట్లు. ఈసి నగర్ కమాన్ – రాంపల్లి లేక్ వరకు రూ. 37.07 కోట్లుగా ఉన్నవి. క్రిష్ణానగర్ – సాకేత్ ఆదర్శనగర్ వరకు రూ. 29.45 కోట్లు. తిరుమల హాస్పిటల్ – సాగర్ రింగ్ రోడ్ వరకు రూ. 12.94 కోట్లు.

### ఖైరతాబాద్ జోన్‌లో..

న్యూ ప్రగతి ప్రెస్ లక్డీకాపూల్–నాంపల్లి ఎక్జిబిషన్ గ్రౌండ్ వరకు రూ. 17.93 కోట్లు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ – మూసీ రివర్ వరకు రూ.4.28 కోట్లు. ఆదర్శనగర్–న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వరకు రూ. 4.62 కోట్లు. వెస్టర్న్ ప్లాజా– లిబ్రా కేఫ్ వరకు రూ.47.08 కోట్లు.

### శేరిలింగంపల్లి జోన్‌లో..

గఫార్ నగర్ జంక్షన్ వద్ద దుర్గం చెరువు – పటేల్ చెరువు వరకు రూ.11.55 కోట్లు. గురునాథ్ చెరువు – పటేల్ చెరువు వరకు రూ. 6.8 కోట్లు. నల్లగండ్ల సర్ప్లస్ నాలా– నేతాజీనగర్ వరకు నాలా రూ. 28.45 కోట్లు. అంబేద్కర్ కాలనీ – శిశుమందిర్ వరకు రూ. 6.06 కోట్లు. జనార్ధన్ హిల్స్ – ఖాజాగూడ పెద్దచెరువు వరకు రూ. 13.86 కోట్లు. పటేల్ చెరువు– గంగారం చెరువు వరకు రూ. 18.92 కోట్లు. బండ్లగూడ చెరువు – తిమ్మక్క కుంట వరకు రూ. 17.25 కోట్లుగా అనుమతులు తీసుకున్నట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

### కూకట్‌పల్లి జోన్‌లో..

మైసమ్మచెరువు – దీన్‌దయాళ్‌నగర్ వరకు రూ.31.8 కోట్లు. ఐడిఎల్ సర్ప్లస్ – కూకట్‌పల్లి నాలా వరకు రూ.17.37 కోట్లు. బోయిన్‌చెరువు నాలా రీమోడలింగ్ రూ.7.10 కోట్లు. సున్నం చెరువు – మైసమ్మ చెరువు వరకు రూ.29.18 కోట్లు. పర్కిచెరువు – కూకట్‌పల్లి నాలా వరకు రూ.8.76 కోట్లు. కూకట్‌పల్లి బస్ డిపోట్ – గౌతంనగర్ వరకు రూ.88.33 కోట్లుగా పరిపాలనాపరమైన అనుమతులు తీసుకుని పనులు చేపట్టనున్నట్టు ప్రకటిస్తున్నప్పటికీ ఈ పనులు కేవలం మను అనిపించేట్లుగా, కాగితాల్లోనే ఉన్నాయనేది కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

## 42 శాతం రిజర్వేషన్లతోనే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలి: ఆర్.కృష్ణయ్య



**మన తెలంగాణ/హిమాయత్‌నగర్:** 42 శాతం రిజర్వేషన్లతోనే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు వెళ్లాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 14 బి.సి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయని, జడ్పిటిసి.ఎంపిటిసి ఎన్నికలు కూడా త్వరలో జరుగుతాయని ప్రభుత్వం ప్రకటిస్తున్నదని తెలిపారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు పార్టీ ప్రతీకగానే జరుగుతాయని, అందుకు చట్టబద్ధమైన బీసీ రిజర్వేషన్లను 42 శాతంకు పెంచిన తర్వాతనే ఎన్నికలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని, కొన్ని వందలసార్లు ప్రకటించి బీసీలకు అన్యాయం చేసిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం ఎంత తగ్గించి, అన్యాయం చేయాలనీ చూసిన బి.సి.లు తిరగబడి మొత్తం సీట్లలో 51శాతం సర్పంచ్ పదవులను స్వాదీనం చేసుకోవడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో మహారాష్ట్ర, యుపి, ఎంపి, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయని, ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదన్నారు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని,ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు.రిజర్వేషన్లపై కోర్టులో కేసులు వాదించాడానికి ప్రాముఖ్యత గల జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న అడ్వకేట్లను నియమించాలన్నారు.హైకోర్టులో వేసిన మొత్తం 62 కేసులను వివరంగా చర్చించాలని, రాజ్యాంగబద్ధంగా,చట్టబద్ధంగా న్యాయబద్ధంగా జీవో 9 ఉందని దింతో పెంచిన రిజర్వేషన్ల కేసు గెలుస్తుందని,గెలవని పక్షంలో రాజ్యాంగ సవరణ కోసం పోరాడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు నీల వెంకటేష్, భీం రాజ్, రాందేవ్ మోదీ, రాజ్ కుమార్, నరేష్ గౌడ్, రమేష్ యాదవ్, అంజి గౌడ్, నిఖిల్, అఖిల్, ఆశిష్ గౌడ్, సుప్రజా, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నగౌడ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలి

విగ్రహవిష్కరణలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మన తెలంగాణ/ఎల్బీనగర్ :** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండలి ఛైర్మన్ స్వామి గౌడ్‌లు పిలుపు నిచ్చారు. ఎల్బీనగర్ విగ్రహాల కూడలిలో శ్రీ సర్దార్ పాపన్న గౌడ్ రాష్ట సంఘం అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్, కార్యనిర్వహాక అధ్యక్షులు పల్లే గణేష్ గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, స్వామిగౌడ్, కోశాధికారి లక్ష్మిపతిగౌడ్, కార్యదర్శి వెంకటరమణ గౌడ్, కిషన్‌గౌడ్, సహాయ కార్యదర్శి రావుల సంతోష్‌గౌడ్‌ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహవిష్కరణకు ముఖ్య అతిథిలుగా శ్రీనివాస్‌గౌడ్,స్వామిగౌడ్‌లు హజరై మాట్లాడుతూ పాపన్నగౌడ్ వర్ధంతి, జయంతి వేడుకలు రాష్ట ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, జనగాం జిల్లాను పాపన్నగౌడ్ జిల్లాగా మార్చాలని సూచించారు. రాష్ట్రంలో మహనీయుల పార్కులు, రోడ్ల పేర్లు ఉన్నట్లు పాపన్నపేరు పెట్టాలని డిమాండు చేశారు.కార్యక్రమంలో ఎల్బీనగర్ భాజపా ఇంఛార్జీ సామ రంగా రెడ్డి, కార్పొరేటర్లు నర్సింహ్మారెడ్డి, ప్రేమమహేశ్వర్‌రెడ్డి, పవన్ కుమార్, మధుసూధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, లక్ష్మిప్రసన్న, బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, పల్లే రవికుమార్, దుర్గయ్యగౌడ్, సురేందర్ యాదవ్, బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు జక్కడి మల్లారెడ్డి, ఎల్. రాహుల్‌గౌడ్, గౌడ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'స్మరణ' గ్రంథావిష్కరణ



**మన తెలంగాణ/నాంపల్లి :** డాక్టర్ మాడభూషి రంగాచార్య స్మారక కమిటీ ద్వదశాబ్ది సభ కనుల పండువగా జరిగింది. ఈ మేరకు ఆదివారం రాత్రి రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్ వేదికగా జ్వాలముఖి వర్ధంతి నేపథ్యంలో 'స్మరణ' గ్రంథాన్ని ప్రముఖ కవి నిఖిలేశ్వర్ ఆవిష్కరించారు. ఎమెస్కో సంపాదకులు చంద్రశేఖర్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సాహితీవేత్తలు నాళేశ్వరం శంకరం, డాక్టర్ జతిన్‌కుమార్, నందిని సిద్దారెడ్డి, సంస్థ అధ్యక్షలు సుభద్రాదేవి, సంస్థ కన్వీనర్ మాడభూషి లలితదేవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

- ఘటనపై సిపిఐ (ఎం) ఆందోళన
- కింగ్‌కోఠి ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ



**మన తెలంగాఫ/గోషామహాల్:** నగరంలోని బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకుల బాలికల హాస్టల్‌లో నవంబర్ 12న కలుషిత పెరుగు, కుళ్ళిన కూరగాయల ఆహారం తిని 26 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురై కింగ్‌కోఠి, నీలోఫర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఆదివారం సిపిఐ (ఎం) పార్టీ రాష్ట కార్యదర్శి జాన్‌వెస్లీ, హైదరాబాదు సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, ఎస్ఎఫ్‌ఐ నగర కార్యదర్శి అశోక్‌రెడ్డి, అధ్యక్షుడు లెనిన్‌తో కలిసి కింగ్‌కోఠిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను, వారి తల్లిదండ్రులను, డాక్టర్లను విద్యార్థినీల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ బాగ్‌లింగంపల్లి కలుషిత ఆహారం ఘటన బయటకు పొక్కకుండా ప్రిన్సిపాల్ ప్రయత్నించడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు, గురు కులాల్లో ఉప్మా రవ్వ, పులిసిపోయిన పెరుగు, కుళ్ళి పోయిన కూరగాయలు, నాసిరకం పప్పులు, ముక్కి పోయిన బియ్యం పెట్టడం వల్లనే ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పదేపదే జరుగుతున్నాయన్నారు. జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్‌తోపాటు మాదాపూర్ ప్రైమరీ స్కూల్‌లో జరిగిన ఘటనల వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకోక ముందే, బాగ్‌లింగంపల్లి ఘటన జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. హాస్టళ్ళ నిర్వహణ లోపం, పర్యవేక్షణ కొరత, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పరి శుభ్రత లోపం, కలుషిత నీరు తదితర కారణాల వల్లనే తరచుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు నివారించేందుకు ఒక విచారణ కమిషన్ ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ ఘటనపై గతంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ తీవ్రంగా స్పందించినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. ఆర్థిక భారం కూడా ఈ ఘటనకు ఒక ముఖ్య కారణమైందున ప్రభుత్వ హాస్టల్స్‌కు చెల్లించాల్సిన బిల్లులను పూర్తిగా చెల్లించాలని, ఘటనలకు కారణమవుతున్న అధికారులపై, కాంట్రాక్టు సంస్థ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపాలను సరిదిద్ది, ఆహార భద్రత ప్రోటోకాల్స్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ఆహారం వండటానికి సర్టిఫైడ్, శిక్షణ పొందిన కుక్‌లను మాత్రమే నియమించాలని, వీటి కోసం తక్షణమే కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని రాష్ట ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. అనంతరం ఆయన ఆసుపత్రి వైద్యాధికారులను కలిసి బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి: ఎంఎల్ఏ శ్రీగణేశ్ హితవు



**మన తెలంగాణ/కంటోన్మెంట్:** యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి అందరికి ఆదర్శంగా నిలవాలని కంటోన్మెంట్ ఎంఎల్ఏ శ్రీగణేష్ అన్నారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన మోహన్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా కంటోన్మెంట్ పరిధిలోని డైమండ్‌పాయింట్ సమీపంలో ఏర్పాటు చేసిన కాటేజీలం కాఫీ అండ్ టీస్టాల్‌ను ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్‌తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమకున్న నైపుణ్యంతో పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. యువత తమకున్న నైపుణ్యాలతో దేశ ప్రగతి దోహదపడేలా ప్రాజెక్టులు రూపొందించాలని అన్నారు. స్వయంఉపాధిలో ముందుకు వస్తున్న మోహన్,శేఖర్ ముదిరాజ్‌లను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో కుతాడి రవికుమార్,బుర్రియాద గిరి,శ్యామ్,ముక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపురం మారెమ్మ (మహాలక్ష్మి) ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వివేకానంద్



**మన తెలంగాణ/జగద్గిరిగుట్ట:** శనివారం రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో శ్రీ శ్రీ సమయపురం మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేలా అన్ని సౌకర్యాలతో చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను కొనసాగించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ ధర్మకర్త రామకృష్ణ, కాలనీవాసులు విట్టల్, మల్లా రెడ్డి, త్రివేణి, తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికునికి లేబర్ కార్డు ఎంతో అవసరం: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి



**మన తెలంగాణ/అల్వాల్:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అర్హత కలిగిన కార్మికులకు స్వయంగా లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బంగారు మల్లేష్ ఆధ్వర్యంలో లేబర్ నమోదు ప్రక్రియ చేపట్టారు. దరఖాస్తుదారులపై సమగ్ర ఎంక్వాయిరీ నిర్వహించిన అనంతరం అర్హత కలిగిన వారిని గుర్తించి లేబర్ కార్డులు పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమానికి లేబర్ కార్డులు ఎంతో ఉపయోగకరమని, వీటివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా కార్మికులకు అందుతుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్, గోపాల్, చింతం శ్రీనివాస్, శివ గౌడ్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌ను సెట్విన్ మాజీ డైరెక్టర్, ఖైరతా బాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్ ధన్‌రాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘ నంగా సత్కరించారు.

—మన తెలంగాణ/గోషామహల్

### ఎంజె మార్కెట్ ఎస్సీ హాస్టల్‌లో

# ఫుడ్ కమిషన్ సభ్యుడి ఆకస్మిక తనిఖీ

### వంటగది డైనింగ్ హాళ్ల పరిశీలన

### విద్యార్థులకు రుచి, శుచి, శుభ్రతతో కూడిన ఆహారం అందించాలి







**మన తెలంగాణ/గోషామహల్:** మోజాంజాహి మార్కెట్ వద్ద గల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కళాశాల బాలుర వసతి గృహాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు కొంతం గోవర్ధనరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం ఆయన వసతి గృహాన్ని సందర్శించి వంటశాల, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పంపిణీ చేస్తున్న అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సకాలంలో పెడుతున్నారా? సమయ పాలన పాటిస్తున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం వేళల్లో అల్పాహారం అందించడంలో ఆలస్యం అవుతుందని, కళాశాలకు వెళ్లే సమయం మించి పోతుండటంతో బయటకు వెళ్లి అల్పాహారం చేయాల్సి వస్తుందని వివరించారు. సాంబారు రసంలా, మజ్జిగ మంచినీళ్లలా ఉంటున్నాయని, మధ్యాహ్నం వేళల్లో రుచి, శుచి లేని కూరలు, ఉడికీ ఉడకని బియ్యంతో వండిన అన్నం తినలేక పోతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య, వంటలకు కూరగాయలు ఎన్ని కిలోలు తెస్తున్నారు? ఎంత మందికి వండి భోజనం పంపిణీ చేస్తున్నారని వార్డెన్ వేణుగోపాల్‌ను ఫుడ్ కమిషన్ సభ్యులు కొంతం గోవర్ధనరెడ్డి అడిగి తెలుసుకున్నారు. దీంతో తాను కొత్తగా బాధ్యతలు తీసు కున్నానని, ఇక్కడి పరిస్థితులపై అవగాహన పెంచుకుంటానని వార్డెన్ సమాధానం ఇచ్చారు. వంటశాలతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. 120 మంది విద్యార్థులు ఉంటున్న హాస్టల్‌లో రుచి, శుచి, శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారం పంపిణీ చేయాలని, ఒక్కో విద్యార్థికి భోజనంలో 150 గ్రాముల చికెన్ వడ్డించాలని సూచించారు. వంటశాలను అన్ని వేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వంటశాల అపరిశుభ్రంగా ఉంటే ఎలుకలు, బొద్దింకలు, బల్లులు సంచరిస్తాయని, వంట చేసే సమయంలో వాటికి తెలియకుండానే అన్నం, లేదా కూరల్లో పడితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అందుకే వంటశాలలో అప్రమత్తంగా ఉండాలని, వంటశాలను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్‌కు సూచించారు.

### గ్రేటర్ వార్డులపై.. 5 రోజులు..

# 1,328 అభ్యంతరాలు



**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** గ్రేటర్ హైదరాబాద్‌లో వార్డుల పునర్విభజకు సంబంధించిన అభ్యంతరాలు, సలహాలు రేపటి(ఈ నెల 16) వరకు అవకాశముంది. అదే రోజు జీహెచ్ఎంసి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి కౌన్సిల్ సలహాలను స్వీకరించనున్నట్లు కమిషనర్ కర్ణన్ ప్రకటించారు. ఇదిలా ఉండగా పునర్విభజన గెజిట్‌ను ఈ నెల10న ప్రకటిస్తూ వారం రోజుల పాటు అభ్యంతరాలు, సలహాలు తీసుకుంటున్నట్లు కమిషనర్ ప్రకటించారు. దీంతో బీజెపికి చెందిన నేతలు, ఎంఐఎంకు చెందిన నాయకులు కమిషనర్ ఆర్‌వి కర్ణన్ కలవడంతో.. మిగతా వారంతా కూడా తాము కూడా అభ్యంతరాలు, సలహాలు ఇచ్చేందుకు వస్తున్నట్లు గ్రేటర్‌లో చర్చ మొదలైంది. మొదటి నుండి కూడా ఎంఐఎంకు అనుకూలంగా వార్డుల విభజన చేసినట్లు బీజెపి ఆరోపిస్తూ వస్తున్నది. ఇక ఎంఐఎం మాత్రం వార్డుల సరిహద్దులు మార్చడం, ప్రదేశాలను కలపడం, తొలగించడంపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారంలోకి వచ్చింది.అయితే, అభ్యంతరాలు, సలహాలు ఎవరైనా ఇవ్వొచ్చని.. జీహెచ్ఎంసి చట్టం ప్రకారంగా, చట్టం సూచిస్తున్నట్లుగా, చట్టం మార్గనిర్దేశకాలు లోబడి మాత్రమే తాము వార్డుల పునర్విభజన చేశామనీ, అభ్యంతరాలు, సలహాలను కూడా చట్టం పరిధిలోనే పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ ఆర్‌వి కర్ణన్ తేల్చి చెబుతున్నారు.

**1328 అభ్యంతరాలు, సలహాలు**

ఔటర్ రింగ్ రోడ్(ఓఆర్ఆర్)వరకు గ్రేటర్ హైదరాబాద్ విస్తరణ అనంతరం జరిగిన 27 మునిసిపాలిటీల విలీనంతో చేపట్టిన మునిసిపల్ వార్డుల పునర్విభజన2025 ప్రక్రియపై ఐదు రోజుల్లో 1,328 అభ్యంతరాలు, సలహాలు వచ్చాయి. డిసెంబర్ 10న అభ్యంతరాలు, సలహాలు స్వీకరణ మొదలైన తొలి రోజున కేవలం 40 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. తదుపరి రోజుల్లో సంఖ్య పెరుగుతూ వస్తోంది. డిసెంబర్ 11న 280, డిసెంబర్ 12 న 373, డిసెంబర్ 13న గరిష్టంగా 408 ఫిర్యాదులు అందాయి. ఐదో రోజైన డిసెంబర్ 14న ఆదివారం సెలవు రోజు కావడంతో 227 అభ్యంతరాలు వచ్చాయి. జీహెచ్ఎంసీ ఇచ్చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకారం రేపటితో వీటి స్వీకరణకు గడువు ముగియనుంది. కొన్ని ప్రాంతాల్లో ఒకే కాలనీని రెండు లేదా మూడు వార్డులుగా విభజించినట్టు చర్చ మొదలైంది.

**పుకార్లు షికార్లు..**

జీహెచ్ఎంసిని 300 వార్డులుగా రూపొందించి అభ్యంతరాలు, సలహాలను ప్రజల నుండి స్వీకరిస్తున్న నేపథ్యంలో పలు విమర్శలు ప్రచారంలోకి వస్తున్నాయి. కొన్ని వార్డుల్లో జనాభ తక్కువగానూ, మరి కొన్ని వార్డుల్లో జనాభ అధికంగానూ, ఒకే ప్రాంతాన్ని రెండు మూడు వార్డుల్లోకి చేర్చినట్టు, వార్డల సరిహద్దులు కూడా ఇష్టారాజ్యంగా నిర్ణయించినట్టు.. ఇలా పలురకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వాస్తవానికి అధికారికంగా ఒక వార్డు ఇంత జనాభతో రూపొందించామనే కచ్చితమైన సమాచారం అధికారికంగా ప్రకటించలేదు. ఈ పరిస్థితుల్లో రాజకీయ నేతలు తమకు తోచిన విధంగా ప్రకటనలు చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నట్టు చర్చ మొదలైంది. రాజకీయ పార్టీలు ఓ రకంగానూ, కార్పోరేటర్లు మరో రకంగానూ, శివారులోని మాజీ ప్రజాప్రతినిధులు ఇంకోరకంగానూ విమర్శలు చేస్తున్నట్లు టాక్ మొదలైంది. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా లేదనీ, జనాభ ఫిక్స్ చేసి చేయలేదనీ, సరిహద్దులు పద్ధతిప్రకారంగా లేవనీ.. ఇలా ప్రకటిస్తున్నారే గానీ, కచ్చితంగా ఈ వార్డులో ఇంత జనాభ.. మరో వార్డులో అంత జనాభ ఏమిటనేది బయటకు చెప్పడం లేదు. దీంతో రాజకీయ విమర్శలు సర్వసాధారణమేనని జనాలు కొట్టిపారేస్తున్నారు.

**భవిష్యత్తును పరిగనలోకి తీసుకుని కర్ణన్**

కార్పోరేషన్ వార్డుల పునర్విభజనను నియోజకవర్గాల సరిహద్దులను గీటురాయిగా తీసుకుని, భవిష్యత్తులో వార్డులందు పెరుగుతోన్న జనాభను పరిగణలోకి తీసుకుని వార్డుల పునర్విభజన చేసినట్టు కమిషనర్ కర్ణన్ స్పష్టంచేస్తూ వస్తున్నారు. ఒక వార్డులో ఓపెన్ స్పేస్‌లేదు.. కానీ జనాభ అధికంగా ఉంది.. అదే మరో వార్డులో విపరీతమైన డెవలప్‌మెంట్ ఉంది.. జనాభ వచ్చే ఐదేండ్లలో అక్కడి ప్రస్తుత జనాభ ఈ అధిక జనాభ ఉన్న వార్డుకు రెండింతలుగా పెరుగుతుందనే ఆలోచనతో కొన్ని వార్డుల్లో కొంత జనాభ తక్కువగానే ఉంటుంది. మరికొన్ని వార్డులు జనాభ అధికంగా నే ఉంటుందని కమిషనర్ కర్ణన్ వివరించారు. ప్రతి వార్డులో 10 శాతం ప్లస్ లేదా మైనస్‌గా అంటే.. 10 శాతం జనాభ తక్కువగానూ, 10 శాతంఅధికంగానూ వార్డల్లో వ్యత్యాసం ఉంటుందని కమిషనర్ స్పష్టంచేశారు. అందరినీ.. 100 శాతం తృప్తి పరచడం కష్టసాధ్యం.. అభ్యంతరాల పరిష్కారంలోనూ పారదర్శకత, జవాబుదారీతనం చూపిస్తూ చట్టం మేరకు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని కర్ణన్ స్పష్టంచేశారు.

# బుల్కాపూర్ నాలాను కాపాడండి

### మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



**మన తెలంగాణ/గండిపేట్:** మణికొండ సర్కిల్ పరిధిలోని బుల్కాపూర్ నాలా మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మండిపడ్డారు. ఆదివారం అపర్ణ జినాన్ దగ్గర నుంచి సాస్ ఐవా, సుఖిల్ ఉబంటు, వ్యూ రెసిడెన్సి తది తర బహుళ అంతస్తుల కట్టడాల వద్ద మొదలు పెట్టి బీరప్ప దేవాలయం వరకు బుల్కాపూర్ నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గతంలో పలుమార్లు బుల్కాపూర్ నాలా పరిరక్షణ కొరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పుప్పాలగూడ అపర్ణ జీనోన్ బహుళ అంతస్తుల సముదాయం ప్రక్కగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. స్థానికుల సమాచారం మేరకు పుప్పాలగూడ సర్వే నెంబర్ 363, 364, 365 లో దాదాపు 17 గుంటల బఫర్ జోన్ స్థలాన్ని స్వాధీనపరచుకోవలసి ఉండగా సర్వే నెంబర్ 362 పులిచెర్ల గడ్డ బఫర్ జోన్ కు అనుకూలంగా మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో త్రవ్వకాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగించవలసి ఉండగా బిల్డర్లకనుకూలంగా ప్రభుత్వ భూమిని వినియోగించడం సరియైన చర్య కాదని మండిపడ్డారు. ప్రభుత్వ రెవెన్యూ రికార్డులు ప్రకారం మూడు కోట్ల రూపాయల విలువ చేసే రెండు గుంటల ప్రభుత్వ భూమి పుప్పాలగూడ సర్వే నెంబర్ 315 లో ఎక్కడ ఉందో నిర్ధారించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని స్థానికులు తెలియజేశారు. అపర్ణ జినాన్ దగ్గర్నుంచి మణికొండ మర్రిచెట్టు వరకు బఫర్ జోన్ స్థలాన్ని నిర్ధారిస్తూ బుల్కాపూర్ నాలాను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణంలో మార్పుల కారణంగా వర్షాకాలంలో కుండపోత వర్షాలు కురుస్తున్న కారణంగా పాత మణికొండ పురపాలక సంఘ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు వరద ముంపుకు గురికాకుండా బుల్కాపూర్ నాలాను పరిరక్షించడం అత్యంత అవసరమని, అందుకు సంబంధిత అధికారులు సత్వరమే తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, బండమీది మల్లేష్, మహమ్మద్ ఆరీఫ్, సుమనళిని, యాలాల కిరణ్, రమణ మూర్తి, శ్రీధర్, ధర్మపురి సుమనళిని, దేవి ప్రియ, బిందు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE II ADJ-CUM- I ADDL MSJ-CUM-II SPL SESSIONS JUDGE- CUM-FAMILY COURT MEDCHAL MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA**
**G.W.O.P NO. 95 OF 2025**

Between;
Smt. CH SWAROOPA & Anr. ...Petitioners
A N D
All concerned ...Respondents
To,
All concerned, ...Respondents

Sir/ Madam,
Please take notice that the plaintiffs mentioned earlier, i.e., Smt. CH. Swaroopa has filed an OP under the GUARDIAN & WARDS ACT, 1890 for the declaration as the sole guardian of petitioner no. 2 (Smt. CH. Mithri). When the matter came up for consideration, the Hon'ble Court was pleased to direct the Plaintiffs to issue service of notice through Paper Publication to you and posted the matter for an appearance on **29-12-2025 at 10.30 A.M.** before the above Court either in person or through your Counsel. If none of the parties appear on the above date in the above court, the matter will be heard as per law.

**(BY ORDER OF THE COURT)**
**D. MADHAVA RAO,**
**G. VINAYA BHUSHAN,**
**D. RAGHAVENDRA RAO,**
**ASHISH MALATHKER,**
**T. SHIRISHA,**
Advocates,
**M/s DMR LAW CHAMBERS,**
# 41, Ishaq Colony, Wellington Road, Secunderabad - 500015.
Ph : +91 9705494531

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM ADDL. M.M. RAJENDRA NAGAR, R.R. DIST. AT : RAJENDRA NAGAR**
**O.S. NO. 665 OF 2025**


Between:
T. Mani and others ...Petitioner
AND
The Tehsider (Rajendranagar)
All concens. ...Respondent

The General public are here by informed that my client Smt. T. Mani W/o T. Venkat filed the above OS 665/2025 on file of the Principal Junior Civil Judge - com - Addl Metropolitan Megistrate At : Rajendranager, R.R. Dist. to seek the permission to sell the share of Mionr property and said case is posted on **30-12-2025** of any person or body who ever intrest to claim the Advocate duly instructed by you **30-12-2025 at 10.30 AM** to file your Objections if any, Otherwise the matter will be decided on merits.

**SCHEDULE OF PROPERTY**
All the House bearing Flat No. 508 IV Floor in LIG Block - II, Land admesuring 20.59 Sq.Yards or equivalent to 17.22 Sq. Mtrs., situated at Manikonda Jagir Village & G.P., Rajendranagar Mandal, R.R. Dist. Bounded by : North : Flat No. 507, South : Open to Sky, East : Open to Sky, West : Corridor.

**//BY ORDER OF THE COURT//**
**B. Kiran Kumar,**
**V. Shashi Kumar,**
Advocates,
Add: Janapriya Soudha Apartments, Chaithanyapuri, Hyderabad.
**Cell No.: 9177444742**


# శాంతా వసంతా ట్రస్టు సాహిత్య సంగీత పురస్కారాల ప్రదానం



**మన తెలంగాణ/గోషామహల్:** భాష, సాహిత్యం కళా సాంస్కృతిక రంగాలు జాతికి వన్నె తెచ్చి ఉత్త మ సమాజ నిర్మాణానికి దోహదం చేస్తాయని వక్త లు అన్నారు. పద్మ భూషణ్ డాక్టర్ కె ఐ వరప్రసాద్‌రెడ్డి నేతృత్వంలోని శాంతా వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో పురస్కారాల ప్రధానోత్సవం వేడుకలా జరిగింది. విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త ఆచార్య జేత వోలు రామ బ్రహ్మానికి డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారాన్ని, సుజనరంజని మహీధర సీతా రామ శర్మకు కోడూరు వెంకట రమణారెడ్డి సాహితీ సేవారత్న, వీణా విద్వాంసుడు వదలి ఫణి నారాయణకు వసంతా వరప్రసాద్ సంగీత రత్న పురస్కారాన్ని ప్రధానం చేశారు. లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువా, పూలమాల, పలు గ్రంథాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తాను భాష, సంగీత సాహిత్యాలకు గొప్ప అభిమానిని అని. ఆయా రంగాల విద్వాంసుల కృషిపై తనకున్న అవగాహనతో పురస్కారాలు అందజేస్తున్నానని తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరాగు తమ ప్రవచనాల్లో అభివర్ణించే ఉత్తమ వ్యక్తి లక్షణాలు డాక్టర్ వరప్రసాద్‌రెడ్డిలో ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ కొందరు మంచి పనులు చేయడానికి జన్మిస్తారని, డాక్టర్ ప్రసాద్‌రెడ్డి అలాంటి ఉత్తమ వ్యక్తుల్లో ఒక రని, వారి ఆధ్వర్యంలోని ట్రస్టు తెలుగు సంస్కృతికి గొడుగులా పని చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా అతిథుల డాక్టర్ వై శివరామ ప్రసాద్ రచిం చిన 'ఇదం శరీరం శ్రీ చక్రం' గ్రంథాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ చల్లగాలి వెంకట్ రాజు రాగయుక్తంగా ఆలపించిన తెలుగు పద్యాలు సభికులకు ఆకట్టు కున్నాయి. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య సభను నిర్వహించగా, డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి సతీమణి వసంత జ్యోతి ప్ర జ్వలన చేశారు. ట్రస్టు కార్యదర్శి తోడుపునూరి నవీన్ సమన్వయపర్చగా. ప్రముఖ అన్నమయ్య పరిశోధకుడు గంధం బసవ శంకరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.




# నూతన సర్పంచులను సన్మానించిన ఎనుముల తిరుపతిరెడ్డి



**మన తెలంగాణ/ కొడంగల్/ దౌల్తాబాద్:** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన నూతన సర్పంచులను కొడంగల్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి సన్మానించారు. ఆదివారం రోజు కొడంగల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో తిరుపతిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులను ఘణంగా సన్మానించారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికయిన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రభుత్వ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు వెంకట్‌రావ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగం వీరన్న నూతన సర్పంచులు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు, ఉపసర్పంచులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



**మన తెలంగాణ/ షాద్ నగర్:** గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని నూతన సర్పంచ ఉపసర్పంచులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచించారు. నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బిఆర్ఎస్ సర్పంచులు ఉపసర్పంచులను ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామాలను ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్ ఉందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయాన్ని సొంతం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత బి ఆర్ ఎస్ హయాంలో అందించిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న అనడానికి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన విజయమే అందుకు నిదర్శనం అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 65 మంది గెలవడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## మిత్రపక్షాలు బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి



**మన తెలంగాణ/ ఇబ్రహీంపట్నం :** మిత్ర పక్షాలు బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పోల్కంపల్లి , ముకునూర్ లో బిఆర్ఎస్ బలపర్చిన ఉదయ్ శ్రీ , పోల్కంపల్లిలో బిఆర్ఎస్ బలపర్చిన కొమ్మిడి జంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ బహిరగ సభ నిర్వహిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రానున్నెన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈకార్యాక్రమంలో బిజెపి , బిఆర్ఎస్ బలపర్చిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నైపుణ్యతను పెంపొందించుకోవాలి




**మన తెలంగాణ / ఘట్‌కేసర్ :** నేడు ఉపాధి రంగంలో ఉన్న పోటీని ఎదుర్కొని నిలదొక్కుకోవడానికి విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఒరాకిల్ సీనియర్ డెవలప్‌మెంట్ మేనేజర్ పూజితా చీతిరాల అన్నారు. పోచారం సర్కిల్ పరిధి వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో సిఎస్ఈ విభాగంలో టెక్ హ్యాక్ 4, జాతీయ స్థాయి హ్యాకథాన్ ముగింపు సందర్భంగా ప్రపంచంలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా షరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని సమస్యల పరిష్కారానికి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. పలు రంగాలలో విజేతలుగా నిలిచిన జెట్లకు ముఖ్య అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ వి. విజయ్ కుమార్, డాక్టర్ జి విష్ణు మూర్తి, డాక్టర్ సిద్ధార్థ ఘోష్, ఫ్యాకల్టీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, మెంటర్లు, విద్యార్థుల సమన్వయ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటేసి బయటకు వచ్చి కుప్పకూలిన వృద్ధుడు

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఆలూరులో ఘటన



ఫైల్

**మన తెలంగాణ/చేవెళ్ల :** పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసి బయటికి వచ్చిన ఓ వృద్ధుడు పోలింగ్ కేంద్రం వద్దనే కుప్పకూలిపోయాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు అనుబంధ గ్రామం వెంకన్న గూడలో సోలిపేట బుచ్చయ్య (70) నివసిస్తున్నాడు. ఆలూరు 14వ వార్డు నుంచి అతని కూతురు రాములమ్మ పోటీ చేస్తోంది. ఉదయం ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లిన సోలిపేట బుచ్చయ్య ఓటు వేసి బయటకు రాగానే అక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన గ్రామస్థులు, కుటుంబ సభ్యులు వెంటనే అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు అతడిని పరిశీలించగా అప్పటికే అతను మరణించినట్లు ధృవీకరించారు. ఓటు వేసేందుకు వచ్చి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## గుండెపోటుతో మృతి.. ఎన్నికల్లో గెలుపు



**మన తెలంగాణ/శంకర్‌పల్లి:** శంకర్ పల్లి మండలం మసానీ గూడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది.8 వ వార్డు సభ్యురాలిగా పోటీ చేసిన పల్లె లత (42) ఈ నెల 7 వ తేదిన గుండెపోటు తో మృతి చెందారు. ఆదివారం జరిగిన పోలింగ్ లో ప్రత్యర్థి పల్లె అనిత పై 30 ఓట్ల తేడాతో గెలుపు సాధించారు.7 వ తేదిన ఎన్నికల ప్రచారం లో ఉండగా ఆమెకు గుండె లో నొప్పి రావటంతో అస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.మృతి చెందిన అభ్యర్థి గెలుపొందటంతో కాగా ఈ స్థానానికి తిరిగి ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకయ్య తెలిపారు.

# సాఫీగా.. సజావుగా

## మలివిడత పంచాయతీ ఎన్నికలు

- ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నాం
- తప్పిదాలు, పొరపాట్లకు తావివ్వం
- జిల్లా ఎన్నికల అధికారి నారాయణ్‌రెడ్డి
- అధికారులతో కలసి పలు పోలింగ్ కేంద్రాల సందర్శన





**మన తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా :** రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఏడు మండలాల్లో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, ముడిమ్యాల, పొత్‌గల్, షాబాద్, సర్దార్ నగర్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ నారాయణ్‌రెడ్డి సందర్శించారు. అధికారులతో కలసి ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనాలు చేశారు. ఓటర్ జాబితా ప్రకారం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ఆయన సూచించారు. తప్పిదాలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని ఆయన ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. మద్యాహ్న ఒంటిగంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో క్యూలో ఉన్న ఓటర్లకు అవకాశమివ్వాలని ఆయన సూచించారు. ఒంటి గంట అనంతరం ఎట్టిపరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రంలో గేటులోనికి అనుమతించరాదని ఆయన అధికారులకు సూచించారు. మధ్యాహ్నం 2గం.లకు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముందుగా వార్డు సభ్యుల ఓట్లను లెక్కిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సర్పంచ్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. చేవేళ్ల ఆర్డీఓ చంద్రకళ, మొయినాబాద్ తహశీల్దార్ గౌతం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

**మన తెలంగాణ / చేవెళ్ల :** చేవెళ్ల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ను నిర్వహించారు. 2 గంటల నుంచి పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ను ఎన్నికల అధికారులు చేపట్టారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. 18 ఏళ్లు నిండిన యువత మొదటి సారి గా ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎన్నికల వేళ గొడవలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసులు పెట్రోలింగ్ ను చేపట్టారు. చేవెళ్ల మండలంలో 25 గ్రామ పంచాయతీలకు అధికారులు ఎన్నికలను నిర్వహించాల్సి ఉండగా చన్ వెల్లి, మిర్జ గూడ గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో అధికారులు 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. చేవెళ్ల మండలంలో మొత్తం 32 వేల 803 మంది ఓటర్లు ఉన్నారని అధికారులు తెలిపారు. 13 వేల 671 మంది పురుషులు, 13 వేల 592 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. కాగా 27 వేల 263 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు వెల్లడించారు. చేవెళ్ల మండలంలో పోలింగ్ 83.11 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల్లో ఆలస్యం కావడంతో ఆయా గ్రామాల్లో సర్పంచుల ఫలితాల వివరాలను అధికారులు ఆలస్యంగా తెలియజేశారు.



### గొల్లపల్లిలో ఓటు వేసిన ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదివారం తన కుమారులతో కలిసి గొల్లపల్లి పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ ఓటు హక్కును ఎంపి వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు.

### ముడిమ్యాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదివారం సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న తీరును, ఎన్నికలకు చేసిన చేసిన ఏర్పాట్లను తదితర విషయాలను అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం వంటి వివరాలను పోలీసు అధికారులు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కౌకుంట్లలో ఓటు వేసిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదివారం తన కుటుంబ సభ్యులతో కౌకుంట్లకు వెళ్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ ఓటు వేశారు.

## మూడో విడత పంచాయతీ ఎన్నికలకు ర్యాండమైజేషన్

140 పంచాయతీలు, 1202 వార్డులకు ఎన్నికలు

17 పంచాయతీలు, 138 వార్డులు ఏకగ్రీవం



**మన తెలంగాణ వికారాబాద్ జిల్లా బ్యూరో:** వికారాబాద్ జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. మూడవ విడత 5 మండలాలకు సంబంధించి 157 గ్రామా పంచాయతీలకు గాను 17 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా , మిగతా 140 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 1340 వార్డులు లకు, 138 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని, మిగిలిన 1202 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు 1470, ఓ.పీ.ఓ లు 1726 , టూ మెంబర్ టీం 988, త్రి మెంబర్ టీం 214, లను మొత్తం 1202 సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించామన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్, డీపీఓ జయసుధ, నోడల్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేవాలయాల నిజ అర్థాన్ని తెలిపే

## త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం




**మన తెలంగాణ/మేడ్చల్ :** త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి, లింగాపూర్, వీరారెడ్డిపల్లి, మైసిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత, ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు సిహెచ్.గిరి మాట్లాడుతూ, త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా దేవాలయముల నిజ అర్థము తెలియబడుతుంది అని ఏడు గోపురాలు, ఏడు ద్వారాలు, ధ్వజస్తంభము, గంట, ప్రదక్షిణలు మొదలగు వాటికి సంబంధించిన రహస్య జ్ఞానము తెలియబడుతుంది. అని శరీరము దేవాలయమైతే అందులో ఉన్న ఆత్మను దేవుడిగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానము అని తెలియజేశారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుందని ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక హైదరబాద్ కమిటీ సభ్యులు ఎన్.ఎస్.కుమార్, నరసింహాచారి, మధు, పవన్, ధన్వంతరి, సుధీర్, ప్రతాప్, రామకృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రదం, రఘువీర్, లక్ష్మి, చంద్రకళ, ప్రియ, భాను, అనురాధ, పద్మ, స్వప్న, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత పంచాయతీ ఎన్నికలు

- వికారాబాద్ జిల్లాలో 82.72 శాతం నమోదు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్



**మన తెలంగాణ వికారాబాద్ జిల్లా బ్యూరో:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ ల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా 2వ విడతలో జిల్లాలోని బంట్వారం, మోమిన్ పేట్, మార్పల్లి, వికారాబాద్, ధరూర్, కోట్ పల్లి, నవాబ్ పేట్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. ఈ విడతలో 1,0,3932 మంది పురుషులు, 1,05914 మంది మహిళలు, ఒకరు ఇతర ఓటర్లుగా మొత్తం 2,09,847 మంది ఓటర్లు ఉండగా, 1,73594 మంది ఓటర్లు వారి ఓటును వినియోగించుకున్నారు. వారిలో 86,968 మంది పురుషులు, 86,625 మంది మహిళలు, ఒకరు ఇతరుల చొప్పునా ఉన్నారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిషేధం

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**మన తెలంగాణ వికారాబాద్ జిల్లా బ్యూరో:** పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదివారం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామాలైన ఏక్‌మామిడి, అర్కతల, చిట్టిగిద్ద గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఫేస్–2 ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు, వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు, ఇతర వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (MCC) అమలులో ఉన్నంత కాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, నిబంధనలను అతిక్రమించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు, నాయకులు మరియు అభ్యర్థులు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పూజలు



**మన తెలంగాణ తాండూర్ టౌన్:** అయ్యప్ప స్వామి శరణు గోషతో వికారాబాద్ జిల్లా తాండూరులోని అయ్యప్ప స్వామి దేవాలయం మార్మోగింది. ఆదివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా కొనసాగింది.

ఆశీర్వదించి గెలిపిస్తే..

## మాడ్గుల రూపురేఖలు మారుస్తా

- సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి
- కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- మాడ్గుల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ముదేంటి రజితదేవయ్యగౌడ్






**మన తెలంగాణ/మాడ్గుల:** మండల కేంద్రం మాడ్గుల గ్రామ పంచాయితీకి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మాడ్గుల రూపు రేఖలు మారుస్తానని సర్పంచ్ అభ్యర్థి ముదేంటి రజిత దేవయ్యగౌడ్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వారి సతీమణి గీతమ్మ సహకారంతో పాటు కేంద్ర మాజీ మంత్రి దివంగత సూదిని జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యుల మద్దతుతో మాడ్గుల కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్‌గా బరిలో ఉన్నానని రజితదేవయ్యగౌడ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో పాటు అభ్యుదయ ఫౌండేషన్ ఛైర్మెన్ సూదిని పద్మారెడ్డి, వైస్ ఛైర్మెన్ సూదిని మనోహర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, మాజీ సర్పంచ్ సూదిని సూదిని కొండల్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధుల మద్దతుతో బరిలో ఉన్నానని రజితదేవయ్య గౌడ్ పేర్కొన్నారు. తనపట్ల అభిమానంతో కత్తెర గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే వారి సహకారంతో మాడ్గుల అభివృద్ధికి ఇతోధికంగా నిధులు మంజూరు చేయించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి మాడ్గులను రాష్ట్ర స్థాయిలో ఆదర్శ పంచాయితీగా నిలబెడతానని మాడ్గుల ప్రజలకు హామీ ఇచ్చారు. పార్టీ తరపున మాడ్గుల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను ముదేంటి రజితదేవయ్యగౌడ్‌కు కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాడ్గుల, పెద్దమాడ్గుల గ్రామస్థులను కోరారు.




## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

• ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



**మన తెలంగాణ/యాచారం:** కాంగ్రెస్‌తో పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపరచిన మాల్ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ మరి కొంత మంది స్థానిక పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించి అభి వృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే రంగారెడ్డి సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహ్మా,పార్టీ సీనియర్ నాయ కులు లిక్కి రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మయాదయ్య,వరికుప్పల తిరుమలేష్,మాస బాల్‌రాజు, గోపాల్,ఈశ్వర్,కృష్ణ తదితర పార్టీనాయకులు ఉన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

• తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్, కల్నల్ రమేష్ కుమార్



**మన తెలంగాణ/కీసర:** అహ్మద్ గూడలోని (కీసర) పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంచి చెడుపై, ధర్మం అధర్మంపై విజయం సాధించడమే అన్న భావాన్ని ప్రతిబింబించే 'సమయాంతర్' అనే ఇతివృత్తంతో ఈ వేడుకలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సుశీల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్, కల్నల్ రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే దేశభక్తిని పెంపొందించు కోవాలని అన్నారు. భారతదేశం గర్వపడేలా కృషి చేసిన మాజీ భారత రాష్ట్రపతి, భారత రత్న అబ్దుల్ కలాంను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విజయాలకు, ఉత్తమ జీవితానికి క్రమశిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.మోటివేషనల్ స్పీకర్, ఐపిఎస్ మెంటార్ ఆకెళ్ల రాఘవేంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తదితరులు మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ప్రశాంతంగా రెండో విడత పోలింగ్

• షాబాద్ మండలంలో 82.02 శాతం



**మన తెలంగాణ/షాబాద్ :** షాబాద్ మండలంలో రెండో విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ఓటింగ్ ప్రారంభమైంది. తెల్లవారుజామున ఓటింగ్ ప్రక్రియ కొంత మందకొండిగా సాగినా... 11 తర్వాత జోరుగా కొనసాగింది. పోలింగ్ కేంద్రాల ఎదుట ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. మధ్యాహం ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు ఓటింగ్ అవకాశం కల్పించారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా పోలిసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రశాంత వాతావరణంలో
# రెండో విడత ఎన్నికలు

• జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





**మన తెలంగాణ/షాబాద్ :** రంగారెడ్డి జిల్లా రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా 178 గ్రామ పంచయతీలను నోటిపై చేసిన్నట్లు తెలిపారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని, సర్దార్‌నగర్ పోలింగ్ కేంద్రన్ని, షాబాద్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అ పోలింగ్ కేంద్రాలలో ప్రజలు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకుంటున్నరో వారిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో రెండో విడతగా 178 గ్రామ పంచాయతీలల్లో అందులో 8 గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం కాగా 5 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ఏకగ్రీవం కావడం జరిగిందన్నారు.కాగా అందులో వార్డు సభ్యుల ఎన్నిక జరుగుతుందన్నారు. ప్రస్తుతం 170 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు. షాబాద్ మండలంలో ఉదయం 9 గంటల వరకు 23 శాతం ఓటింగ్ జరిగిన్నట్లు తెలిపారు. ఉదయం 11గంటల వరకు సుమారుగా 55శాతం అయిందన్నారు. మొదటి విడత ఎన్నికలగే 88.6శాతం పోలింగ్ జరిగిన్నట్లే జరుగుతుందన్నారు. ఈసారి కూడా 85శాతం కంటే ఎక్కువగా ఓటింగ్ నమోదైతుందనుకుంటున్నట్లు తెలిపారు. మధ్యాహం 1గంటల వరకు ఎవరైతే పోలింగ్ కేంద్రాల్లో ఉంటారో అందరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. మధ్యాహం 1గంటల నుండి 2గంటల వరకు భోజన సమయం ఉంటుందన్నారు. 2గంటల నుంచి అన్ని గ్రామ పంచాయతీలల్లో ఓటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. మొదటి వార్డు సభ్యుల కౌంటింగ్ జరుగుతుందన్నారు. తర్వాత సర్పంచ్ కౌంటింగ్ జరుగుతుందన్నారు. మొదటి విడతలో మొత్తం సాయంత్రం 6గంటల వరకే కౌంటింగ్ పూర్తి అయిందన్నారు. కాని కొన్ని గ్రామ పంచాయతీలలో 3వేల, 4వేల ఓట్లు ఉన్నా గ్రామ పంచాయతీలల్లో కొంత సమయం ఎక్కువగా అవుదన్నారు. ఇలా జరుగకుండా కౌంటింగ్‌కు ఎక్కువ టెబుల్స్ ఏర్పాటు చేసి త్వరాగా పూర్తి అయ్యే విధంగా చూస్తామన్నారు. షాబాద్ మండల కేంద్రంలో సుమారుగా 5వేల ఓట్లు ఉన్నాయన్నారు. ఇలాంటి గ్రామ పంచాయతీలకు కూడా త్వరాగా కౌంటింగ్ అయ్యే విధంగా ప్రణాళికాలు చేస్తామన్నారు. ప్రస్తుతం ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి మధుసుధన్‌రెడ్డి, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తహసీల్దార్ అన్వర్, ఎంపీడీఓ అపర్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలకు మహర్దశ

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ : సర్పంచ్, ఉప సర్పంచులకు సన్మానం




**మన తెలంగాణ షాద్నగర్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించిన సందర్భంగా మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీ తన ప్రభంజనాన్ని సృష్టించింది అన్నారు. అధికార పార్టీకి బీఆర్‌ఎస్ గట్టి పోటీని ఇచ్చిందన్నారు షాద్ నగర్ నియోజకవర్గంలో 153 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 65 స్థానాల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం సంతోషకరమన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయంతో నాయకుల్లో కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తలు తమదైన శైలిలో ప్రత్యర్థులను ఓడించేందుకు శ్రమించి ఉత్తమ ఫలితాలను సాధించారని అన్నారు. అధికార పార్టీకి బీఆర్‌ఎస్ గెలుపు గట్టిషాక్ ఇచ్చిందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం అంటే బీఆర్‌ఎస్ పార్టీ అనే రీతిలో ఫలితాలను సాధించి గులాబీ పార్టీ తిరుగులేని శక్తిగా నిలిచిందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, పల్లె ప్రగతి ద్వారా జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుని ప్రజలు బీఆర్‌ఎస్ వైపు నిలిచిందన్నారు. ఫరూఖ్ నగర్ మండలంలో 47 స్థానాలలో 18 మంది సర్పంచులుగా ఎన్నికై తమ సత్తాను చాటారు. కొందుర్గు మండలంలో 8, కొత్తూరు మండలంలో ముగ్గురు, నందిగామ మండలంలో 11 మంది, కేశంపేట మండలంలో 12 మంది, జిల్లేడు చౌదరిగూడ మండలంలో 13 మంది గులాబీ పార్టీ సర్పంచులుగా ఎన్నిక కావడం జరిగిందని, నియోజకవర్గంలో మొత్తంగా బీఆర్‌ఎస్ పార్టీకి 65 స్థానాలు వచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచ్, ఉప సర్పంచులకు సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రధాన ఎజెండగా ముందుకు సాగాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటిన బీఆర్‌ఎస్ సర్పంచులను ఉపసర్పంచులను అభినందించి శాలువాతో సన్మానించారు.


## తాండూర్ రైల్వేస్టేషన్లో
## గంజాయి కలకలం

జిల్లా ఎక్సైజ్ పోలీసుల వెల్లడి



**మన తెలంగాణ తాండూర్ టౌన్:** వికారాబాద్ జిల్లా తాండూర్ రైల్వే స్టేషన్లో ఆదివారం గంజాయి కలకలం రేపింది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలులో కొందరు గంజాయి రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు, వికారాబాద్, పరిగి, తాండూర్ ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. దాంట్లో భాగంగా తాండూర్ రైల్వే స్టేషన్లో ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రతి ప్రయాణికుడిని చుట్టుముట్టి వారి దగ్గర ఉన్న లగేజ్ చెక్ చేశారు. ఈ సమయంలో కోణార్క్ ట్రైన్ దిగి అటువైపు నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో, వారి దగ్గర ఉన్న బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేశాము. ఈ సందర్భంగా వారి బ్యాగులో రెండు గంజాయి ప్యాకెట్లు ఉండడం గుర్తించాము. ఒక్కో ప్యాకెట్ సుమారు 3 కిలోల వరకు ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా కొన్ని గంజాయి చాక్లెట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు వెల్లడించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


ఫైల్

**మన తెలంగాణ/కీసర:** కీసర ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలం జగన్ గూడకు చెందిన శ్యామ్(36), మజీద్ పూర్ లో వంటలు చేసి జీవనోపాధి పొందే విజయలక్ష్మి వద్ద సహాయకుడిగా పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం పనిలో భాగంగానగరంలోని అల్వాస్ గూడకు విజయలక్ష్మి తో పాటు శ్యామ్ వెళ్లాడు. ఆలస్యం కావడంతో శనివారం రాత్రి ఎల్.బి నగర్ లో విజయలక్ష్మి బంధువుల వద్ద ఉన్నారు. ఆదివారం బంధువుల కారులో తెల్లవారుజామున 4 గంటలకు అక్కడినుంచి బయలుదేరారు. మార్గ మధ్యలో శ్యామ్ ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో ఇంటికి వెళ్లాక వైద్యుడి దగ్గరకు వెళ్లామని విజయలక్ష్మి నచ్చచెప్పింది. ఇంతలో శ్యామ్ మృతి చెందగా ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 8 కీసర జంక్షన్ వద్ద మృతదేహాన్ని వదిలి వెళ్లిపోయారు. గుర్తు తెలియని మృతదేహం ఉందంటూ స్థానికులు ఇచ్చిన సమాచారతో పోలీసులు ఘటన స్థలానికి వెళ్లారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్



**మన తెలంగాణ / పటాన్ చెరు:** డివిజన్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. పటాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పటాన్ చేరు జిహెచ్ఎంసి పరిధిలోని పలు కాలనీలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి నిధులు 10 లక్షల అంచనా వ్యయంతో గొల్లబస్తీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్ తో కలిసి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సిసి రోడ్డు పనులను పూర్తి చేయాలని అలాగే నిర్మాణ దశలోనే డ్రైనేజీ మ్యాన్ హోల్ లను సక్రమంగా నిర్మించాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు అనంతరం శాంతినగర్ కాలనీలో డ్రైనేజీ జామ్ అవ్వడంవల్ల మురుగునీరు పొంగి రోడ్ల పైకి వస్తుందని స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తేవడంతో తక్షణమే స్పందించి హెచ్ ఎం డబ్ల్యు ఎస్, ఎస్ బి సూపర్వైజర్ గోవిందుతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

## ఖేడ్‌లో బొంగుండేశ్వరస్వామి నాల్గవ వార్షికోత్సవం

పాల్గొన్న రాష్ట్ర గొర్రెలు మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాపుమల్‌శెట్టియాదవ్



**మన తెలంగాణ / నారాయణఖేడ్ టౌన్:** ఖేడ్ మున్సిపాలిటీలోని కరస్‌గుత్తి రోడ్డులో మహాత్మాబొంగుడేశ్వర స్వామి నాల్గవ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాపుమల్‌శెట్టియాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొంగుండేశ్వర స్వామికి పూలదండ వేసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు మారుతియాదవ్, నరేష్‌యాదవ్, సంజీవ్‌కుమార్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, నర్సింలు, టీ చర్ సురేష్, నర్సింలు ఆర్ట్స్, సాయిబన్ని, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండల వ్యాప్తంగా 87.86 శాతం ఓటింగ్



**మన తెలంగాణ/చేగుంట:** రెండవ విడుత పంచాయితీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితలకు గాను 87.86 శాతం పోలింగ్ జరిగిందని దికారులు తెలిపారు. మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద వంద మీటర్ల వరకు ఎవరు లోపలికి రాకుండా కేవలం వటర్లు మాత్రమే రావడానికి వీలు కల్పించి బారీ కేట్లు ఎర్పాటు చేసారు.

## డబ్బులుంటేనే కాదు...మనశ్శాంతిగా ఉంటేనే సంతోషం

అభాగ్యుల సేవలో భగవత్ సేవ

క్రిస్మస్ జాతరలో పాల్గొన్న జగ్గారెడ్డి





**మన తెలంగాణ/సంగారెడ్డి బ్యూరో :** సంగారెడ్డిలోని సిఎస్ఐ చర్చిలో క్రీస్తు జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమయింది. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులుంటేనే సంతోషంగా ఉంటామని ఎవ్వరూ అనుకోవద్దు అని, మన శ్శాంతిగా ఉంటేనే సంతోషం అని, అది ఈ చర్చి ప్రాంగణంలో ఉన్నదని అన్నారు. అది మీకు తెలుసు కాబట్టే...మీరంతా ఇక్కడ ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. మీకు అండుబాటులో ఉన్నా...లేకున్నా...మీ పను లు పూర్తి చేస్తూనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. భగవంతుడు తనకు ఇచ్చిన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటానని అన్నారు. అందుకనే అభాగ్యులకు, పేదలకు తన వంతు సాయం చేస్తానని, అది భగవంతునికి చేసిన సేవగా తాను భావిస్తానని జగ్గారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరిని ఆయన పేరు పే రునా పలకరించారు. తనకు వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. క్రైస్తవ పెద్దలు ఈ సందర్భంగా జగ్గారెడ్డిని సత్కరించారు. సంగారెడ్డి, సదాశివపేట,జహీరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రతి ఏటా క్రిస్మస్ స మయంలో నెల రోజుల పాటు జాతరను వైభవంగా నిర్వహిస్తారు. ఏసుక్రీస్తును స్మ రిస్తూ యువతీ, యువకులు పాటలు పాడారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు జగ్గారెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి మలుపు

• మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

• అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

• నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



**మన తెలంగాణ/ మెదక్ జిల్లా ప్రతినిది:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండానే ప్రజలను మోసం చేసిందని నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. ఆదివారం కౌడిపల్లి, రాజిపేట్, వెంకటాపూర్ (ఆర్) తునికి, రాయిలాపూర్, ముట్రాజ్ పల్లి, లింగంపల్లి, కొట్టాలా, సదాశివ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామ గౌడ్, ప్రవీణ్, గణేష్ గౌడ్, వెంకట్ గౌడ్, మహేష్ గౌడ్, సాలె నవీన్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, సలీం, కోల శ్రీనివాస్ ఉన్నారు.

## జిల్లాలో రెండవ విడత పోలింగ్ ప్రశాంతం

మొత్తం 1,72,656 ఓట్లకుగాను 1,53,313 ఓట్లు పోల్

జిల్లా వ్యాప్తంగా రెండవ విడతలో

పోలింగ్ శాతం 88.80 నమోదు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి



**మన తెలంగాణ /మెదక్ జిల్లా ప్రతినిది:** జిల్లాలో రెండవ విడతలో బాగంగా చేగుంట, మనోహరాబాద్, మెదక్, నార్సింగి, నిజాంపేట్, రామాయంపేట, శంకరంపేట (ఆర్), తూప్రాన్ రూరల్ మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెకండ్ ఫేజ్ ఎన్నికల పోలింగ్ 88.80% శాతం నమోదు అయింది. ఆదివారం రెండో విడత పోలింగ్ జరిగింది. మొత్తం 149 స్థానాలకుగాను, 7 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 142 గ్రామపంచాయతీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ జరిగింది. 142 స్థానాలకు గాను 544 మంది బరిలో నిలిచారు. ఇట్టి గ్రామపంచాయతీలలో మొత్తం 1290 వార్డులకుగాను 254 ఏకగ్రీవం కాగా మనోహరాబాద్ మండలంలోని రెండు వార్డులకు నామినేషన్లు రానందున 1034 వార్డులకు 2952 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ రెండవ విడత ఎన్నికలకుగాను మొత్తం 1034 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.08 మండలాల్లో కలిపి మొత్తం 1,72,656 ఓట్లు ఉండగా, 1,53,313 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.80 %శాతం పోలింగ్ నమోదు అయిందని ఎన్నికల అదికారి వెల్లడించారు. మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..చేగుంట మండలంలో మొత్తం 32,197 ఓట్లకు గాను 28,287 ఓట్లు పోలవ్వగా 87.86 %శాతం నమోదు అయింది. మనోరాబాద్ మండలంలో మొత్తం 2 1,016 ఓట్లకుగాను 18,988 ఓట్లు పోలవ్వగా 90.35 %శాతం న మోదు అయింది.మెదక్ మండలంలో మొత్తం 21,056 ఓట్లకుగాను 19,295 ఓట్లు పోలవ్వగా 91.64%శాతం నమోదు అయింది.నార్సింగి మండలంలో మొత్తం 13,401 ఓట్లకుగాను 11,928 ఓట్లు పోలవ్వగా 89.01 %శాతం నమోదు అయింది.చిన్నశంకరంపేట (ఆర్) మండలంలో మొత్తం 29,888 ఓట్లకుగాను 26,803 ఓట్లు పోలవ్వగా 89.68 %శాతం నమోదు అయిందితూప్రాన్ మండల ంలో మొత్తం 14,982 ఓట్లకుగాను 13,181 ఓట్లు పోలవ్వగా 8 7.98% శాతం నమోదు అయింది. నిజాంపేట్ మండలంలో మొ త్తం 20,323 ఓట్లకుగాను 17,330 ఓట్లు పోలవ్వగా 85.27% శా తం నమోదు అయింది. రామాయంపేట మండలంలో మొతం 1 9,793 ఓట్లకు గాను 17,501 ఓట్లు పోలవ్వగా 88.42% శా తం న మోదు అయిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.




## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ హైమావతి



**మన తెలంగాణ సిద్దిపేట అర్బన్:** జిల్లాలో 10 మండలాల్లో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయా ఎంపిడిఓ లకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ,కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు వెబ్ కాస్టింగ్ ను మానిటర్ చెయ్యాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఈడిఎం ఆనంద్ తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



**మన తెలంగాణ/ మెదక్‌జిల్లా ప్రతినిది:** జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. రాజ్‌పల్లి, శంకరంపేట్‌–ఆర్, నార్సింగి, పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ కేంద్రాల్లో వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనంగా, కేంద్రాల సమీపంలో భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవేశ మార్గాలు, సిబ్బంది సమన్వయ అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ, ఓటర్లకు సురక్షిత, నిర్భయ, అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట సీఐ రాజా శేఖర్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసైలు సిబ్బంది ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి



**మన తెలంగాణ/నార్సింగి:** జిల్లా పరిధిలో రామాయంపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండో విడుత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నాడు కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం వద్ద మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి, కుమారుడు పునీత్ రెడ్డి, కోడలు దీపికా రెడ్డిలు కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీసులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఇళ్లల్లో బంధించి, కాంగ్రెస్ నాయకులు డబ్బు మద్యం పంపిణీ చేసే విధంగా సహకరించారని పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు.




## గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

• ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**మన తెలంగాణ/సదాశివపేట :** గ్రామాల అభివృద్ధికి తన సహకారం ఉంటుందని,ప్రతి ప్రజాప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. హరిదాస్‌పూర్, మారేపల్లి, తమ్ముల బాయ్ తండా,మాచిరెడ్డిపల్లి,చర్లగూడెం ,కలివేముల తదితర గ్రామాల్లో సర్పంచ్‌లుగా గెలిచిన వారు, వార్డు సభ్యులుగా గెలిచిన వారు ఎమ్మెల్యేను కలిశారు. వారిని ఆయన శాలువా కప్పి సత్కరించారు.అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ ప్రభుత్వం గొప్పలే తప్ప..గ్రామాలకు చేసిందేమి లేదని అన్నారు. కేసీఆర్ పాలన కోసం ప్రజలు తిరిగి ఎదురు చూస్తున్నారని ఆయనన్నారు. కంది మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి,సీనియర్ నేత మాణిక్ ప్రభు,మొగులయ్య తదిరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత పోలింగ్

• పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో రమాదేవి



**మన తెలంగాణ/మెదక్ జిల్లా ప్రతినిధి:** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓటు హక్కు వి నియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. మెదక్ మండలం పాతూరూ గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ కేంద్రం లోని ఏర్పాట్లను వసతులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంపు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వీల్ చైర్స్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆర్డిఓ తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్ఆర్ఐ



**మన తెలంగాణ/చేగుంట:** చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ పంచాయితీ ఎన్నికలో సింగపూర్ నుండి వచ్చి ఓటు వేసిన ఎన్ఆర్ఐ లు. ఆదివారం రోజున సింగపూర్ తెలంగాణ కల్చరల్ సొసైటీ ఉపాధ్యక్షులు బస్కి ప్రశాంత్‌రెడ్డి అయన సతీమణి అనితారెడ్డి లు కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు





**మన తెలంగాణ సిద్దిపేట రూరల్:** కార్మిక నాయకుడు బల్ రెడ్డి కొడుకు ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. మైనార్టీ యువనాయకులు అజ్జు తల్లి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.

## సొంత గ్రామంలో ఒటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

• కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కు వినియోగించుకున్న మాణిక్‌రావు



**మన తెలంగాణ/ఝరాసంగం:** జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మాణిక్‌రావు తన స్వంత గ్రామం ఝరాసంగంలో కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండవ విడత గ్రామ పంచాయతి ఎన్నికల్లో భాగంగా ఆదివారం నాడు జరిగిన రెండవ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికల్లో ఎమ్మెల్యే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కటుంబ సభ్యులతో కలసి వచ్చారు.వరుసలో వేచి ఉండి ఓటు హక్కును వినియోగించుకుని హుందాతనాన్ని చాటుకున్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ

చెదరగొట్టిన పోలీసులు



**మన తెలంగాణ/మనోహరాబాద్:** రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలు తీవ్ర ఉత్కంఠలో కొనసాగాయి. జిల్లాలోని మనోహరబాద్ మండల పరిదిలోని కోనాయపల్లి గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మధ్య ఘర్షణ నెలకొంది. పోలీంగ్ స్టేషన్ వద్ద ప్రచారం కొనసాగిస్తు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఇరు పార్టీల మధ్య వాగ్వివాదం కొనసాగి తీవ్ర రూపం దాల్చడంతో ఇరు వర్గాలు ఒకరు ఒకరిపి దాడి చేసుకున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రంగాకృష్ణ, ఎస్సై సుభాష్ గౌడ్, పోలీస్ సిబ్బంది వారిని చెదరగొట్టారు.

## బైక్ అదుపుతప్పి బిఆర్ఎస్ నేత దుర్మరణం



**మన తెలంగాణ/ గజ్వేల్ జోన్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ముట్రాజ్ పల్లి వద్ద ఆదివారం బైకు అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టడంతో బైకుపై వెళ్తున్న భాస్కర్ తీవ్ర గాయాలతో మృతి చెందాడు. సంఘటన స్థలం నుంచి భాస్కర్ ను హైదరాబాద్కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుడు భాస్కర్ కోముడిబండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు నిగా పనిచేస్తున్నాడు. భాస్కర్ ముహూర్తం దేహాన్ని సంఘటన స్థలం నుంచి గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భాస్కర్ సంఘటనపై పలువురు పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు భాస్కర్ కుటుంబ సభ్యులకు వారంతా తమ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటాపోటీ

**మన తెలంగాణ/ఝరాసంగం :** మండలంలో ఆదివారం గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రమయిన ఝరాసంగం,కుప్పానగర్,పోట్‌పల్లి, బర్దీపూర్, ఎల్గోయి,చీలెపల్లి,చీలెపల్లి తండా,వనంప ల్లి,సిద్దాపూర్, భోజ్యానాయక్ తండా,గుంతపల్లి, జీర్లపల్లి, చీల్‌మామిడి,ఏడాకుల పల్లి,నర్సాపూ ర్,చిల్కేపల్లి,గినియార్‌పల్లి,దేవరంపల్లి గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. కౌంటింగ్ కూడా ప్రశాంతంగా ముగిసింది.పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా రెండో విడత పంచాయతీ ఎన్నికలు

• చలిని లెక్కచేయకుండా ఓటర్ల బారులు
• 87.06 శాతం పోలింగ్ నమోదు
• మరో 229 గ్రామాల్లో పల్లె పోరు పూర్తి
• రాత్రి వరకు కొనసాగిన కౌంటింగ్

**మన తెలంగాణ/సంగారెడ్డి బ్యూరో :** రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. స్వల్ప ఘటనలు మినహా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. చలి తీవ్రంగా ఉన్నప్పటికీ ఉదయం ఏడు గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు దూర ప్రాంతాల నుంచి గ్రామాలకు తరలి వచ్చారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం కనిపించింది. 299578 ఓట్లకుగాను 260820 ఓట్లు పోల్ అయ్యాయి.87.06 శాతం ఓటింగ్ నమోదయింది.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గంలోని ఆరు మండలాలు,జహీరాబాద్ నియోజకవర్గంలోని 4 మండలాల్లో కూడా ఎన్నికలు ఈ విడతలో జరిగాయి.ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లాలోని 10 మండలాల్లోని 243 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, 14 గ్రామాల్లో సర్పంచ్‌లు ఏక గ్రీవంగా ఎన్నికవడంతో, 229 గ్రామ పంచాయితీల్లో ఎన్నికలు నిర్వహించా రు. అంతే కాకుండా,222 వార్డులు ఏకగ్రీవం కావడంతో 1941 వార్డులకు ఎన్నికలు జరిగాయి ..సర్పంచ్ పదవులకు 649 మంది పోటీ చేస్తుండగా,4526 మంది వార్డులకు పోటీ చేశారు .ఆంథోల్,చౌటకూర్,ఝరాసంగం,కోహీర్,మొగుడంపల్లి,మునిప ల్లి ,పుల్కల్,రాయికోడ్ , వట్‌ప ల్లి,జహీరాబాద్ మండలాలల్లో ఈ విడతలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగ్గా.... రెండు గంటల ను ంచి కౌంటింగ్ నిర్వహించారు.



జిల్లా కలెక్టర్ ప్రా వీణ్య చౌటకూరు, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. కౌంటింగ్ కూడా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారని వివరించారు. అదనపు ఎస్‌పి చంద్రశేఖర్ మాట్లాడుతూ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు.

# కన్నుల పండువగా కొమురవెల్లి మల్లన్న కల్యాణోత్సవం

• ప్రభుత్వం తరపున పటువస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ







**మన తెలంగాణ /కొమురవెల్లి :** కోరిన కోర్కెలు తీర్చే కోర మీసాల కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణ వేడుక ఆదివారం ఉదయం అత్యంత ఘనంగా జరిగింది. మల్లన్న శరణు శరణు అంటూ జయజయధ్వానాలతో ఆలయ కన్నుల పండువగా కొమురవెల్లి మల్లన్న కల్యాణోత్సవం జయజయ ధ్వానాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. కన్నుల పండువగా జరిగిన మల్లన్న కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు బారులుతీరారు. శివశక్తులు శివాలెత్తి పోయారు. ఒగ్గ పూజారులు ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలను మల్లన్న పెళ్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మల్లన్న కల్యాణోత్సవానికై స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను వెండి పల్లెంలో నెత్తిన పెట్టుకుని సంప్రదాయబద్ధంగా మేళ, తాళలతో వచ్చి సమర్పించారు. బృహన్మఠాధీశుడు సిద్ధగురు మణికంఠ శివాచార్యుల పర్యవేక్షణలో స్వామి వారి కల్యాణం జరిగింది.మూడు నెలల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు మల్లన్న కల్యాణంతో ప్రారంభమయ్యాయి. యేటా మార్గశిర మాసం చివరి ఆదివారం నాడు స్వామి వారి కల్యాణం జరగడం ఆనవాయితీగా వస్తున్నది. వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం కల్యాణ మహోత్సవం జరిగింది. వధువుల తరపున మహాదేవుని వంశస్థులు కన్యాదానం చేయగా వరుడి తరపున పడిగన్నగారి వంశస్థులు కన్యాదానం స్వీకరించారు. ఈ వేడుకల్లో మాజీమంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కొమురవెల్లి : కోరిన వారి కోర్కెలు తీర్చే కోరమీసాల కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణ వేడుక ఆదివారం తోట బావి ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది. మల్లన్న శరణు శరణు అంటూ జయజయధ్వానాలు ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. కన్నుల పండువగా జరిగిన మల్లన్న కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు బారులు తీరారు. శివసత్తులు శివాలెత్తగా, పోతురాజుల విన్యాసాలు, డమరుగా నాదాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం అర్చకుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. బలిజ మేడలమ్మ,గొల్ల కేతమ్మలను మల్లన్న మనువాడారు. పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మల్లన్నకల్యాణోత్సవానికి హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు వెండి పళ్లెంలో నెత్తిన పెట్టుకుని సాంప్రదాయ బద్ధంగా మేళ,తాళాలతో వచ్చి సమర్పించారు. పీఠాధిపతిపర్యవేక్షణలోమల్లన్నకళ్యాణం పీఠాధిపతి శ్రీ మహామండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్ధేశ్వరానంద గిరి స్వామీజీ పర్యవేక్షణలో వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం స్వామి వారి కల్యాణం జరిగింది.దిష్టి కుంభం బలిహరణ ఆదివారం తెల్లవారుజామున ఆలయంలోని అర్ధ మండపంలో దిష్టి కుంభం బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. మూడు నెలల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు మల్లన్న ప్రారంభమయ్యాయి. ప్రతి యేటా మార్గశిర మాసం చివరి ఆదివారం స్వామి వారి కల్యాణం జరగడం ఆనవాయితీగా వస్తున్నది. వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం కల్యాణ మహోత్సవం జరుగగా వధువుల తరపున మహాదేవుని వంశస్థులు మహాదేవుని మాలతి వినయ్ కుమార్ కన్యాదానం చేయగా,వరుడి తరపున పడిగన్నగారి వంశస్థులు పడిగన్నగారి బాలమణి మల్లేశం కన్యాదానం స్వీకరించారు.బలిజ మేడలాంబ, గొల్ల కేతమ్మసమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం చూసి భక్తులు తరించారు.పాల్గుణ మాసంఆదివారంతో జాతర బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**పటిష్ట బందోబస్తు..**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎం విజయ్ కుమార్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం, చేర్యాల సీఐ ఎల్ శ్రీను, కొమురవెల్లి ఎస్ ఐ తో పాటు సీఐలు, ఎస్ ఐ లు సుమారు 350 మంది పోలీసులు బందోబస్తు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నాగపూర్ రాజలింగం, ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ఏఈఓ బుద్ది శ్రీనివాస్ ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు మహాదేవుని వినయ్ భాస్కర్, పడిగన్న మల్లేశం, ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పది మండలాల్లో 88.36 శాతం పోలింగ్

• ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు
• పోలింగ్ కేంద్రాలను సందర్శించినకలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్









**మన తెలంగాణ / సిద్దిపేట ప్రతినిధి :** రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. డివిజన్ పరిధిలోని సిద్దిపేట అర్బన్ తో పాటు సిద్దిపేట రూరల్ , చిన్నకోడూరు, నంగునూరు,నారాయణరావు పేట, దుబ్బాక,మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపలి, తొగుట,బెజ్జంకి మండలాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓట్లు వేశారు. మొత్తం పది మండలాల పరిధిలో 182 గ్రామ పంచాయతీలు, 1644 వార్డులకు ఎన్నికలకు 10 గ్రామ పంచాయతీలు, 278 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన సర్పంచ్ పదవులకు 694, వార్డుల కు 3917 మంది పోటీ చేశారు. 10 మండలాల పరిధిలో మొత్తం 2,44,776 ఓటర్లు ఉండగా 2,16,294 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 88.36 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం పోలైన ఓట్ల లో పురుషులు 1,06,360, మహిళలు1,09,934 మంది ఓటు హక్కును వినియోగించుకోగా పురుషుల కంటే మహిళలే 3,574 మంది అధికంగా ఓట్లు వేయడం గమనార్హం. మిరుదొడ్డి మండలంలో అత్యధికంగా 90.16 శాతం, అత్యల్పంగా బెజ్జంకి మండలంలో 85.39 శాతం మేర పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన రెండు గంటల్లో 23.25 శాతం మేర పోలింగ్ జరుగగా 11 గంటల వరకు 58.43 శాతం , ఒంటి గంట వరకు 84.37 పోలింగ్ శాతం నమోదైంది. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ విజయకుమార్ లు పోలింగ్ జరుగుతున్న గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించారు. పోలింగ్ నేపథ్యంలో ప్రత్యేక పోలీసు బలగాలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాయి. అనేక చోట్ల ఉదయం 7 గంటల నుంచే ఓట్లు వేయడానికి ప్రజలు బారులు తీరడం కనిపించింది. చలి కారణంగా ఉదయం కొంచెం మందకొడిగా పోలింగ్ ప్రారంభమైనా తరువాత పుంజుకుంది. పలు గ్రామాల్లో బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ప్రత్యేక ఆటోల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించడం కనిపించింది. దుబ్బాక మండలం పోతారం గ్రామంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దంపతులు, మిరుదొడ్డి లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో పాటు కుటుంబ సభ్యులు , అక్బర్ పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ లో ఎంపీ రఘునందన్ రావు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెజ్జంకి మండలం చీలాపూర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న పవ్వడి అంజలి ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో గుండె పోటుకు గురవడంతో వెంటనే ఆమెను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్నికల సందర్భంగా శనివారం అర్ధరాత్రి అంజలి భర్త మల్లిఖార్జున్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకవెళ్లడం వల్ల ఆందోళనతో గుండె పోటుకు గురైందని కుటుంబీకులు తెలిపారు. మండల కేంద్రమైన బెజ్జంకి లో శతాధిక వృద్ధురాలు బొనగిరి లచ్చవ్వ కుటుంబ సభ్యుల సహకారంతో తన ఓటు హక్కును వినియోగించుకుంది. మిరుదొడ్డి మండలం కాసులాబాద్ లోని పోలింగ్ కేంద్రం సమీపంలో ప్రజలు గుమికూడగా వారిని పోలీసులు చెదరగొట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

# వాసవీ ఆలయానికి భక్తులు తరలిరావాలి

తోపాజీ అనంతకిషన్ పిలుపు



**మన తెలంగాణ/సంగారెడ్డి :** వాసవీ మహాసంస్థాన్ నిర్వహణపై, దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవడంపై ఆదివారం సమావేశం జరిగింది. ఛైర్మన్ తోపాజీ అనంతకిషన్ అధ్యక్షతన వైకుంఠపురం శ్రీ వాసవీ మహాసంస్థాన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో కృత్తికానక్షత్రంను పురస్కరించుకుని ప్రతి నెలా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని, అంతేకాకుండా వివిధ సందర్భాల్లో అనేక పూజలు జరుగుతున్నాయని అనంతకిషన్ తెలిపారు. అందువల్ల సంగారెడ్డితో పాటు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు తరలి రావాలని కోరారు. దేవాలయ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయనన్నారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలి వస్తున్నందున, స్థానికులు కూడా విశేష సంఖ్యలో హాజరు కావాలని అన్నారు. కుల దైవంను దర్శించుకుని తరించాలని సూచించారు. ప్రతి పూజా కార్యక్రమం శాస్త్రోక్తంగా జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తరలి రావడం ద్వారా ఆలయానికి మరింత శోభ తేవాలని అనంతకిషన్ పేర్కొన్నారు.ఏమైనా సూచనలు, సలహాలు ఉంటే,ప్రతి ఒక్కరూ తెలపాలని కోరారు. మ్యాడం రాధాకిషన్, ఇల్లింతల రాజు,జూలకంటి మల్లేశం,కొంపల్లి విద్యాసాగర్,పుల్లూరి ప్రకాష్, పాంపాటి కృష్ణమూర్తి, కె రాజయ్య,జూలకంటి బుచ్చిలింగం,ఆమేటి భాస్కర్,దారం ఆనంద్,పురం సంతోష్, బుస్సాశ్రీనివాస్, వనం నరేందర్,పాపిశెట్టి దేవేందర్, చంద్రశేఖర్, రాచర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట వార్ వన్ సైడే

• 91 స్థానాల్లో 78 స్థానాలు బిఆర్ఎస్ కైవసం
• హరీష్ రావుకు మద్దతుగా నిలిచిన గ్రామీణ ప్రాంత ప్రజలు
• బిఆర్ఎస్ కే జై కొట్టనున్న స్వతంత్ర అభ్యర్థులు

**మన తెలంగాణ / సిద్దిపేట ప్రతినిధి :** రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుపొంది చరిత్రను సృష్టించారు. మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు ఎవరు పోటీలేరని గ్రామీణ ప్రాంత ప్రజలు ఓట్ల రూపంలో నిరూపించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు, నంగునూరు, నారాయణరావుపేట మండలాల్లో సర్పంచ్ కు 91 స్థానాలు ఉండగా ఇందులో 78 స్థానాల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలువగా కాంగ్రెస్ 5 స్థానాల్లో, బిజెపి 2, ఇండిపెండెంట్ అభ్యర్థులు 6 స్థానాల్లో గెలుపొందారు. స్వతంత్రంగా గెలుపొందిన అభ్యర్థులు సైతం బిఆర్ఎస్‌కే జై కొట్టనున్నట్లు సమాచారం. నూతనంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు నూతన సర్పంచ్ అభ్యర్థులను అభినందించారు.

**ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలి : హరీష్ రావు**

ఎన్నికల్లో గెలవడం ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నూతనంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు సూచించారు. పదవి కా లంలో ఉన్నంతకాలం ప్రజలకు చేసిన సేవలే శాశ్వతంగా గురుండి పోతాయన్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అ త్యధిక స్థానాలు గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

## లక్షల మందికి తలంబ్రాలు అందించడం అభినందనీయం

• రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం
• శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకం, తలంబ్రాలు అందుకున్న ఎమ్మెల్సీ

**మన తెలంగాణ/ గజ్వేల్ :** గ్రామ, గ్రామాన రామభక్తిని మేల్కొల్పుతు ప్రతి భక్తునిచే రామ నామాన్ని లిఖియపజేపిస్తు నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న అపర రామభక్తుడు రామకోటి రామరాజు సేవలు అమోఘం అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి కొనియాడారు. ఆదివారం రోజు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఎమ్మెల్సీ యాదవరెడ్డికి భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకం, ముత్యాల తలంబ్రాలు వాటి పవిత్రత తెలియజేసి అందజేశారు. భద్రాచలం సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత ఎమ్మెల్సీ దంపతులదే అని అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రామకోటి రామరాజు చేతుల మీదుగా భద్రాచల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అన్నారు. భద్రాచల కళ్యాణానికి గ్రామ, గ్రామాన తిరిగి గోటి తలంబ్రాలు లక్షల మంది భక్తులతో ఒలిపించి మళ్ళీ తిరిగి వారికీ ముత్యాల తలంబ్రాలు ఉచితంగా అందించజేయడం రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం అని కోనియాడారు.

## పోలింగ్ కేంద్రం వద్ద బిజెపి, కాంగ్రెస్ బాహాబాహీ

**నిజామాబాద్ జిల్లా ధర్మారంలో రణరంగం**

**ఇరు వర్గాలను చెదరగొట్టిన పోలీసులు**

**మన తెలంగాణ**/నిజామాబాద్ క్రైం : నిజామాబాద్ జిల్లా, ధర్మారం గ్రామంలో ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్ సందర్భంగా పోలింగ్ బూత్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సర్పంచ్ ఎన్నికల ప్రచారం సందర్భంగా చెలరేగిన వర్గవిభేదాలు చిలికిచిలికి గాలివానగా మారి, బిజెపి, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణకు దారితీశాయి. పోలింగ్ కేంద్రం రణరంగంగా మారడంతో పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ సంఘటనకు దారితీసిన వివరాల్లోకి వెళ్తే.. ధర్మారం పోలింగ్ బూత్ పరిధిలో సర్పంచ్ అభ్యర్థి సాయిబాబా ప్రచారం చేస్తున్నారని ప్రత్యర్థి వర్గం తీవ్రంగా ఆరోపించింది. ఏకంగా పోలింగ్ కేంద్రంలోని 'రిగ్గింగ్'కు పాల్పడుతున్నారని అవతలివర్గం నేతలు మండిపడ్డారు. దీంతో సాయిబాబా అభ్యర్థిత్వంపై ప్రత్యర్థి వర్గం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగింది. పరిస్థితి అదుపు తప్పుతుండగానే, మరో అభ్యర్థి వాసు వర్గానికి చెందిన కార్యకర్తలు ఏకంగా పోలింగ్ సెంటర్‌లోకి దూసుకొచ్చారు. ఇది కాస్తా, బిజెపి, కాంగ్రెస్ వర్గాల ఘర్షణకు దారితీసింది. వర్గాల ఘర్షణతో పోలింగ్ ప్రక్రియకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు రంగంలోకి దిగిన పోలీసులు ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ... గ్రామస్థులు, ముఖ్యంగా ప్రత్యర్థి వర్గానికి చెందిన వారు పోలీసుల తీరును నిరసిస్తూ పోలింగ్ కేంద్రం ఎదుట బైఠాయించి ధర్నాకు దిగారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితి చేయిదాటిపోతుండటంతో అదనపు బలగాలను రప్పించారు. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి, ఉద్రిక్తతను నియంత్రించేందుకు లాఠీలకు పని చెప్పారు. ఈ ఘర్షణ పోలింగ్ పవిత్రతపై నీలినీడలు కమ్మింది.

## భార్యను హత్య చేసి, బైక్‌పై శవాన్ని పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చిన భర్త

**బాపట్ల జిల్లాలో అమానుషం**

**మన తెలంగాణ**/హైదరాబాద్ : ఎపిలోని బాపట్ల జిల్లాలో అమానుష ఘటన చోటు చేసుకుంది. భార్యను గొంతు నులిమి హత్య చేసిన భర్త ఆమె మృతదేహాన్ని బైక్‌పై తీసుకొచ్చి నేరుగా పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. సంతమాగులూరు మండలంలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరుకు చెందిన వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం మాచవరానికి చెందిన మహాలక్ష్మి (28) కొన్నేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, గత కొంత కాలంగా వీరి మధ్య విభేదాలు తలెత్తడంతో మహాలక్ష్మి భర్త నుంచి విడిపోయి పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం వెంకటేశ్వర్లు మాచవరం వెళ్లి మహాలక్ష్మిని కలిశాడు. ఆమెకు సంబంధించిన బంగారం తిరిగి ఇచ్చేస్తానని నమ్మించి గ్రామ శివారు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య మళ్లీ వాగ్వాదం జరగడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన వెంకటేశ్వర్లు ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం మహాలక్ష్మి మృత దేహాన్ని తన బైక్‌పైనే ఉంచి సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి లొంగిపోయాడు. ఈ ఘటనతో విస్మయానికి లోనైన పోలీసులు వెంటనే మృత దేహాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మహాలక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం రొంపిచర్ల పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విమానంలో వెల్లివిరిసిన మానవత


**తోటి ప్రయాణికురాలిని కాపాడిన డాక్టర్, మాజీ ఎమ్మెల్యే**



**బెంగళూరు** : విమానంలో సహ ప్రయాణికురాలి ప్రాణాలను రక్షించారు ఓ లేడీ డాక్టర్, కర్నాటకకు చెందిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అంజలి నింబల్కర్. గోవా నుంచి న్యూ ఢిల్లీకి ఆదివారం విమానం బయలుదేరింది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓటు చోరీ ర్యాలీలో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలలో కాంగ్రెస్ పర్యవేక్షక బాధ్యతలలో ఉన్న అంజలి కూడా ఇందులో ఉన్నారు. ఆమె వృత్తి డాక్టరు. కాగా విమానం మధ్యలో ఉన్నప్పుడు అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన సహ ప్రయాణికురాలు జెన్నీ వణుకుతూ, నాడి కొట్టుకుపోవడం ఆగిపోతూ విలవిలలాడింది. దీనిని గుర్తించిన ఈ డాక్టర్ వెంటనే ఆమెకు ప్రాథమికమైన సిపిఆర్ చికిత్స జరిపారు. ఢిల్లీ వరకూ ఆమె తోడుగా పక్కనే ఉన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్యం పర్యవేక్షించారు ఈ క్రమంలో జెన్నీ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడింది. ఢిల్లీలో ఆ తరువాత ఆసుపత్రికి చికిత్సకు తరలించారు. ఓ డాక్టర్‌గా ఆమె సేవలు ఎనలేనివని, ఇవి పార్టీకి పదవులకు సంబంధం లేని హద్దులు లేని మానవతకు నిదర్శనం అని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ డాక్టరును అభినందించారు.

## తల్లడిల్లుతూనే ఢిల్లీ.. కన్పించనిదారులు

**దట్టమైన కాలుష్య పొగమంచుతో ఉక్కిరిబిక్కిరి**



**న్యూఢిల్లీ** : దేశ రాజధాని ఢిల్లీ, చుట్టుపక్కల కేంద్ర పాలిత ప్రాంతాలలో వాయు కాలుష్య తీవ్రత పెరిగింది. ఎక్యూఐ ఇప్పుడు అత్యంత ప్రమాదకర వాయువుల సాంద్రతతో ముప్పు వాటిల్లేలా మారింది. నిపుణుల హెచ్చరికలతో వాయు నాణ్యత దిగజారడంతో జాతీయ రాజధాని ఢిల్లీ, ఇతర ప్రాంతాలలో స్కూళ్లను ఆన్‌లైన్ పద్ధతిలో లేదా హైబ్రిడ్ విధానాలలో తక్కువ సమయం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఢిల్లీ అంతటా దట్టమైన పొగమంచు కమ్ముకుంది. రాత్రి అంతా జనం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నారు. గ్రాప్ పరిధిలో ఇప్పుడు ఐదవ దశలో చర్యలకు ఆదేశించారు. ప్రత్యేకించి పిల్లలు వృద్ధులకు శ్వాస కోశ సంబంధిత సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. ఢిల్లీ ఇప్పుడు వాయుపరమైన ఘోర విపత్తు దశకు చేరింది. ఈ సీజన్‌లో ఎప్పుడూ లేని స్థాయిలో ఎక్యూ దాదాపు 500 పాయింట్లకు చేరింది. పలు ప్రాంతాలలో తీవ్రస్థాయి కాలుష్యం జీవన్మరణ సమస్యకు దారితీసింది. ఎక్యూఐ ఒక్కరోజు క్రితం వరకూ 431 స్థాయిలో ఉండగా ఆదివారం ఇది సగటున 461కి చేరింది. ఈ విషయాన్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తమ అధికారిక ప్రకటనలో తెలిపింది. దట్టమైన పొగమంచు తెరలతో పలు ప్రాంతాలలో వీక్షణ సామర్థ్యం సన్నగిల్లింది. దీనితో ప్రధాన రహదారులలో ట్రాఫిక్ పరిస్థితి గందరగోళానికి దారితీసింది. విమానాశ్రయాల వద్దకు రాకపోకలు మందగించాయి. అయితే ఇప్పటివరకైతే విమానాల రాకపోకలపై ఎటువంటి ప్రభావం పడలేదు. కానీ కొందరు సకాలంలో ఎయిర్‌పోర్టులకు చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది.

# యూదుల పండుగపై పేలిన తూటా

- ఆస్ట్రేలియాలోని బోండి బీచ్ లో కాల్పుల కలకలం, 12 మంది మృతి
- 50 రౌండ్లు కాల్చిన దుండగులు, పోలీసుల సహా 13 మందికి గాయాలు, ఆస్ట్రేలియా ప్రధాని దిగ్భ్రాంతి , భారత ప్రధాని మోదీ సంతాపం
- ఒక దుండగుడిని నవీద్ అక్రమ్‌గా గుర్తింపు ,అదుపులో మరో ఇద్దరు
- కాల్పులకు తెగపడుతున్న ఒక దుండగుడిని ధైర్యంగా పట్టుకున్న నిరాయుధుడు



**సిడ్నీ(ఆస్ట్రేలియా)** : సిడ్నీలోని బోండి బీచ్ లో ఇద్దరు ముష్కరులు సామూహిక కాల్పులకు పాల్పడడంతో ఆదివారం నాడు 12 మంది మరణించారు. యూదుల మతపరమైన కార్యక్రమం సందర్భంగా వందలాది మంది సమావేశమైనప్పుడు ఈ దారుణం జరిగింది.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఆస్ట్రేలియా సమయం 747 గంటల ప్రాంతంలో(భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 23 గంటల ప్రాంతంలో) ఇద్దరు దుండగులు దాదాపు 50 రౌండ్ల కాల్పులు జరిపారు. ప్రతీకార కాల్పులలో దుండగులలో ఒకరు మరణించగా, మరొక దుండగుడు, పలువురు పోలీసులతో సహా 13 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ ఇది టెర్రరిస్ట్ దాడిగా ప్రకటించారు. కాల్పులకు తెగపడిన దుండగులలో ఒకడిని నవీద్ అక్రమ్ గా గుర్తించారు. సిడ్నీలోని బోనీరింగ్ లో ఉన్న నవీద్ అక్రమ్ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. బీచ్ లోనే మరో ఇద్దరు సాయుధులను అరెస్ట్ చేశారు. బోండి బీచ్ లో జరిగిన దుర్ఘటన దిగ్భ్రాంతిని, తీవ్ర ఆవేదన కలిగించిందని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ అన్నారు. గాయపడినవారిని కాపాడేందుకు పోలీసులు ఎమర్జెన్సీ రక్షణ బృందాలు హుటాహుటిన స్పందిస్తున్నట్లు తెలిపారు. తాను కమిషనర్, న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్‌తో మాట్లాడినట్లు ఆస్ట్రేలియా ప్రధాని తెలిపారు. అలాగే పోలీసులతో కలిసి పని చేస్తున్నామని, స్పష్టమైన వివరాలు అందగానే తెలుపుతామని ఆయన అన్నారు. పోలీసులతో సహకరిస్తూ, తెలిసిన సమాచారం అందజేయాలని స్థానిక ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాల్పులు జరిపిన దుండగులలో ఒకడి తో సహా 10మంది చనిపోయారు, మరో దుండగుడు కాల్పులలో గాయపడ్డాడు. అతడి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. యూదుల 8 రోజుల పండుగ హనుక్కా మొదటి రాత్రి ఈ కాల్పులు జరిగాయి. యూదుల పండుగ ప్రారంభానికి గుర్తుగా సముద్రతీరంలో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు బీచ్ లో వీరంతా గుమికూడారు.ఆ సమయంలో నల్లదుస్తులు ధరించిన ఇద్దరు దుండగులు ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం సాయంత్రం 630 గంటల సమయంలో ఈ కాల్పులు జరిపినట్లు సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ తెలిపింది. ముష్కరులు విచక్షణా రహితంగా పిల్లలు, పెద్దలతో సహా అందరిపై కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రతిపక్ష నాయకురాలు మ స్సాన్ లే ఈ దారుణ దాడిని ఖండించారు. బీచ్ లో కాల్పుల ఘటనకు అల్బనీస్ అడ్మినిస్ట్రేషన్ ను ఆస్ట్రేలియా యూదు సంఘం తీవ్రంగా విమర్శించింది.

**టెర్రరిజాన్ని భారత్ సహించాదు: ప్రధాని**

సిడ్నీ బోండి బీచ్ లో యూదుల పండుగసందర్భంగా జరిగిన టెర్రరిస్ట్ దాడిని భారత ప్రధాని నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు. భారతదేశం టెర్రరిజాన్ని ఏమాత్రం సహించబోదని ఆయన స్పష్టంచేశారు. ఈ దాడి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ టెర్రరిస్ట్ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు భారత ప్రజల తరుపున సంతాపం తెలిపారు. ఈ దురదృష్టకరమైన సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు భారతదేశం సంఘీభావం గా నిలుస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మనీ ఛాన్స్ లర్ ఫ్రిడిచ్ మెర్జ్ , ఫిన్లాండ్ ప్రెసిడెంట్ అలగ్జాండర్ స్టబ్, నెదర్లాండ్స్ ప్రధాని డిక్ స్కూఫ్ కూడా సిడ్నీలో కాల్పుల ఘటనను ఖండించారు. దిగ్భ్రమ వ్యక్తం చేశారు.

### రియాల్ హీరో



సిడ్నీ లోని బోండి బీచ్ లో కాల్పుల కలకలం జరుగుతున్న సమయంలో ఓ నిరాయుధుడైన యువకుడు చెట్టు వెనుక దాగిన దుండగులలో ఒకడిని పట్టుకుని అతడిని నెట్టివేశాడు. అతడి పైకి రైఫిల్ ను గురిపెట్టాడు. ఆ యువకుడి సాహసం కెమెరాలో రికార్డయింది. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. కార్ల వెనుక ఉన్న యువకుడు కాల్పులకు తెగపడుతున్న దుండగుడి వైపు పరిగెత్తి, అతడి మెడను పట్టుకుని, అతడి తుపాకీని గుంజుకున్నాడు. అదే తుపాకీతో ఆ యువకుడు దుండగుడిపై గురి పెట్టగా ఆ వ్యక్తి నేలపై పడిపోయాడు. ఇది అంతా 15 సెకన్ల వీడియోలో రికార్డు అయింది. ఆ దుండగుడితో సహా ఇద్దరు ప్రస్తుతం బోండి బీచ్ పోలీసుల కస్టడీలో ఉన్నారు.

## డిప్యూటేషన్లలో ఎస్‌సి, ఎస్‌టిలకు పెద్ద పీట

**రాష్ట్రాలకు కీలకమైన కేంద్ర సమాచారం**

**న్యూఢిల్లీ:** కేంద్ర డిప్యూటేషన్లలో రాష్ట్రాలు మహిళలు, ఎస్‌సి , ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్ర పర్సనల్ మంత్రిత్వశాఖ సమాచారం పంపించింది. సెంట్రల్ డిప్యూటేషన్ పరిధిలోని కీలక పదవుల నియామకాలలో మహిళా అధికారులకు అందులోనూ ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రమోషన్ల పేరిట ఇతర కారణాలతో వారిని కనీసం రెండేళ్ల పాటు వారి వారి స్థానాల నుంచి కదిలించరాదని కూడా కేంద్రం స్పష్టం చేసింది. పైగా స్థాన చలనం లేని విధంగా ఉండే అభ్యర్థులనే కీలక పోస్టులలో భర్తీ చేయాల్సి ఉంటుంది. సెంట్రల్ స్టాఫింగ్ స్కీం (సిఎస్ఎస్) , చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్స్ , కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిధిలోకి ఈ అధికారులను పోస్టు చేయాల్సి ఉంటుంది. సెంట్రల్ డిప్యూటేషన్ సంబంధిత సమాచారం ఈ నెల పదవ తేదీన వెలువరించారు. సమర్థులైన అధికారుల పేర్లను, మహిళలు, ఎస్‌సి ఎస్‌టి వర్గాలకు చెందిన వారిని రాష్ట్రాలు సిఫార్సు చేయడం వల్ల పరిపాలనా వ్యవహారాలకు సౌలభ్యంగా ఉంటుంది. పైగా రాష్ట్రాల దృక్పథాన్ని జాతీయ అంశాలలో తగు విధంగా మిళితం చేసేందుకు వీలేర్పడుతుం దని తెలిపారు. ప్రత్యేకించి ఐఎఎస్ కేడర్‌కు చెందిన వారి నియామకాల సిఫార్సులలో తమ సూచనలను పట్టించుకోవాలని స్పష్టం చేశారు.

## దక్షిణాఫ్రికాలో భారతీయుడి దుర్మరణం

- ఆలయం కుప్పకూలి నలుగురు మృతి

**జొహెన్నెస్‌బర్గ్** : దక్షిణాఫ్రికాలో నిర్మాణంలో ఉన్న ఓ హిందూ దేవాలయం కుప్పకూలిన ఘటనలో మొత్తం నలుగురు మృతి చెందారు వీరిలో ఒకరు 52 సంవత్సరాల భారతీయ సంతతి వ్యక్తి విక్కి జైరాజ్ పాండే కూడా ఉండటంతో స్థానిక భారతీయులలో విషాదం నెలకొంది. క్వజూలూ నాటల్ ప్రాంతంలో నాలుగు అంతస్తుల నూతన అహోబిలం సంరక్షక దేవాలయం నిర్మాణంలో ఉంది, ఇది ఎతైన శిఖరంపై ఇరుకుదారిలో నెలకొని ఉంది. దీని విస్తరణ పనులలో భాగంగా భవనంలోని ఓ భాగాన్ని తొలిగిస్తూ ఉండగా కూలీలు , అక్కడున్న మరికొందరు శిథిలాల కింద కూరుకుపోయారు.ఇప్పటికి నాలుగు మృతదేహాలను వెలికితీశారు. వాటిని గుర్తించారు. మృతులలో ఒకరైన విక్కీ జైరాజ్ ఆలయ ధర్మకర్తల మండలి కార్యనిర్వాహక సభ్యుడు. పైగా నిర్మాణ పనుల నిర్వాహణ బాధ్యతలతో ఉన్నారని స్థానిక మీడియా తెలిపింది. భారతీయ వ్యక్తి జైరాజ్ నాలుగు సంవత్సరాలుగా ఇక్కడి దర్బన్ ప్రాంతంలోని నిర్మాణ పనుల్లో అంకితభావంతో పాటుపడుతూ వస్తున్నారు.

## టీకాలకు గుండెపోట్లకు లింక్ లేదు

**ఎయిమ్స్ నిర్ధారణ, వ్యాక్సిన్లకు క్లీన్‌చిట్**

**న్యూఢిల్లీ** : కోవిడ్ టీకాలకు , యువత ఆకస్మిక గుండెపోటు మరణాలకు శాస్త్రీయపరమైన సంబంధం లేదని ఎయిమ్స్ అధ్యయనంలో వెల్లడైంది. ఇటీవలి కాలంలో యువత ఎక్కువ మంది చనిపోవడంతో దేశ వ్యాప్తంగా వైద్య ఆరోగ్య విధానాల్లో మార్పిడికి వాదన తలెత్తింది. కరోనా వ్యాక్సిన్ యువతలో వికటించిందని దీని వల్లనే ఎక్కువగా గుండెపోట్లు వస్తున్నాయనే వాదన సరి కాదని ఎయిమ్స్ అధ్యయనంలో తేల్చారు. పలు రకాల ఆటాప్సీ అధ్యయన క్రమంలో ఎయిమ్స్ ఈ విషయం నిర్ధారించిందని అధికారులు తెలిపారు.

## బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు

- ఇద్దరు మృతి, 8 మందికి గాయాలు
- కాల్పులు జరిపిన దుండగుడి కోసం గాలిస్తున్న పోలీసులు



**ప్రావిడెన్స్ (అమెరికా):** బ్రౌన్ విశ్వవిద్యాలయంలోని ఐవి లీగ్ క్యాంపస్ లో శనివారం నాడు ఒక అగంతకుడు జరిపిన కాల్పులలో ఇద్దరు మరణించగా, 9 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఫైనల్ పరీక్షల కోసం విద్యార్థులు హడావుడి పడుతున్న సమయంలో నల్లదుస్తులు ధరించిన షూటర్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. పోలీసులు అనుమానితుడికోసం వెతుకుతున్నారు. కాల్పుల సంఘటనపై యూనివర్సిటీ ప్రెసిడెంట్ క్రిస్టినా పాక్సన్ మాట్లాడుతూ కాల్పులలో పది మంది విద్యార్థులు తుపాకీ తూటాలవల్ల గాయపడినట్లు తనకు చెప్పారని, వారిలో ఇద్దరు మరణించారని పేర్కొన్నారు. కాగా, తూటాల వల్ల గాయపడిన మరో బాధితుడు విద్యార్థియా కాదా అన్నది నిర్ధారించాల్సి ఉందన్నారు. శనివారం మధ్యాహ్నం కాల్పుల ఘటన తర్వాత, అనుమానితుడి కోసం పోలీసులు యూనివర్సిటీలోని చరిత్రాత్మక భవనాలతో పాటు, కాంపస్ మొత్తం గాలించారు. ఇంజినీరింగ్ భవనం వద్ద కాల్పులు జరిగాయి, కాల్పులు జరిపిన వెంటనే నల్లదుస్తులలో ఉన్న ఆ అగంతకుడు పరారయ్యాడు. అతడికి 30 ఏళ్లు ఉండవచ్చునని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కెమెరాలలో ఆ యువకుడు పరారవుతున్నట్లు కన్పించినా, ముఖం గుర్తుపట్టేందుకు వీలుగా రికార్డు కాలేదని, కానీ అతడు పురుషుడేనని ప్రావిడెన్స్ పోలీసు డిప్యూటీ చీఫ్ తిమోతి ఓహారా తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తి హ్యాండ్ గన్ ఉపయోగించాడు. ఇంజనీరింగ్ భవనం మొదటి అంతస్తులోని తరగతి గదిలో కాల్పులు జరిగాయి. ఫైనల్ పరీక్షలకు వెళ్లే తరగతి గదులకు బ్యాడ్జ్ యాక్సెస్ తప్పనిసరి. ఆ దుండగుడు ఎలా భవనంలో ప్రవేశించాడో తెలియలేదని ప్రావిడెన్స్ మేయర్ తెలిపారు.అమెరికా లోని రోడ్ ఐలాండ్ లో అత్యంత కఠినమైన తుపాకీ చట్టాలు అమలులో ఉన్నాయి.గత వేసవిలో చట్టసభ అస్సాల్ట్ వెపన్ నిషేధ చట్టాన్ని ఆమోదించింది. వచ్చే జూలై నుంచి ఈ చట్టం అమలులోకి వస్తుంది. అప్పటి నుంచి అస్సాల్ట్ తుపాకుల తయారీ, అమ్మకాల నిషేధం అమలులోకి వస్తుంది. అయితే, ఇప్పటికే అమ్ముడైన ఆయుధాల స్వాధీనానికి వర్తించదు.

## దావోస్‌కు నలుగురు సిఎంలు

**19-23 వరకు ప్రపంచ ఆర్థిక సదస్సు**

**హాజరుకానున్న ప్రపంచ దిగ్గజాలు**

**న్యూఢిల్లీ** : జనవరిలో దావోస్‌లో ఐదురోజుల ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాలు జరుగుతాయి. వచ్చే ఏడాది జనవరి 19 నుంచి 23 వరకూ జరిగే ఈ కీలక సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సిఎం దేవెంద్ర ఫడ్నవిస్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరవుతారు. వంద మంది వరకూ ప్రముఖ కంపెనీలు, సంస్థల కార్యనిర్వాహక అధికారులు కూడా వెళ్లుతారు. ప్రస్తుత ప్రపంచ స్థాయి ఆర్థిక వాణిజ్య సంక్లిష్టతల దశలో ఈ ఆర్థిక సదస్సుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. 130 దేశాలకు చెందిన దాదాపు 3000 మంది వరకూ ప్రపంచ స్థాయి నేతలు, 60 మంది వరకూ దేశాధినేతలు కూడా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కీలక శాఖల కేంద్ర మంత్రులు కూడా దావోస్ భేటీకి వెళ్లుతారు. దావోస్ సమావేశానికి యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ కూడా వెళ్లుతారు. అయితే దీనిపై అధికారిక నిర్ధారణ కాలేదు. 2026 దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు సంప్రదింపుల అంతర్లీన స్ఫూర్తి ప్రధాన ఇతివృత్తంగా ఉంటుంది. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సదస్సుకు వెళ్లలేకపోతే ఆయా రాష్ట్రాల నుంచి ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం లేదా మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడైంది. సదస్సుకు వెళ్లే కేంద్ర మంత్రుల పేర్లు త్వరలోనే ప్రకటిస్తారు. ఈ వార్షిక సదస్సుకు పలువురు సంపన్నులు, పారిశ్రామిక దిగ్గజ వ్యక్తులు కూడా తరలివెళ్లుతారు. వీరిలో భారత్ నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన, ఎండి ముఖేష్ అంబానీ, టాటా గ్రూప్ నుంచి చంద్రశేఖరన్, బజాజ్ నుంచి సంజీవ్ బజాజ్, జుబిలియెంట్ భారతీయ గ్రూప్ నుంచి హరి ఎస్ భర్తియా హాజరవుతారు. ఇన్ఫోసిస్ సిఒఓ సాలిల్ ఎస్ పారేఖ్, విప్రో నిర్వాహకులు రిషద్ ప్రేమ్‌జీ, ఎస్సార్ సిఇఒ ప్రశాంత్ రుయియా , పేటిం తరపున విజయ్ శేఖర్ శర్మ వంటి వారు వెళ్లుతున్నారు. లండన్ మేయర్ సాధిఖ్ ఖాన్ కూడా పాల్గొంటారు. పాకిస్థాన్ నుంచి ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఉప ప్రధాని విదేశాంగ మంత్రి కూడా అయిన మహమ్మద్ ఇషాఖ్ దార్, అక్కడి ఆర్థిక మంత్రి ముహమ్మద్ ఔరంగజేబు, ప్రతిపక్ష నేత పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ కూడా వెళ్లుతారు. ఈ సదస్సుకు పలు ప్రముఖ ప్రపంచ స్థాయి బృందాలు, ప్రతినిధులు కూడా హాజరుకానున్నారని వెల్లడైంది. అంతర్జాతీయ సంస్థల ప్రధాన నిర్వాహకులుతః సదస్సు పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# చలి కాలం.. జర భద్రం

- రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి
- శీతాకాలం కారణంగా వాతావరణంలో మార్పులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



**మనతెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిపోతుంది. చాలా జిల్లాల్లో చలి ప్రభావానికి ప్రజలు వణికిపోతున్నారు. హైదరాబాద్ నగరం సహా పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పడిపోయాయి. తీవ్రమైన చలి గాలులు వీస్తాయని, ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ముఖ్యంగా ఉదయం వేళల్లో చలి తీవ్రత ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. గాలిలో తేమ శాతం పెరిగిపోవడం, వాతావరణంలో వచ్చిన మార్పులతో చలి తీవ్రత పెరిగిందని శాస్త్రవేత్తలు అంటున్నారు. పెరిగిన చలి తీవ్రత కారణంగా ప్రజలు జబ్బులు బారిన పడుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల్లో తీవ్రమైన అనారోగ్య సమస్యలు పెరిగాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆస్తమా, సిఒపిడి (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంటుంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

శీతాకాలంలో చల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలి, ఎక్కువగా వేడి ఆహారాన్ని తీసుకోవాలి. శరీరం వెచ్చగా ఉండేలా దుస్తులు ధరించాలి. శరీరానికి వేడినిచ్చే ఆకుకూరలు, సజ్జలు, జొన్నలు వాటిని ఆహారంగా తీసుకోవాలి. గోరు వెచ్చని నీళ్లు తాగాలి. ఐస్‌క్రీంలు, ఫ్రిజ్‌లో పెట్టిన నీళ్లు, ఫ్రూట్ జ్యూస్‌లు తాగితే జలుబు, శ్వాసకోశ సంబంధ సమస్యలు అధికమవుతాయి. రాత్రి పూట బయటకు వెళ్లకపోవడమే మంచిది.అత్యవసరమైతే చలి నుంచి రక్షణనిచ్చే ఉన్ని దుస్తులు ధరించాలి. చెవులకు గాలి తగలనీయొద్దు. గాలిలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల ఇంట్లోనూ వైరస్‌ల ప్రభావం ఉంటుంది. లోపల, బయట పరిసరాలను రోజూ శుభ్రం చేయాలి. చేతులు తరచూ సబ్బుతో కడుక్కోవాలి. దగ్గు, జలుబు ఉన్నవారు చేతిరుమాలు అడ్డుగా పెట్టుకోవాలి. ఈ చలికాలంలో పిల్లలకు పొరలుగా ఉండే బట్టలు వేయకండి. చలి గాలి తగలకుండా టోపీలు, చేతి తొడుగులు వంటివి ధరించాలి. శీతాకాలంలో కూడా పిల్లలు తగినంత నీరు తాగేలా చూసుకోవాలి. లేదంటే వారు డీహైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉంది. వేడి పానీయాలు, పోషకాహారం తీసుకోవడం మంచిది. ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలు చలి గాలికి వెళ్లనీయవద్దు. ఒకవేళ శరీరంలో తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

**గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి**

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుందని, కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయని అంటున్నారు. ఎండ వచ్చిన తర్వాత వాకింగ్ చేయాలని సూచిస్తున్నారు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

### మరో రెండు రోజులు చలిగాలులు

రాష్ట్రంలో రెండు రోజుల పాటు చలిగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర, మధ్య, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఈ చలిగాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేసింది. సోమవారం కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని, ఈ సమయాల్లో ప్రయాణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ రెండు రోజుల్లో పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో సోమవారం 12 జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ చేసింది. కాగా, చలి తీవ్రతను తట్టుకునేందుకు ప్రజలు చలిమంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. పొగమంచు అధికంగా ఉండటంతో రహదారులపై వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గత కొద్ది రోజులుగా వరసగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు పది డిగ్రీల కంటే తక్కువకు పడిపోతుండటంతో ప్రజలు భయపడుతున్నారు. బహిరంగ ప్రాంతాలు చలిగాలుల తీవ్రత మరింత ఎక్కువగా ఉండటంతో బయటకు రావాలంటేనే బెంబేలెత్తుతున్నారు.

## ఐటీ ఉద్యోగుల పని గంటలపై హైకోర్టు వ్యాఖ్యలు హర్షణీయం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

మన తెలంగాణ/హైదరాబాద్: సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు పని వేళలు, ఉద్యోగ భద్రతకు సంబంధించి సమగ్ర చట్టం తీసుకురావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఐటీ ఉద్యోగుల సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని హైకోర్టు చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పేరుకు వైట్‌కాలర్ ఉద్యోగులైనప్పటికీ విపరీతమైన పనిగంటలతో పాటు, మానసిక ఒత్తిడికి ఇబ్బందులు పడుతున్నారని, చిన్న వయసులోనే జీవనశైలి వ్యాధులకు గురైతున్నారని ఆయన పేర్కొన్నారు. రాజీనామా చేస్తే డబ్బులు చెల్లించాలనే అగ్రిమెం ట్లు రాయించుకోవడం పట్ల జస్టిస్ నాగేష్ భీమపాక ధర్మాసనం వ్యాఖ్యలు ఆహ్వానించ తగినవన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, పని గంటలకు సంబంధించి సమగ్ర చట్టం తీసుకు రావాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏపిపి పరీక్ష

మన తెలంగాణ/ హైదరాబాద్: అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల ఆదివారం ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వి.వి శ్రీనివాస్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీన 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. దీనికి సంబంధించిన పరీక్ష ఆదివారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రెండు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షకు 2,925 మంది హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా, పేపర్ 1కి 2,306 మంది అభ్యర్థులు, పేపర్ 2కి 2,270 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ముందస్తు ప్రణాళికతో నియమ, నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పరీక్ష నిర్వహించినట్లు ఆయన చెప్పారు. పరీక్షల సమయంలో అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు, డిజిటల్ వేలిముద్రలు, డిజిటల్ ఫోటోలతో సహా నమోదు చేసినట్లు వివరించారు.

## వికారాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం

### కారు, ట్రక్కు ఢీ.. తల్లి కొడుకు దుర్మరణం

మన తెలంగాణ/ హైదరాబాద్ : వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. . ఎదురెదురుగా వస్తున్న కారు, బొలెరో ట్రక్కు ఢీకొన్న ఘటనలో తల్లి కొడుకు దుర్మరణం పాలయ్యారు. ఆదివారం జరిగిన ఈ ప్రమాద ఘటనకు సంబంధించి వివరాలిలా విధంగా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని హైదరాబాద్–బీజాపూర్ హైవేపై ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాద ఘటనలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు దోమ మండలం బనాపూర్ గ్రామానికి చెందిన తల్లి నాజిమా, కొడుకు బయాన్ గా పోలీసులు గుర్తించారు.. వీరు కొడంగల్ మండలం చిట్లపల్లి దర్గాకు వెళ్ళి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం సంభవించింది. ఓ బైకిస్ట్ ఓవర్ స్పీడ్ తో బొలేరోకు అడ్డంగా వెళ్ళడంతో బైకును తప్పించ బోయిన బొలేరో కారునును ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# కొత్వాల్‌గూడలో ఎకో పార్కు..

# పర్యాటకులకు వినోదాల విందే!



- 10 వేల రకాల పక్షులతో అంతర్జాతీయ పక్షి కేంద్రం
- త్వరలో ప్రారంభానికి ప్రభుత్వం సన్నాహాలు

మన తెలంగాణ/ హైదరాబాద్: రాష్ట్రంలో పర్యాటక రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజలకు వారాంతాల్లో వినోదం కల్పించేందుకు పలు కొత్త కొత్త ప్రాజెక్టులను చేపడుతోంది. దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రాజెక్టులను రూపకల్పన చేస్తోంది. దీనిలో భాగంగా హైదరాబాద్ వాసులకు అతి దగ్గరలోనే ఎకో పార్కును భారీ ఎత్తున చేపట్టింది. ప్రస్తుతం నిర్మాణం చివరి దశలో ఉండగా, త్వరలోనే ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. హెచ్‌ఎండిఏ ఆధ్వర్యంలో రూ.150 కోట్ల వ్యయంతో శంషాబాద్ సమీపంలో 85 ఎకరాల్లో ఎకో పార్కు నిర్మాణం జరుగుతోంది. ఈ పార్కులో 6 ఎకరాల్లో అంతర్జాతీయ పక్షుల కేంద్రం ఏర్పాటు అవుతోంది. ప్రపంచం నలుమూలల నుండి తెచ్చిన అరుదైన, ప్రత్యేక జాతులకు చెందిన పది వేల రకాల పక్షులు ఈ ఎకో పార్కులో కనువిందు చేయనున్నాయి. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి దగ్గరలోనే ఈ పార్కు ఏర్పాటు కావడంతో పర్యాటక ప్రేమికుల నుంచి ఆదరణ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### ఆకట్టుకునే రీతిలో అరుదైన పక్షి కేంద్రం

దీనిలో అంతర్జాతీయ ప్రమాణాతో ఏర్పాటు చేసే అరుదైన పక్షి కేంద్రం పర్యాటకులను ఆకట్టుకుంటుందని భావిస్తున్నారు. భవిష్యత్తులో పర్యాటకులందరికీ ఇది కుటుంబాలతో కలిసి సంతోషంగా గడిపే ప్రాంతంగా రూపుదిద్దుకుంటుందని చెబుతున్నారు. అంతర్జాతీయ పక్షుల కేంద్రమే కాకుండా ల్యాండ్ స్కేపింగ్, బోర్డు వాక్లు, రెస్టారెంట్లు, కాటేజీలు, ప్రకృతి అవగాహన కోసం ప్రత్యేక జోన్లు ఇలా అనేక ఆకర్షణలను రూపుదిద్దుకుంటున్నాయి. ఇప్పటికే కొన్ని రకాల పక్షులను తెచ్చి ఇక్కడి వాతావరణానికి అలవాటు చేస్తున్నారు. అమెజాన్ అడవులు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఆఫ్రికా ఖండం ప్రాంతాల్లో మాత్రమే కనిపించే ప్రత్యేక పక్షులు హైదరాబాద్‌లో సందర్శకులకు వినోదాన్ని అందించనున్నాయి. బ్లూ అండ్ గోల్ మేకా, గ్రీన్ వింగ్ మేకా, స్కార్లెట్ మేకా రంగురంగుల మేకా జాతులు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రపంచంలో అత్యంత తెలివైన చిలుకల జాతులు కకాటో, ఆఫ్రికన్ గ్రే ప్యారెట్, అమెజాన్ ప్యారెట్స్ వంటివి దీనిలో ప్రదర్శిస్తారని తెలుస్తోంది. ఇంకా రంగురంగుల పక్షులు తమ మృదువైన స్వరాలతో సందర్శకులను పలకరించే కాకటీల్, గ్రౌస్, ప్యారాకీట్స్, క్వేకర్ పారాకీట్స్ వంటివి ఇక్కడ ఉంచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ పక్షి కేంద్రం కేవలం సందర్శనకు మాత్రమే కాకుండా, బర్డ్ వాచింగ్, నేచర్ ఎడ్యుకేషన్, పరిశోధనలకు ఉపయోగించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఇది ప్రకృతి ప్రేమికులకు, కుటుంబాలకు ఒక గొప్ప వినోద కేంద్రంగా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఐటీ కారిడార్ల ప్రజలకు, శంషాబాద్ విమానాశ్రయానికి దగ్గరగా ఉండే వారికి ఇది ఒక అద్భుతమైన వినోద కేంద్రమవుతుందని భావిస్తున్నారు.

## సాల్ట్‌లేక్ స్టేడియాన్ని సందర్శించిన విచారణ కమిటీ

- కలకత్తా హైకోర్టు రిటైర్డ్ జడ్జి అషీమ్ కుమార్ రే నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీ
- 15 రోజుల తర్వాత నివేదిక సమర్పించే అవకాశం

కోల్‌కతా: సాల్ట్ లేక్ స్టేడియంలో అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఈవెంట్ సందర్భంగా జరిగిన ప్రేక్షకుల గొడవ, గందరగోళం పై విచారణ కమిటీ రంగలోకి దిగింది. ఈ ఘటన జరిగిన ఒకరోజు తర్వాత విచారణ కమిటీ సభ్యులు ఆదివారం నాడు స్టేడియాన్ని సందర్శించి, జరిగిన నష్టాన్ని అంచనా వేశారని అధికారులు తెలిపారు. కలకత్తా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఆషిమ్ కుమార్ రే నేతృత్వంలోని విచారణ కమిటీలోని ముగ్గురు సభ్యులు స్టేడియంలో విరిగిన ప్లాస్టిక్ కుర్చీలు, వొంగిపోయిన బారికేట్లు, చెత్తా చెదారంతో నిండిపోయిన గ్యాలరీలను పరిశీలించారు. ఈ అంశంపై 15 రోజుల తర్వాత ఓ నివేదిక సమర్పించే అవకాశం ఉందని కమిటీ సభ్యులలో ఒకరైన చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ విలేకరులకు తెలిపారు. కమిటీ సభ్యులు మెస్సీ స్టేడియంలోకి ప్రవేశించిన ప్రదేశం నుంచే తమ తనిఖీని ప్రారంభించారు. స్టేడియంలో వివిధ ప్రాంతాల వీడియో గ్రఫీని పగటిపూట నిర్వహించారు. దర్యాప్తు అవసరాలకు అనుగుణంగా తగినచర్యలు ఉంటాయని మనోజ్ పంత్ తెలిపారు. ఈరోజే తాము స్టేడియాన్ని తనిఖీ చేశామని, వెంటనే విలేకరులతో ఏమీ చెప్పబోమని జస్టిస్ రే అన్నారు. ప్యానెల్ లో మరో సభ్యురాలు హోం సెక్రటరీ నందిని చక్రవర్తి కూడా డిసెంబర్ 13న భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ కారిడార్లు, గ్యాలరీలను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేయడం పూర్తయ్యే వరకూ స్టేడియంలో చెత్తతొలగించి, శుభ్ర పరచడం కానీ, సీట్లు, ఇతర సౌకర్యాల పునరుద్ధరణ కానీ చేయకుండా ఆదేశాలు జారీచేశారు.



## విత్తన చట్టంపై కార్పొరేట్ సవరణం

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులకు అవకాశం, దీంతో పాటు విత్తన కంపెనీలు విత్తనాల నాణ్యత, మొలక శాతం లాంటి అనేక పర్యవేక్షణలకు చెందిన నిబంధనలు కార్పొరేట్ కంపెనీలకు వరంగా మారాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ములుగు జిల్లాలో గిరిజన రైతులు నష్టపోయిన తర్వాత ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా విత్తన చట్టం రూపకల్పనకు నిర్ణయం తీసుకుంది. భవిష్యత్‌లో నకిలీ విత్తనాలు రాకుండా, కంపెనీల ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపకుండా కొత్త చట్టం చేయాలని నిర్ణయించింది. దీంతో ముసాయిదా కమిటీ సభ్యులు పలుమార్లు సమావేశమై విత్తన చట్టం ఏ విధంగా తీసుకొస్తే అన్నదాతలకు భరోసా లభిస్తుందనే విషయాలపై చర్చించారు. అయితే ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన ముసాయిదాలో లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ, విత్తనాభివృద్ధి సంస్థ, రైతు కమిషన్‌లు పేర్కొంటున్నాయి. దీంతో పాటు బిల్లులో చేయాల్సిన సవరణలు కేంద్రానికి పంపాయి. బిల్లులో సవరణలు జరిగితే కంపెనీలకు నష్టం చేకూరుతుందని, అందుకే ఈ సవరణలు అడ్డుకునేందుకు కంపెనీలు పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతుల కోసం సవరణలు చేయాల్సిందేనని కేంద్రానికి స్పష్టం చేసింది.

# కమలం కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఓటు హక్కు కల్పించినందుకే ఇప్పుడు దళితులు, గిరిజనులు, మైనారిటీలు, పేదలు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని ఆయన వివరించారు. గోల్వర్కర్, ఆర్‌ఎస్ఎస్ భావజాలంతో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తదితరులు ఉన్నారని ఆయన చెప్పారు. ఆర్‌ఎస్ఎస్, గోల్వర్కర్ భావజాలాన్ని అమలు చేసేందుకే తమకు లోక్‌సభలో నాలుగు వందల సీట్లు కావాలని బిజెపి ఎత్తుగడ వేసిందని, అయితే ఆ రకమైన మెజారిటీ లభిస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారని, రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసినందుకే ప్రజలు ఆలోచించి ఓట్లు వేయలేదన్నారు. అయినా ఆ పార్టీకి రెండు వందల నలభై సీట్లు వచ్చాయన్నారు. నాలుగు వందల సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని రద్దు చేసి, రిజర్వేషన్లు లేకుండా చేసే వారని అన్నారు. 'సర్' పేరిట ఓట్ల గల్లంతు అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఓట్ చోరీ జరుగుతున్నదని, భవిష్యత్తులో ఆధార్ కార్డు, భూమి, రేషన్ కార్డులూ తొలగిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఓట్ చోరీపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి తెలంగాణ మొత్తం అండగా నిలబడుతుందని, అదేవిధంగా దేశం మొత్తం కూడా బాసటగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఓట్ చోరీపై రాహుల్ గాంధీ అనేక ఆధారాలతో బయట పెట్టారని ఆయన చెప్పారు.

### భారీగా హాజరైన తెలంగాణ నేతలు

ఇదిలాఉండగా ఢిల్లీలో ఓట్ చోరీ మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిసిసి చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రం నుంచి అనేక మంది ముఖ్య నాయకులు తమ అనుచరులతో, పార్టీ కార్యకర్తలతో కలిసి హస్తినలో జరిగిన సభకు హాజరయ్యారు.



## గుండె పోటుతో మృతి.. ఎన్నికల్లో గెలుపు

మన తెలంగాణ/ శంకర్‌పల్లి : శంకర్ పల్లి మండలం మసానీ గూడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 8 వ వార్డు సభ్యురాలిగా పోటీ చేసిన పల్లె లత (42) ఈ నెల 7 వ తేదిన గుండెపోటు తో మృతి చెందారు. ఆదివారం జరిగిన పోలింగ్ లో ప్రత్యర్థి పల్లె అనిత పై 30 ఓట్ల తేడాతో గెలుపు సాధించారు. 7 వ తేదిన ఎన్నికల ప్రచారం లో ఉండగా ఆమెకు గుండె లో నొప్పి రావటంతో ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మృతి చెందిన అభ్యర్థి గెలుపొందటంతో కాగా ఈ స్థానానికి తిరిగి ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకయ్య తెలిపారు.

# ఇక స్మార్ట్ ప్రయాణం

- ప్రపంచస్థాయి ట్రాన్స్‌పోర్ట్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు
- రహదారి భద్రతకు నూతన కార్యాచరణ



మన తెలంగాణ / హైదరాబాద్ : వాహనదారులు, పరిశ్రమలు, లాజిస్టిక్ రంగాల అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని రవాణా శాఖ రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచస్థాయి ట్రాన్స్‌పోర్ట్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో డ్రైవింగ్, రోడ్‌సేఫ్టీలో ప్రత్యేక నైపుణ్య కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని ఐదు లక్షల మంది భారీ వాహనాల డ్రైవర్లకు దశలవారీగా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకుగాను డ్రైవింగ్ ట్రైనింగ్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఐడీటీఆర్)లు ఏర్పాటు చేయనున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే రాష్ట్రంలో సురక్షితంగా, స్మార్ట్‌గా ప్రయాణాలు చేయవచ్చు. రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనలో రహదారి భద్రత కీలకం కానుంది. రోడ్డు ప్రమాదంలో మరణాల్ని సున్నాకు తగ్గించాలన్న ప్రధాన లక్ష్యాన్ని రవాణాశాఖ కలిగి ఉంది. రోడ్లపై నిత్యం నియమ నిబంధనలు పాటించకుండా కొందరు, అనుకోకుండా ప్రమాదాలు జరిగి మరికొందరు చనిపోతున్నారు. ఈ రోడ్ యాక్సిడెంట్‌లు బాధితుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగుల్చుతున్నాయి. తెలంగాణలో ప్రతి ఏటా సగటున 22వేల నుంచి 23వేల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందులో 7,500 నుంచి 7,800 మంది మరణిస్తున్నారు. 4,40,000 పైగా గాయపడుతున్నారు. దీంతో మహిళలు, పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని 24/7 పర్యవేక్షణకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సిద్ధం చేయనున్నారు. ఇది వెహికిల్ లోకేషన్ ట్రాకింగ్ డివైజ్(వీఎల్‌టీడీ)ల ద్వారా మహిళలు, పిల్లలు, ఇతరులు ప్రయాణించే వాహనాలను 24 గంటలు పర్యవేక్షించటానికి ఉపయోగపడుతుంది. దీని కోసం నిర్భయ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేస్తారు. వీఎల్‌టీడీ ఉన్న అన్ని వాహనాల సమగ్ర సమాచారాన్ని దీనికి అనుసంధానిస్తారు. షీ టీమ్స్, అత్యవసర సేవలతో ఎస్ఓఎస్ ఎలర్ట్ అనుసంధానం చేస్తారు.

### జాతీయ రహదారుల్లో పీపీపీ విధానం

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రక్ టెర్మినల్స్, పార్కింగ్ యార్డులను డ్రై పోర్టులుగా అభివృద్ధి చేస్తారు. దీనికోసం విజయవాడ, కర్నూలు, వరంగల్, నిజామాబాద్, ముంబయి జాతీయ రహదారుల్లోని ప్రాంతాలను గుర్తించి పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గించటం కోసం, ప్రయాణికులకు పీపీపీ ద్వారా మెరుగైన సౌకర్యాన్ని ప్రైవేట్ బస్ స్టేషన్ల నిర్మాణం ద్వారా చేపడతారు. కాలుష్య సమస్య నివారించటానికి పబ్లిక్, ప్రైవేట్, కమర్షియల్ ట్రాన్స్‌పోర్ట్ రంగాల్లో 2047 నాటికి 50 శాతం వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలన్నది లక్ష్యంగా ఉంది. రాష్ట్రంలో ఆర్టీఓ కార్యాలయాలను పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందించేలా ఆధునికీకరించనున్నారు.

### ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఏఐ సేఫ్టీ సిస్టమ్

రోడ్డు ప్రమాదాల్లో మరణాలను 2035 నాటికి 50 శాతం తగ్గించడమనేది ప్రభుత్వం మొదటి లక్ష్యం. 2047 నాటికి సున్నా మరణాలు సాధించడం అనేది అంతిమ లక్ష్యం. వీటి సాధనకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎల్రక్టానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఐ ఆధారిత సేఫ్టీ వ్యవస్థలను ప్రవేశపెట్టాలనే ప్రణాళిక తయారు చేసింది. ఇందుకు ఏఐ ఆధారిత ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్(ఏఎన్‌పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేస్తారు. స్పీడ్ మానిటరింగ్, ప్రమాద ప్రాంతాలను సరిదిద్దడానికి సెంట్రల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమాండ్ సెంటర్స్ ఉంటాయి.

### రవాణా శాఖలో కొత్త టెక్నాలజీ..

రాష్ట్రంలో రహదారి భద్రత, నిబంధనల అమలు, వాహనాల తనిఖీలు వంటి అంశాలను మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలనే సంకల్పంతో రవాణాశాఖ కొత్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. డిసెంబరు నుంచి మార్చి వరకు నాలుగు నెలలు ప్రత్యేక చర్యలు అమలు చేయాలని నిర్ణయించింది. భద్రతా ప్రమాణాల పెంపు, సాంకేతిక వినియోగం, అవినీతి తగ్గింపు, పర్యవేక్షణలో పారదర్శకత వంటి అంశాలపై దృష్టిసారించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాల తగ్గింపు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నారు.

# రిపీట్

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ఈ ఎన్నికలలో మొత్తం 12,832 మంది సర్పంచ్ అభ్యర్థులు, 71,070 మంది వార్డు మెంబర్ అభ్యర్థులు బరిలో నిలిచారు.

### లాటరీలో వరించిన విజయం

మెదక్ మండలం చీపురుదుబ్బతండా గ్రామ సర్పంచి ఎన్నిక ఫలితం డ్రాలో తేలింది. చీపురుదుబ్బతండా పంచాయతీకి మోటు కాడి తండా, నైలి తండా అనుబంధంగా ఉన్నాయి. మొత్తం 3 తండాల్లో కలిపి 377 ఓట్లు ఉండగా, 367 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ మద్దతులో పోటీ చేసిన కేతావత్ సునీతకు 182, బిఆర్‌ఎస్ మద్దతులో పోటీ చేసిన బీమిలికి 182 ఓట్లు లభించాయి. ఇద్దరికీ సమానంగా ఓట్లు రావడంతో రిటర్నింగ్ అధికారి వెంకటయ్య డ్రా తీశారు. లాటరీలో కాంగ్రెస్ అభ్యర్థి సునీతను అదృష్టం వరించింది. దీంతో ఆమె సర్పంచిగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

### ఒక్క ఓటుతో విజయం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని బాగాపూర్ పంచాయతీ సర్పంచిగా ముత్యాల శ్రీవేద ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. ఈ పంచాయతీలో శ్రీవేద, స్వాతి ఇరువురు పోటీ పడగా 426 ఓట్లకు 378 ఓట్లు పోలయ్యాయి. ఇందులో శ్రీవేదకు 189, హర్షస్వాతికి 188 ఓట్లు రాగా ఒక్క ఓటు చెల్లలేదు. దీంతో శ్రీవేద ఒక్క ఓటు తేడాతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.

### వార్డు సభ్యురాలే సర్పంచిగా గెలుపు

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగు సర్పంచిగా కొత్తకొండ రోజా 140 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. గ్రామంలో ఆరో వార్డుకు నామినేషన్లు రాకపోవడంతో రోజా ఒక్కరే దాఖలు చేశారు. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో అటు వార్డు సభ్యురాలిగా, ఇటు సర్పంచి ఎన్నికై రోజా డబుల్ ధమాకా సాధించారు. వార్డు సభ్యురాలి పదవికి రాజీనామా చేయనున్నారు.

### సర్పంచిగా గెలిచిన మాజీ వార్డు సభ్యుడు

యాదాద్రి భువనగిరి జిల్లా కొండమడుగు గ్రామానికి ఇదివరకు వార్డు సభ్యులుగా సేవలందించిన కడెం పాండును ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీ సర్పంచిగా బలపరచింది. 32 ఏళ్ల వయసు గల పాండు సర్పంచిగా గెలుపొందడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవతున్నాయి. కాగా, కొండమడుగు గ్రామంలో 12 వార్డులకు 6 వార్డులు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలువగా, 5 వార్డులు బిఆర్‌ఎస్ బలపరిచిన అభ్యర్థులు, ఒక స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఒక్క వార్డు కూడా గెలువకుండా కడెం పాండు సర్పంచిగా గెలుపొందడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా

### ఓటేసిన పలువురు ప్రజాప్రతినిధులు

చేగుంట మండలం రుక్మాపూర్‌లో ప్రశాంత్‌రెడ్డి అనే వ్యక్తి సింగపూర్ నుంచి వచ్చి ఓటేశారు. సిద్దిపేట జిల్లా పోతారంలో దుబ్బాక ఎంఎల్‌ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొప్పాపూర్‌లో మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు దంపతులు ఓటు వేశారు. భూంపల్లిలో రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిద్దిపేట సిపి విజయ్ కుమార్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

### 85.86 శాతం పోలింగ్

రెండో విడత పల్లెపోరు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తమ గ్రామ పరిపాలకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటేశారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదైంది. అందులో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం పోలింగ్ నమోదు కాగా, నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతం, జగిత్యాలలో 78.34 శాతం, భద్రాద్రి కొత్తగూడెంలో 82.65 శాతం నమోదైంది. అలాగే నిర్మల్‌లో 82.67 శాతం, వికారాబాద్‌లో 82.72 శాతం, ములుగులో 82.93 శాతం, నాగర్‌కర్నూల్‌లో 83.98 శాతం, పెద్దపలిలో 84.15 శాతం, నారాయణపేటలో 84.33 శాతం, రాజన్న సిరిసిల్లలో 84.41 శాతం, మంచిర్యాలలో 84.59 శాతం, మహబూబాబాద్‌లో 85.05 శాతం, జయశంకర్ భూపాలపల్లిలో 85.25 శాతం, రంగారెడ్డిలో 85.30 శాతం, కామారెడ్డిలో 86.08 శాతం, కరీంనగర్‌లో 86.58 శాతం, మహబూబ్‌నగర్‌లో 86.62 శాతం, కొమురం భీం ఆసిఫాబాద్‌లో 86.63 శాతం, అదిలాబాద్‌లో 86.68 శాతం, సంగారెడ్డిలో 86.96 శాతం, వనపర్తిలో 87.05 శాతం, జోగులాంబ గద్వాల్‌లో 87.08 శాతం, హన్మకొండలో 87.34 శాతం, వరంగల్‌లో 88.11 శాతం, సిద్దిపేటలో 88.36 శాతం, జనగాంలో 88.82 శాతం, నల్గొండలో 88.52 శాతం, మెదక్‌లో 88.74 శాతం, సూర్యాపేటలో 88.80 శాతం, ఖమ్మంలో 91.21 శాతం పోలింగ్ నమోదైంది.

# పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బతింటున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపిలు ఉండి కూడా ఒక్కరూ మాట్లాడిన పాపాన పోవట్లేదని, బిజెపి పార్టీయే తెలంగాణ ప్రయోజనాలకు రైతాంగ ప్రయోజనాలకు గండి కొడుతున్నదనేది స్పష్టమవుతున్నదని బిఆర్‌ఎస్ అభిప్రాయపడుతోంది. తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కేంద్ర బిజెపి చేస్తున్న అన్యాయాన్ని కానీ., కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జలదోపిడికి సహకరిస్తున్న కేంద్ర బిజెపి విధానాన్ని గానీ ఎదుర్కోవాలంటే.. తెలంగాణ సమాజం మరొకసారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యం అని పార్టీ అధినేత కెసిఆర్ భావిస్తున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వమే గనక తిరిగి వచ్చి ఉంటే ఈపాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్ల అందేవి అని, పాలమూరు రంగారెడ్డి నల్గొండ ప్రజల, రైతాంగ ప్రయోజనాలు కాపాడబడేవి అని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, పాలమూరు రంగారెడ్డి నల్గొండ ప్రజల ప్రయోజనాల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పూచిక పొల్లంత పని కూడా చేయలేకపోవడం వల్ల ఆ ప్రాంతం ప్రజలు రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, రెండేళ్లు గడిచినా కూడా తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించ జాలదు అని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాలలో కేవలం 45 టిఎంసిలు ఒప్పుకోవడం అనేది ఘోరాతి ఘోరం, దుర్మార్గం... కాబట్టి సాగునీరు తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బిఆర్‌ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదు అని పార్టీ స్పష్టం చేసింది. ఇటువంటి కీలక సమయంలో పైన తెలిపిన విషయాలతో పాటు, పార్టీ సంస్థాగత నిర్మాణ విషయాలు సహా పలు అంశాలను.. ఈనెల 19వ తేదీన నిర్వహించబోయే సంయుక్త సమావేశంలో పార్టీ అధినేత కెసిఆర్ అధ్యక్షతన కూలంకషంగా చర్చించనున్నారు. అందుకు అనుగుణంగా చేపట్టబోయే ప్రజా ఉద్యమాలను నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, జలాల కేటాయింపు, గోదావరి కృష్ణా జలాల విషయంలో, ఆంధ్ర జలదోపిడి పైన పోరాడేందుకు.. ఒక ఉద్యమ స్వరూపానికి ఈ సమావేశంలో శ్రీకారం చుట్టనున్నారు.

# సినిమా



కోలీవుడ్ స్టార్ అజిత్ హీరోగా ఓ బిగ్ మూవీ తెరకెక్కనుంది. ఈ సినిమాలో యంగ్ హీరోయిన్ రెజినా కాసాండ్రా పేరు ఇప్పుడు వినిపిస్తోంది. ఇప్పటికే ఆమె అజిత్‌తో ఓ సినిమాలో నటించింది. ఈ ఏడాదిలో వచ్చిన విడా ముయర్చి సినిమాలో ఆమె నెగిటివ్ పాత్రలో కనిపించింది. కానీ మళ్ళీ ఇంతలోనే ఈ స్టార్ హీరోతో రెండో సినిమాలో నటించే ఛాన్స్ అందుకుంది. అయితే ఈసారి హీరోయిన్‌గానా లేక మరో కీలక పాత్రా అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ చిత్రాన్ని కూడా గుడ్ బ్యాడ్ అగ్లీ దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్‌నే తెరకెక్కించే ఛాన్స్ ఉందని తెలిసింది.

## తండ్రీ కొడుకు మధ్య అనుబంధాన్ని తెలియజేస్తూ..




కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వృషభ'. తాజాగా ఈ చిత్రం నుంచి 'అప్పా..' అనే సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. తండ్రీ కొడుకుల మధ్య ఉండే పవిత్రమైన, గొప్ప అనుబంధాన్ని తెలియజేసే ఈ పాట సినిమాకు ఆత్మ, వెన్నెముక లాంటిది. సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను హిందీ, కన్నడ, తెలుగులో విజయ్ ప్రకాశ్, మలయాళంలో మధు బాలకృష్ణన్ పాడగా, సాహిత్యాన్ని మలయాళంలో వినాయక్ శశికుమార్, తెలుగులో కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని, హిందీలో కార్తీక్ ఖుష్, కన్నడలో నాగార్జున శర్మ అందించారు. డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోన్న ఈ మూవీని నంద కిషోర్ తెరకెక్కిస్తున్నాడు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నంద కిషోర్ మాట్లాడుతూ.. "ఈ సినిమా ద్వారా తండ్రీ కొడుకుల మధ్య ఉండే బలమైన, భావోద్వేగా బంధం గురించి మేం చెప్పాలని అనుకున్నాం. దాన్ని ఈ పాట ద్వారా చూపించాం' అని అన్నారు. మోహన్ లాల్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో సమర్జీత్ లంకేశ్, రాగిణి ద్వివేది, నయన్ సారిక, అజయ్, నేహా సక్సేనా, గరుడ రామ్, వినయ్ వర్మ, అలీ, అయ్యప్ప పి.శర్మ, కిషోర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై 'వృషభ' చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## వాస్తవ ఘటనల నేపథ్యంలో..



ఏబీసీ ప్రొడక్షన్ పతాకంపై భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రదారులుగా మణికంఠ రాజేంద్ర బాబు దర్శకత్వంలో అప్పినపల్లి భాస్కరాచారి నిర్మించిన చిత్రం 'విధాత'. వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మణికంఠ రాజేంద్ర బాబు మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో కీలక పాత్రలో భాస్కరాచారి నటించారు. ఆయన ఈ సినిమాను ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు' అని అన్నారు. నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ.. 'కొన్ని వాస్తవ ఘటనల నేపథ్యంతో ఈ సినిమాను నిర్మించాం. కథా కథనాలు, పాత్రల చిత్రణ ఎంతో సహజంగా ఉంటూ ఆకట్టుకుంటాయి' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాదంబరి కిరణ్, డ్రమ్స్ రాము తదితరులు పాల్గొన్నారు.

## 'ఛాంపియన్' ట్రైలర్ వచ్చేస్తోంది



ఫ్రెష్, ఆకట్టుకునే కథలను అందించడంలో స్వప్న సినిమాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. వారి అప్ కమింగ్ వెంచర్ ఛాంపియన్. జీ స్టూడియోస్ సమర్పణలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిమ్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ చక్రవర్తి, అర్చన కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన గిరిగిర, సల్లంగుండాలే పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. తాజాగా మేకర్స్ ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 16న ట్రైలర్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ట్రైలర్ అనౌన్స్‌మెంట్ వీడియోలో రోషన్ నటన ఆకట్టుకుంది. ఈ చిత్రానికి మిక్కీజే మేయర్ అద్భుతమైన అల్బమ్ కంపోజ్ చేశారు. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## వెంకీ కుడుముల నిర్మాతగా 'ఇట్లు అర్జున'



వాట్ నెక్స్ట్ ఎంటర్టైన్మెంట్స్ తన తొలి ప్రొడక్షన్‌ను 'ఇట్లు అర్జున'తో ప్రారంభించింది. సక్సెస్‌ఫుల్ దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన వెంకీ కుడుముల, కంటెంట్ బేస్డ్ కథలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్మాతగా కొత్త జర్నీని ప్రారంభించారు. నూతన దర్శకుడు మహేశ్ ఉప్పల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనీశ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. అనస్వర రాజన్ హీరోయిన్. తాజాగా విడుదలైన 'సోల్ ఆఫ్ అర్జున'ఈ మూవీ వరల్డ్‌ని అద్భుతంగా చూపించింది. ఈ గ్లింప్స్ కింగ్ నాగార్జున అందించిన మ్యాజికల్ వాయిస్ ఓవర్‌తో ప్రశాంతంగా, కవిత్వాత్మకంగా ప్రారంభమవుతుంది. డెబ్యూ హీరోగా అనీశ్ ఆకట్టుకునే నటన కనబరిచాడు. అనస్వర రాజన్ ఫ్రేమ్‌కు తాజాదనాన్ని తీసుకొస్తుంది. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ సహజంగా అనిపిస్తూ, గ్లింప్స్‌లోనే కథ భావోద్వేగాన్ని ప్రేక్షకుల హృదయానికి చేరువ చేస్తుంది. నాగార్జున మ్యాజికల్ వాయిస్ ఓవర్ ఈ గ్లింప్స్‌కు మెయిన్ హైలైట్‌గా నిలిచింది.

## ప్రేక్షకాభిమానుల హృదయాలలో శోభన్ బాబుది శాశ్వత స్థానం



నటుడిగా, వ్యక్తిగా నటభూషణ శోభన్ బాబుకు ఓ ప్రత్యేకస్థానం ఉందని సీనియర్ నటుడు మురళీమోహన్ అన్నారు. శోభన్ బాబు కథానాయకుడిగా రూపొందిన 'సోగ్గాడు' చిత్రం 50 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19న హైదరాబాద్‌లో స్వర్ణోత్సవ వేడుకను నిర్వహించబోతున్నారు. అలాగే సురేశ్ ప్రొడక్షన్స్ అదే రోజున ఈ సినిమాను రీ రిలీజ్ చేయనుంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో స్వర్ణోత్సవ కర్టెన్ రైజర్(ముందస్తు) ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నటుడు మురళీ మోహన్ మాట్లాడుతూ.. 'నాకు తొలి అవకాశం ఇచ్చింది నిర్మాత అట్లూరి పూర్ణచంద్ర రావు అయితే నన్ను ప్రోత్సహించింది దాసరి నారాయణరావు, నన్ను సినిమా రంగంలోనికి రమ్మని ఆహ్వానించింది శోభన్ బాబు. నా జీవితంలో ఈ ముగ్గురినీ ఎన్నటికీ మరచిపోలేను. శోభన్ బాబుతో నేను 'ముగ్గురు మిత్రులు' అనే చిత్రం కూడా తీశాను. క్రమశిక్షణకు ఆయన మారుపేరు. ఆయన నుంచి నాలాంటి వారెందరో స్ఫూర్తి పొందారు. మా బ్యానర్‌లో తీసిన 'అతడు' సినిమాలో ఓ ముఖ్య పాత్ర కోసం ఆయనకు బ్లాంక్ చెక్కు ఇచ్చి నటించమని కోరాను. కానీ ఆయన అంగీకరించలేదు. అందాల నటుడిగా నాకున్న పేరును అలానే కొనసాగించాలంటే ఇతర పాత్రలు ఏవీ చేయకూడదని నిర్ణయించుకున్నట్టు అప్పట్లో నాకు చెప్పారు. ఆయన భౌతికంగా దూరమై 17 ఏళ్లు అయ్యింది. అంతకుముందు 13 సంవత్సరాలు పాటు ఆయన నటించలేదు. అంటే 30 ఏళ్లు గడిచినా శోభన్ బాబును గుర్తుపెట్టుకుని అభిమానులు మంచి మంచి కార్యక్రమములు నేటికీ చేస్తున్నారంటే.. అది శోభన్ బాబు పట్ల వారికి ఉన్న ప్రేమ, గౌరవమే కారణం' అని అన్నారు. సురేశ్ ప్రొడక్షన్స్ అధినేత, నిర్మాత డి.సురేశ్ బాబు మాట్లాడుతూ.. '1975లో విడుదలైన 'సోగ్గాడు' చిత్రం పెద్ద హిట్‌గా నిలిచి మా సంస్థకు మంచి పేరును తెచ్చిపెట్టింది. ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతున్నాం' అని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో కైకాల నాగేశ్వర్ రావు, అట్లూరి పూర్ణ చంద్రరావు, కె.ఎస్.రామారావు, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, రేలంగి నరసింహారావు, రాశీ మూవీస్ నరసింహారావు, కె.మురళీమోహనరావు, మాజీ ఎమ్మెల్యే జేష్ఠ రమేశ్ బాబు, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ సుధాకర్ బాబు, కన్వీనర్ సాయి కామరాజు, పూడి శ్రీనివాస్, బి.బాలసుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాస్ రావు, వీరప్రసాద్, విజయ్ కుర్రా రాంబాబు, తెలంగాణ శోభన్ బాబు అభిమానులు తదితరులు పాల్గొని, స్వర్ణోత్సవానికి ప్రేక్షకాభిమానులందరూ హాజరై, విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

# ట్రేడ్

## భారత ఈక్విటీ మార్కెట్లలో రూ.17,955 కోట్లు ఉపసంహరణ

- డిసెంబర్‌లో విదేశీ ఇన్వెస్టర్ల భారీ అమ్మకాలు
- దేశీయ పెట్టుబడులతో నిలకడగా మార్కెట్




**ముంబై:** డిసెంబర్ నెలలో ఇప్పటి వరకు విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐ) భారత స్టాక్‌మార్కెట్ నుంచి రూ.17,955 కోట్లు ఉపసంహరించుకున్నారు. ఎన్‌ఎస్‌డిఎల్ గణాంకాల ప్రకారం, ఈ ఏడాదిలో మొత్తం ఎఫ్‌పిఐల అమ్మకాలు రూ.1,60,000 కోట్లకు చేరాయి. నవంబర్‌లో రూ.3,765 కోట్ల అమ్మకాల తర్వాత అక్టోబర్‌లో రూ.14,610 కోట్ల కొనుగోళ్లతో కాస్త ఊరట లభించినా, మళ్లీ అమ్మకాలు మొదలయ్యాయి. రూపాయి బలహీనత, అమెరికాలో వడ్డీ రేట్లు, ప్రపంచవ్యాప్తంగా సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు కారణంగా విదేశీ పెట్టుబడిదారులు వెనక్కు తగ్గుతున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్‌స్టార్‌కు చెందిన హిమాన్షు శ్రీవాస్తవ మాట్లాడుతూ, అధిక రాబడులు ఇచ్చే సురక్షిత పెట్టుబడులే ప్రస్తుతం ఆకర్షణగా మారాయని తెలిపారు. ఏంజెల్ వన్‌కు చెందిన వకార్ జావేద్ ఖాన్ మాట్లాడుతూ, రూపాయి పతనం, ఆర్థిక అనిశ్చితి వల్లే ఎఫ్‌పిఐలు అమ్మకాలకు దిగుతున్నారని అన్నారు. ఈ ఏడాది రూపాయి విలువ 5 శాతం పడిపోయి డాలర్‌తో పోలిస్తే 90.47 వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. అయితే దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డిఐఐలు) డిసెంబర్‌లో రూ.39,965 కోట్ల పెట్టుబడి చేయడంతో మార్కెట్ తట్టుకోగలిగింది. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన వి కె విజయకుమార్ మాట్లాడుతూ, భారత ఆర్థిక వృద్ధి బలంగా ఉండటంతో ఎఫ్‌పిఐ అమ్మకాలు ఎక్కువకాలం కొనసాగవని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందంపై పురోగతి మార్కెట్ దిశను నిర్ణయించనున్నాయి.

## మంచి డిజైన్ సమాజాన్ని మార్చుతుంది

- అనంత్ నేషనల్ వర్సిటీ స్నాతకోత్సవంలో శ్రీధర్ వెంబూ

**న్యూఢిల్లీ:** అనంత్ నేషనల్ యూనివర్సిటీ ఏడో స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. 299 మంది విద్యార్థులకు డిజైన్, ఆర్కిటెక్చర్, సస్టైనబిలిటీ కోర్సుల్లో డిగ్రీలు అందించారు. ముఖ్య అతిథి పద్మశ్రీ గ్రహీత డాక్టర్ శ్రీధర్ వెంబూ మాట్లాడుతూ గతాన్ని మాత్రమే కాదు వర్తమానంలో నిర్మాణాన్ని గౌరవించాలన్నారు. జీవితకాలానికి మించి ఆలోచించి భవిష్యత్తు కోసం సృష్టించాలని సూచించారు. మంచి డిజైన్ మన ఆలోచనలను ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని అన్నారు. డిజైన్ ద్వారా దేశం, పర్యావరణ పునర్నిర్మాణమే లక్ష్యమని యూనివర్సిటీ అధ్యక్షుడు అజయ్ పిరమల్ తెలిపారు.

## డేటా స్పీడ్‌లో జియో టాప్

- ఏలూరులో ట్రాయ్ నెట్‌వర్క్ పరీక్షలు

**హైదరాబాద్:** ట్రాయ్ ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ సమక్షంలో నవంబర్ నెలలో ఏలూరు నగరం, పరిసర ప్రాంతాల్లో నెట్‌వర్క్ పరీక్షలు చేసింది. కాల్ సెటప్ సక్సెస్ రేటు ఎయిర్‌టెల్, జియో 100 శాతం, వొడాఫోన్ ఐడియా 96.90 శాతం, బిఎస్‌ఎన్‌ఎల్ 92.84 శాతంగా నమోదైంది. డ్రాప్ కాల్స్ ఎయిర్‌టెల్, విఐ సున్నా, బిఎస్‌ఎన్‌ఎల్ 1.80 శాతం ఉన్నాయి. డేటా వేగాల్లో జియో 250.84 ఎంబిపిఎస్‌తో ముందుంది. పరీక్షలు వాస్తవ వినియోగ పరిస్థితుల్లో జరిగాయని ట్రాయ్ అధికారులు తెలిపారు.

## నేటి నుంచి మహీంద్రా ఎక్స్‌యువి 7ఎక్స్‌ఒ ప్రిబుకింగ్స్



**ముంబై:** మహీంద్రా అండ్ మహీంద్రా తమ ప్రీమియం ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 7ఎక్స్‌ఒ కు ప్రీ బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 15 మధ్యాహ్నం 12 గంటల నుంచి బుకింగ్ చేయవచ్చు. వినియోగదారులు రూ.21 వేల తో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చు. పెట్రోల్, డీజిల్ అలాగే మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. డీలర్‌షిప్‌లు, ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ అందుబాటులో ఉంటుందని మహీంద్రా తెలిపింది.

## ఎస్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు తగ్గింపు

**న్యూఢిల్లీ:** ఆర్‌బిఐ (భారతీయ రిజర్వ్ బ్యాంక్) రెపో రేటు పావు శాతం తగ్గించిన ప్రభావంతో ఎస్‌బిఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డి) వడ్డీ రేట్లను తగ్గించింది. అమృత్ వృష్టి పథకంలో 444 రోజుల ఎఫ్‌డీపై వడ్డీ 6.45 శాతానికి తగ్గింది. సీనియర్ సిటిజన్లకు 6.95 శాతం వడ్డీ లభిస్తుంది. 2 నుంచి 3 సంవత్సరాల ఎఫ్‌డీలపై వడ్డీ 6.40 శాతంగా నిర్ణయించారు. ఈ రేట్లు డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి. వీకేర్ పథకంలో సీనియర్ సిటిజన్లకు ఐదు సంవత్సరాల ఎఫ్‌డీలపై 7.05 శాతం వడ్డీ కొనసాగుతుందని ఎస్‌బిఐ తెలిపింది.

## బంజారాహిల్స్‌లో ఎఐఎస్ ప్రత్యేక హోమియోపతి క్లినిక్



**మన తెలంగాణ/ హైదరాబాద్ :** బంజారాహిల్స్‌లో ఎఐఎస్ హోమియోపతి క్లినిక్‌ను ప్రారంభించారు. శ్వాసకోశ, చర్మ, జీర్ణ సమస్యలు, మహిళలు పిల్లల ఆరోగ్యం, అలెర్జీలు, ఒత్తిడి సమస్యలకు వ్యక్తిగత చికిత్సలు అందించనున్నారు. ప్రారంభోత్సవానికి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ హాజరయ్యారు. ప్రతి రోగికి సమగ్ర పరిశీలనతో వైద్యం చేస్తామని క్లినిక్ యాజమాన్యం తెలిపింది. శస్త్రచికిత్సల అవసరం లేని సురక్షిత వైద్యమే లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## కొత్త ఇన్నోవేషన్ విజన్‌ను ఆవిష్కరించిన సామ్‌సంగ్

**న్యూఢిల్లీ:** భారత్‌లో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సామ్‌సంగ్ కొత్త ఇన్నోవేషన్ విజన్‌ను ప్రకటించింది. భారత్‌లో తయారై ప్రపంచానికి వెళ్లే ఉత్పత్తులే లక్ష్యమని తెలిపింది. స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, గృహోపకరణాల్లో పూర్తి ఎఐ వ్యవస్థ అందిస్తున్న ఏకైక బ్రాండ్‌గా నిలిచింది. భారత్ నుంచి 14 వేలకుపైగా పేటెంట్లు దాఖలయ్యాయి. యువత ఆశల మేరకు సాంకేతికత అందిస్తామని సిఇఒ. జేబీ పార్క్ తెలిపారు.

## జ్ఞాన్ భారతం మిషన్ క్లస్టర్ సెంటర్‌గా పతంజలి వర్సిటీ ఎంపిక




**మన తెలంగాణ/ హరిద్వార్, హైదరాబాద్ :** కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని జ్ఞాన్ భారతం మిషన్, పతంజలి విశ్వవిద్యాలయాన్ని క్లస్టర్ సెంటర్‌గా గుర్తించింది. ఈ సందర్భంగా అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారత సంస్కృతి పరిరక్షణకు ఇది ప్రధాన అడుగు అని యోగా గురు స్వామి రాందేవ్ తెలిపారు. జ్ఞాన్ భారత్ మిషన్‌తో విశ్వవిద్యాలయం చేసిన కృషి మరింత బలపడుతుందని ఆచార్య బాలకృష్ణ అన్నారు. యోగా, ఆయుర్వేద రంగాల్లో ఇది దేశంలో తొలి క్లస్టర్ సెంటర్ అని ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ అనిర్బన్ దాస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 50 వేల పురాతన గ్రంథాలు సంరక్షించామని అధికారులు తెలిపారు.

# స్కోర్

## హైదరాబాద్‌కు రెండో గెలుపు

**పుణె:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 టోర్నమెంట్ సూపర్ లీగ్ విభాగంలో హైదరాబాద్ వరుసగా రెండో విజయం సాధించింది. ఆదివారం జరిగిన గ్రూప్–బి మ్యాచ్‌లో హైదరాబాద్ ఆరు వికెట్ల తేడాతో రాజస్థాన్‌ను చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 178 పరుగులు సాధించింది. లొమ్రోర్ (48), నాగరకోటి (29), కునాల్ (27) మాత్రమే రాణించారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో చామ మిలింద్, త్యాగరాజన్ మూడేసి వికెట్లు పడగొట్టారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 17.1 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 41 బంతుల్లోనే 73 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. రాహుల్ (55) తనవంతు సహకారం అందించాడు.

## స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్ భారత్




**చెన్నై:** ప్రపంచకప్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ విజేతగా నిలిచింది. చెన్నై వేదికగా జరిగిన టోర్నమెంట్‌లో భారత్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ప్రపంచ కప్ స్క్వాష్ టైటిల్ సాధించిన తొలి ఆసియా జట్టుగా నయా చరిత్ర లిఖించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 3–0 తేడాతో హాంకాంగ్, చైనా టీమ్‌ను చిత్తు చేసి ఛాంపియన్‌గా అవతరించింది. తొలి సింగిల్స్‌లో జోష్న చిన్నప్ప విజయం సాధించింది. ఇలీతో జరిగిన హోరాహోరీ సమరంలో చిన్నప్ప 7–3, 2–7, 7–5, 7–1తో జయకేతనం ఎగురవేసింది. తర్వాత జరిగిన పురుషుల సింగిల్స్ అభయ్ సింగ్ జయభేరి మోగించాడు. అలెక్స్ లౌతో జరిగిన పోరులో అభయ్ 7–1, 7–4, 7–4తో విజయం సాధించాడు. దీంతో భారత్ 2–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అనంతరం జరిగిన మూడో మ్యాచ్‌లో 17 ఏళ్ల యువ సంచలనం అనహత్ సింగ్ జయభేరి మోగించాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన అనహత్ 7–2, 7–2, 7–5తో టొమాటో హోను చిత్తు చేశాడు. దీంతో వరుసగా మూడు సింగిల్స్ మ్యాచ్‌లు గెలిచిన భారత్ ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. ఇంతకుముందు ఏ ఆసియా జట్టు కూడా ప్రపంచకప్ స్క్వాష్‌లో టైటిల్ సాధించలేదు. భారత్ తొలిసారి విశ్వవిజేతగా నిలిచి చరిత్రను తిరగరాసింది.

## టీమిండియా ఘన విజయం



**ధర్మశాల:** సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన మూడో టి20లో ఆతిథ్య టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2–1 ఆధిక్యాన్ని అందుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 117 పరుగులకే కుప్పకూలింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన భారత్ 15.5 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి జయకేతనం ఎగుర వేసింది. స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ శుభారంభం అందించారు. గిల్ సమన్వయంతో ఆడగా అభిషేక్ దూకుడును ప్రదర్శించాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ 18 బంతుల్లోనే 3 సిక్సర్లు, మరో మూడు బౌండరీలతో 35 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 60 పరుగులు జోడించాడు. తర్వాత వచ్చిన తిలక్‌వర్మతో కలిసి పోరాటం కొనసాగించాడు. శుభ్‌మన్ గిల్ 5 ఫోర్లతో 25 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12) మరోసారి నిరాశ పరిచాడు. అయితే శివమ్ దూబే 10(నాటౌట్)తో కలిసి తిలక్ వర్మ జట్టును గెలిపించాడు. తిలక్ అజేయంగా 25 పరుగులు చేశాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో భారత బౌలర్లు సఫలమయ్యారు. అర్ష్‌దీప్, వరుణ్, హర్షిత్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు. సఫారీ టీమ్‌లో మార్‌క్రమ్ (61), ఫెరీరా (20) మాత్రమే రాణించారు.

## పాకిస్థాన్‌కు భారత్ షాక్

- అండర్–19 ఆసియా కప్

**దుబాయి:** ఆసియా అండర్–19 టోర్నమెంట్‌లో భారత యువ జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం వల్ల మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 46.1 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన పాకిస్థాన్ 41.2 ఓవర్లలో కేవలం 150 పరుగులకే కుప్పకూలింది. హుజైఫా ఎహెసాన్ ఒక్కడే మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఎహెసాన్ 9 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 70 పరుగులు చేశాడు. మిగతా వారిలో ఫర్హాన్ (23), ఉస్మాన్ (16) మాత్రమే కాస్త రాణించారు. ఇండియా బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్, కనిష్క్ చౌహాన్ చెరో మూడేసి వికెట్లు పడగొట్టారు. కిషన్ కుమార్‌కు రెండు వికెట్లు దక్కాయి. అంతకు ముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌ను ఆరోన్ జార్జ్, కనిష్క్ చౌహాన్‌లు ఆదుకున్నారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన జార్జ్ 12 ఫోర్లు, సిక్స్‌తో 85 పరుగులు చేశాడు. కనిష్క్ (46), ఆయుష్ మాత్రే (38), అభిజ్ఞాన్ కుందు (22) తమ వంతు సహకారం అందించారు.






అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనలో ఆదివారం అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. ప్రపంచ క్రీడా రంగలోని ఇద్దరు దిగ్గజాలు మెస్సీ, సచిన్ టెండూల్కర్‌లు ఒకే వేదికపై కనిపించారు. ముంబైలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్‌తో కలిసి మెస్సీ సందడి చేశాడు.

Printed and Published by **Anjaiah Polisetty** on behalf of Moveon Media Private Limited, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037 Medchel-Malkajgiri District, TELANGANA and Published from MRL HOUSE, H.No.6-3-663/B, 2nd & 3rd Floor, Behind TOPAZ Building, Punjagutta, Hyderabad-500082, Telangana state, Editor : **Amar Devulapalli**, RNI No. TELTEL/2012/42234. Email Id. editor@manatelangana.org. Phone No.040-23400515




# మన తెలంగాణ

## హైదరాబాద్

www.manatelangana.news

సోమవారం
15, డిసెంబర్ 2025

2 పేజీలు



## విష్ణుపురి కాలనీ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మర్రికి వినతి



**మన తెలంగాణ/అల్వాల్:** మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీ వాసులు మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్‌తో కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి వినతిపత్రాన్ని అందించారు. ముఖ్యంగా దోమల పాముల నివారణ కోసం ప్రత్యేక చర్య తీసుకోవాలని బాక్స్ డ్రైన్ నిర్మించడం వల్ల ఓపెన్ నాలాల సమస్య తీరుతుందని, అలాగే రవాణా వ్యవస్థ మెరుగుపరచాలని, త్రీ ఫేజ్ కరెంటు ఇవ్వాలని పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రతి సమస్యను ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తానని కాలనీవాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇప్పటివరకు జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ నాగరాజు, రామారావు, పప్పు శర్మ, లింగ మూర్తి, బి.టి.నాయక్, రాంచందర్, రవీందర్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధూల్‌పేట్‌లో జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించిన కవిత



**మన తెలంగాణ/గోషామహల్:** జాగృతి జనం బాటలో భాగంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధూల్‌పేట్‌లో జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఆదివారం ధూల్‌పేట్‌లో జాగృతి నాయకులు మహేందర్ ముదిరాజ్, విక్కీల నేతృత్వంలో ఏర్పాటు చేసిన జాగృతి కార్యాల యాన్ని కల్వకుంట్ల కవిత ప్రారంభించారు. అంతకు ముందు గోడేకీకబర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన సందర్భంగా తెలంగాణ శేఖర్‌చారితో పాటు జాగృతి కార్యకర్తలు పెద్దపెట్టున జై తెలంగాణ..జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.

## ఆదిత్య ఇంపీరియల్ హైట్స్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్‌గౌడ్



**మన తెలంగాణ/మాదాపూర్:** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో సమస్యలను పరిష్కారించాలని అపార్ట్‌మెంట్ వాసులు హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం గౌతమ్‌గౌడ్ మంజీరా పైప్‌లైన్ రోడ్డు పనులను, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పెండింగ్ పనులు, ఫ్లైఓవర్ కింద చెత్త డంపింగ్ జీహెచ్ఎంసి పార్క్, అసోసియేషన్లల్లో నెలకొన్న పలు సమస్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఫ్లైఓవర్ కింద పేరుకుపోయిన చెత్తను, ఇరిగేషన్ పైప్‌లైన్ సమస్యలను పరిశీలివచారు. ఈ సమస్యల పరిష్కారంకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఇంపిరియల్ హైట్స్ అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ కాలనీలో కోర్టు ఉత్తర్వులను తుంగలో తొక్కి

# ఫుట్‌పాత్‌ల కూల్చివేత

**మన తెలంగాణ/నాంపల్లి :** దేశంలో మెట్రో నగరాల్లో పాదచారులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా ఫుట్‌పాత్‌లు తప్పనిసరిగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లో కూడా కూల్చివేయడం తగదంటూ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు నడకదారుల భద్రత కోసం ఫుట్‌పాత్‌లను యధావిధంగా ఉండేలా చూడాల్సిందిగా, కొత్తగా ఫుట్‌పాత్‌ల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా ఆదేశించింది. కానీ సుప్రీంకోర్టు ఉత్తర్వులను భేఖాతర్ చేస్తూ బల్దియా, ప్రైవేట్ వ్యక్తులు నబత్‌పహాడ్ బిర్లా మందిర్ ఆదర్శనగర్ కాలనీలో బిర్లా సైన్స్ మ్యూజియం వద్ద రోడ్డును ఏకపక్షంగా వ్యవహరించి కిరువైపులా ఫుట్ పాత్‌లను నిర్దాక్షిణ్యంగా నేలమట్టం చేశారు. రోడ్డు నిర్మాణం పేరిట కాలనీలో ఉన్న కిరువైపులా ఫుట్‌పాత్‌లను ఏకపక్షంగా, సుప్రీంకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి నేలమట్టం చేయడం ప్రజల్లో నిరసనలు భగ్గుమన్నాయి. ఈ చర్య సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కారణ కిందకి వస్తోంది. పాదచారుల భద్రత కోసం గత ఏళ్లుగా ఉన్న ఫుట్‌పాత్‌లను లేకుండా చేయడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. ఈ దిశగా స్థానికంగా చర్చనీయాంశమవుతోంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండానే బల్దియా, ప్రైవేట్ వ్యక్తులు దగ్గరుండి మరీ ఫుట్‌పాత్‌లు లేకుండా పడగొట్టేశారు. దీంతో పాదచారులు నడక ప్రమదకరంగా మారింది. ఈ విషయాన్ని బల్దియా వర్గాలకు పదే పదే చెబుతున్నాం కానీ ఈ దిశగా చర్యలకు ఉపక్రమించడం లేదని కాలనీవాసుల ఆవేదన ఇది. పక్కనే తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక పవిత్ర స్థలి బిర్లా మందిర్ (శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం) ఉంది. దేశ, విదేశాల నుంచి భక్తులు వేల సంఖ్యలో స్వామి వారిని ఆశీస్సుల కోసం వస్తుంటారు. ప్రతి రోజూతోపాటు శని, ఆదివారాల్లో వేలసంఖ్యలో భక్తులు నడక దారిని ఆలయానికి చేరుకుంటారు. పండుగలు, కొత్త ఎడాది, వైకుంట ఏకదాశి, సంక్రాంతి, ఇతర హిందూ పండుగ ఉత్సవాల్లో దేవుడి దర్శనం కోసం తండోపతండాలుగా వస్తున్నారు. కానీ వారికి కాలనీలో నడక సాగించడానికి ఫుట్‌పాత్‌లు సురక్షితం. తాజాగా కొందరు స్వార్థపరుల వత్తిడీ మేరకు ప్రజలకు అందుబాటులో ఉన్న ఫుట్‌పాత్‌లను నేలమట్ట ంచేయడం అత్యంత దారుణం, వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని పలువురు నిరసన గళం విప్పారు. తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, కర్నాటక, కేరళతోపాటు దేశ వ్యాప్తంగా భక్తులు శ్రీవారిని భక్తి పారశ్యంతో తరించడానికి వస్తుంటారు. దీంతో భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉన్న ఫుట్‌పాత్‌లను ఏకపక్షంగా నిబంధనలకు భిన్నంగా కూల్చివేయడం అత్యంత దారుణమని పలువురు నుంచి అభ్యంతకరాలు వ్యక్తమవుతోంది, ఈ విషయాన్ని బల్దియా వర్గాలు ఏ మాత్రం తీవ్రంగా పరిగణించకపోవడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట అని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తమవుతోంది. పాదచారుల బస్‌లు, కార్లు, ఆటోరిక్షాలు దిగి కాలి నడకన ఎంతో సౌకర్యంగా, సురక్షితంగా ఉన్న ఫుట్‌పాత్‌లను ఏకపక్షంగా పడగొట్టడం ఏ మాత్రం సబబుగా లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులపై వత్తిడీ తేస్తున్న కేవలం మొసలి కన్నీరు కారుస్తున్నారని స్థానికుల్లో తీవ్ర స్థాయిలో ఆగ్రహం వెళ్లగక్కారు.

- ఫుట్‌పాత్ నేలమట్టం చేసేన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



### ఏకపక్షంగా ఫుట్‌పాత్‌లను కూల్చివేశారు: ప్రమోద్‌బాయి

భక్తులకు ఎంతో సౌకర్యాంగా, వారి భద్రత కోసం నిర్మించిన ఫుట్‌పాత్‌లను తాజాగా అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు తమ స్వార్థం కోసం కూల్చివేశారు. ఈ విషయాన్ని బల్దియా వర్గాలపై వత్తిడీ తీసుకోస్తున్న ఫలితం లేదు. కాలనీలో నడక దారుల భద్రత, వారి సురక్షింగా రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లను ఏకపక్షంగా కూల్చివేయడం, ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లఘించడమే ...గత నాలుగు దశాబ్దాలుగా ఉన్న ఫుట్‌ఫాత్‌లను నిర్దాక్షిణ్యంగా నేలమట్టం చేయడం అత్యంత దారుణం..

### ఫుట్‌పాత్‌లను మళ్లీ పునరుద్ధరించాలి స్థానికులు

దేశ, విదేశాల నుంచి వస్తున్న భక్తుల భద్రత కోసం, వారు సురక్షింగా రాకపోకలు సాగించేందుకు వీలుగా కాలనీలో పలు చోట్ల ఫుట్‌పాత్‌లు రూపుదిద్దుకున్నాయి. ఇటీవలే రోడ్డు అభివృద్ధి పేరిట ప్రజలకు అందుబాటులో ఉన్న ఫుట్‌పాత్‌లను ఏకపక్షంగా కూల్చివేసి అందుబాటులో లేకుండా చేయడం ఏ మాత్రం సబబుగా లేదని కాలనీ వాసులు ఆగ్రహం వెళ్లగక్కారు. కాలనీలు, రహదారుల్లో తప్పనిసరిగా ఫుట్‌పాత్‌లు తప్పనిసరిగా ఉండాలి, పాదచారులు సురక్షి తంగా రాకపోకలు సాగించే వీలుగా మళ్లీ ఫుట్‌పాత్‌లను పునరుద్ధరించాలి. దీనికి బాధ్యులైన అధికారులు.. ప్రైవేట్ వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలి.

## ఎస్బీఐ ఫోర్త్ క్లాస్ ఉద్యోగులకు బ్యాక్ వేజస్ ఇవ్వాలి




**మన తెలంగాణ/హిమాయత్‌నగర్:** ఎస్బిఐ ఫోర్త్ క్లాస్ ఉద్యోగులకు బ్యాంక్ వేజస్ ఇవ్వాలని ఆల్ ఇండియా ఎస్బిఐ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంచాల రాజయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ సభ్యులతో కలసి ఆయన మాట్లాడారు. 1987లో ఎస్ బీఐ మేనేజ్‌మెంట్, యూనియన్‌తో కలిసి ఒప్పం దం చేసుకొని ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగంలో చేర్చుకున్నారని తెలిపారు. విధుల నుండి తొలగించే ముందు చట్ట ప్రకారం ఉద్యోగులకు నోటీసులు ఇవ్వాలని, కానీ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా 1997 మార్చి 31న విధుల నుండి తొలిగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రిటైర్డ్ అయ్యే వయస్సు వచ్చినప్పటికీ ఎస్బిఐ నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని వారు వాపోయారు. ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయస్థానం తమకు అనుకూలంగా తీర్పు వెలువరించిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్బిఐ యాజమాన్యం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమెట్టాడుతున్న ఉద్యోగులకు న్యాయం చేసి, తమ జీవితాల్లో వెలుగులు నింపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సమావేశం లో అసోసియేషన్ నాయకులు లింగం, ఎం.లివి, సాయి, రవి, కరుణాకర్, నారాయణ, దస్తయ్య పాల్గొన్నారు.

## కానాజిగూడలో వైద్య శిబిరం


**మన తెలంగాణ / అల్వాల్ :** శ్రీ ఆనంద శివ కామేశ్వరి ట్రస్ట్, జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కానాజీగూడలోని ఇన్సూరెన్స్ కాలనీలో ఉన్న శ్రీ ఆనంద శివ కామేశ్వరి ట్రస్ట్ సన్నిధానంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కిమ్స్ ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్, గైనకాలజి, పెడియాట్రిక్స్, జనరల్ ఫిజిషియన్ వైద్యులు, ప్రతి ఒక్కరికి బీపీ, సుగర్ పరీక్షించి మందులను కూడా ఉచితంగా అందజేశారు. హోలిస్టిక్ డెంటల్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ చేతన్ కుమార్, డాక్టర్ వందన ద్వారా దంత పరీక్షలు నిర్వహించారు. ఎస్.ఎం.ఎస్ సంస్థ అధినేత జూపల్లి మంజుల రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దాదాపు 150 మందికి పైగా ఈ శిబిరాన్ని సద్వినియోగ పరచుకున్నారు. ఈ సందర్భంగా మాతా శివ కామేశ్వరి ఆనందమయి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆమె అన్నారు. పూజలు, హోమాలు తదితర ధార్మిక కార్యక్రమాలతో పాటు నిరుపేదల కోసం కూడా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ట్రస్ట్ ప్రతినిధులు వీ.బీ.రామారావు, సేవా సభ్యులు సాహితీ, సంధ్య, అరుణ, ఝాన్సీ, శ్రీదేవి, రత్నమాల, కుమార్, మహేష్, పార్వతమ్మ, కోఆర్డినేటర్ బి.నర్సింగ్ రావు, కిమ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విక్రమ్ పాల్గొన్నారు.



### పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో

## రౌడీషీటర్ దారుణ హత్య

**మన తెలంగాణ/హైదరాబాద్:** నగరంలోని పహాడీ షరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ దారుణహత్యకు గురయ్యాడు. షాహీన్ నగర్‌లో 32 ఏళ్ల రౌడీ షీటర్ అమెర్ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. గతంలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముబారక్ షిగర్ హత్యలో రౌడీ షీటర్ అమెర్ నిందితుడుగా ఉన్నాడు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో వచ్చి అమెర్‌పై దాడి చేశారు. ఈ దాడిలో అమెర్ అక్కడి కక్కడే మృతి చెందాడు. పహాడీ షరీఫ్ పోలీసులు క్లూస్ టీమ్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలానికి మహేశ్వరం ఎసిపి జానకి రెడ్డి సందర్శించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు. గతేడాది జనవరి 12న మూబారక్ సిగార్ మర్డర్ కేసులో ఎ2గా అమెర్ ఉన్నాడు. మృతుడిపై అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్ నమోదు అయి ఉన్నట్టు సమాచారం. గతంలో ముబారక్ షిగర్ అనే వ్యక్తి హత్యలో అమెర్ ప్రమేయం ఉన్నట్టు స్థానికంగా తెలుస్తుంది. శనివారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో వచ్చి అమెర్‌పై దాడి చేశారు. అమెర్‌కు తీవ్రంగా గాయాలు కావడంతో సం ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ను రంగంలోకి దింపి ఆధారాలను సేకరించారు. ఘటనా స్థలం లో దొరికిన ఆధారాల అధారంగా నిందితులకోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు పోలీసుల దర్యాప్తులో ఉంది.



జాతీయ ఆర్ఎస్ఎస్ కార్యవర్గ సభ్యులు,, ముస్లీం రాష్ట్రీయ మంచ్ ప్యాట్రీన్ డాక్టర్ ఇంద్రేశ్ కుమార్‌ని పలువురు గౌరవప్రదంగా సత్కరించారు. తొలుత ఆయనకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు ఫిరాసత్ అలి భక్రీ ఇంద్రేశ్‌కి శాలువ కప్పి సన్మానించారు.

మన తెలంగాణ/నాంపల్లి

## అమిత్ లడ్డాకు అభినందనలు



**మన తెలంగాణ/గోషామహల్:** మహేష్ కో= ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా నియమితులైన అమిత్ లడ్డాను కాంగ్రెస్ నేత ఆర్ ఎ వినోద్‌కుమార్ పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఆర్ ఎ వినోద్‌కుమార్, సుభాష్ (లడ్డు) అభినందనలు తెలియజేశారు.

### అన్నిరంగాల్లో నైపుణ్యత చాటినప్పుడే

# విద్యార్థులకు ఉజ్వాల భవిష్యత్తు

- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్

**మన తెలంగాణ/నాంపల్లి:** నేటి పోటీ ప్రపంచం అన్ని రంగాల్లో నైపుణ్యత సత్తా చాటినపుడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మైనారిటీల సంక్షేమశాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ పేర్కొన్నారు. ఈ ఇదే స్ఫూర్తితో వారు తమ ప్రతిభాద్వారానే మున్ముందు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ఈమేరకు చిరాగ్‌అలిలేన్‌లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ 72వ వార్షికోత్సవాల వేడుకలకి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తొలుత ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభిస్తూ నేడు సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, టెక్నాలజీ ద్వారానే దేశం పురోగతి దిశగా ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక రంగాల్లో మరింత అవగాహన పెంచుకోని మున్ముందు బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోవాలని ఆకాంక్షించారు. ఇదే స్కూల్‌లో చదివిన అనేకమంది దేశ, విదేశాల్లో ఉన్నత హోదాలో ఉండటం అందరికి గర్వకారణమన్నారు. స్కూల్ ప్రిన్స్‌పాల్ బ్రదర్ ఆంటోని, కరస్పాండెంట్ బ్రదర్ జెకబ్, ప్రిన్స్‌పాల్ అపోలో ఆపోలీ పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభిన్న రకాల కళాంశాల ప్రదర్శనలు ఆద్యంతం సభీకులను ఆనందడోలికల్లో ముంచెత్తాయి. సంగీత విభావరి కార్యక్రమం పిల్లలను ఉర్రూతలూగించాయి. ఖవ్వాలి గీతాలు వారిని అలరించాయి. వివిధ పాటలకనుగుణంగా పిల్లలు అద్భుతంగా నృత్యవిన్యాసాలు ఆద్యంతం మంత్రముగ్దుల్ని చేశాయి, స్కూల్ ఉపాధ్యాయులు అజీత్‌కుమార్, సంపత్‌కుమార్, బ్రిడ్జి మోహన్, రమేశ్, శ్రీధర్, బాల్ రెడ్డి, దీప్తి జైస్వాల్, సునీత మారియా పలువురు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ఆలయాల్లో పూజలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయి: మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మన తెలంగాణ/అల్వాల్:** మల్కాజ్గిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధి ఈస్ట్ కాకతీయ నగర్‌లోని శ్రీ విజయ గణపతి, శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ, నాగదేవత, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మహాలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు స్థానిక ప్రజలలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సహదేవ్, శివరాం ప్రసాద్, హరిశంకర్, విజయ లక్ష్మి, శ్రీనివాస్ శర్మ, పెంటయ్య, శ్రీనివాసన్, మల్లేష్, లక్ష్మమ్మ, సరస్వతి, శుభాశిని తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, హేమంత్ రెడ్డి, తులసి, సురేష్, చిందం శ్రీనివాస్, శివగౌడ్, సర్వేశ్ యాదవ్, సంపత్ యాదవ్, పేపర్ శీను తదితర స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.



## వృత్తి ద్వారా రోగుల ప్రాణాలను కాపాడుతున్న వైద్యులకు అవార్డుల ప్రదానం




**మన తెలంగాణ/నాంపల్లి:** వైద్య, విద్యరంగాల్లో చాన్నాళ్లుగా విశిష్ట సేవల ద్వారా రోగుల ప్రాణాలను కాపాడుతున్న వైద్యులు, ఇతరులకు అవార్డుల ప్రదానం కనుల పండుగగా జరిగాయి. చాన్నాళ్లుగా రోగులకు తమ అమూల్యమైన సేవలందిస్తున్నందుకు పురస్కారాల అందజేసే కార్యక్రమానికి ఆదివారం సాయంత్రం ఫేంసిటీ ఆస్పత్రి వేదికైనది. చిన్నారులు., మహిళలకు వ్యాధుల నివారణకి, వారి ప్రాణాలను కాపాడేందుకు 24 గంటలపాటు వైద్య సేవలందిస్తున్న వారికి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అహ్మద్ అలి ఖాన్ చేతులమీదుగా పలువురు వైద్యులు. ఇతరులు అవార్డులు స్వీకరించారు. ఆపదలో వస్తున్న రోగులకు మానవీయ దృష్టిలో నాణ్యమైన వైద్యసేవల ద్వారా వారి ప్రాణాలను కాపాడటం వారి వృత్తి అని పేర్కొన్నారు. తమ వృత్తిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వివిధ వ్యాధిగ్రస్థుల ప్రాణాలను రక్షణే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. వైద్య నోబెల్ వృత్తి అని, వైద్య సేవలకు వేల కట్టలేమని, వైద్యులు, సిబ్బంది తమ వృత్తితో రోగులకు ప్రాణాలు కాపాడే దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆసిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బస్తీమే చాయ్ నాష్టా కార్యక్రమం

▸▸ ఇసామియాబజార్ బస్తీలో ఆర్వీ మహేందర్‌కుమార్ పాదయాత్ర



**మన తెలంగాణ/గోషామహల్:** గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని ఇసామియాబజార్ బస్తీలో గోషామహల్ బిఆర్ఎస్ ఇంచార్జి, తెలంగాణ ఉద్యమనేత ఆ ర్వీ మహేందర్‌కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆదివారం గ న్‌ఫౌండ్రి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు జి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు బద్రి నేతృత్వంలో బస్తీమే చాయ్ నాష్టా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ బిఆర్ఎస్ ఇంచార్జి ఆర్వీ మహేందర్ కుమార్, యువ నాయకులు మీసాల క్రాంతిలు పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గోవింద్ టిఫిన్ సెంటర్ వద్ద నాష్టా చేశారు. అనంతరం వారు ఇసామియాబజార్ బస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్వీ మహేందర్‌కుమార్ ఈ సందర్భంగా బస్తీ వా సులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, అమర్, రూపేష్, జగదీష్ గుప్తా, శ్రీనివాస్ చారి, కిషోర్ గుప్తా, నవీన్ వ ర్మ, కిశోర్, ఎర్ర రవికుమార్, సునీల్‌సింగ్, సందీప్ కావేటి, శివ, జి నవీన్ పాల్గొన్నారు.

## దైనందిన జీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవాలి



**మన తెలంగాణ/గోషామహల్:** బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ దివ్యస్ఫూర్తితో వసుధైక ఫౌండేషన్ ఫౌండర్ పీరం నాగేంద్రం మార్గ దర్శకత్వంలో పిల్లలకు ధ్యానం పరిచయం చేయడంతో పాటు వారిలోని అన్నిరకాల నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా బాలోత్సవం=2 కార్యక్రమం నిర్వహిం చారు. సుభాష్ పత్రీజీ చెప్పినట్లే జీవితంలో ఆటలు, పాటలు, చదువులు, పనులు, ధ్యానము అన్నీ ఉండాలని బాలోత్సవంలో పాల్గొన్న అతిథులు పే ర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు, పెద్దలతో ధ్యానం చేయించి, ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను క్లుప్తంగా వివరిం చారు. వసుధైక ఫౌండేషన్ ప్రముఖ సభ్యులు ప్రతిభ నిర్వహణలో వసుధైక ఫౌండేషన్ ఆర్గనైజర్స్ లక్ష్మి, బ్రహ్మజల నిర్వహణలో చిన్నారులు కూచి పూ డి, జానపద నాట్యం ప్రదర్శించి ఆహూతులను అలరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి వసుధైక ఫౌండేషన్ ప్రశంసా పత్రాలు అందజేశారు.



పోచమ్మ బస్తీలో కొలువుదీరిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బస్తీవాసులు పుష్పాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రాథమిక విద్యాశాఖ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులు, అంబేద్కర్ వాది కెఆర్ రాజకుమార్ అంబేద్కర్ ప్రతిమకు పూలదండ వేసి నివాళులర్పించారు.

—మన తెలంగాణ/నాంపల్లి

## ఐఎఫ్ఎల్ఎస్ ఫైనాన్సియల్ సర్వీస్ 9వ బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**మన తెలంగాణ/పేట్ బషీరాబాద్:** ఆదివారం రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఐ.ఎఫ్.ఎల్.ఎస్. ఫైనాన్సియల్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి హైదరాబాద్ లోని 9వ బ్రాంచ్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కె.యం. గౌరీష్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మహిళా నాయకురాలు కల్పన అలాగే బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, అభిమానులు, యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ సురేష్, జోనల్ హెడ్ లక్ష్మణరావు, జీడిమెట్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణ్ వర్మ, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మన తెలంగాణ/అల్వాల్:** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ సూర్య నగర్ కాలనీలో శ్రీనివాస్ స్వామి నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్, వెంకటాపురం కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి సబితా అనిల్ కిషోర్ గౌడ్లతో కలిసి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వామిని దర్శించుకొని, భక్తుల సంక్షేమం, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, రాజేందర్, శరణగిరి, ప్రశాంత్, పవన్, రేవంత్ రెడ్డి తదితరులు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## గోవింద్‌రావుకి సన్మానం



**మన తెలంగాణ/గోషామహల్:** మహేష్ బ్యాంక్ కో= ఆపరేటివ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గోవింద్‌రావుని బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆదివారం బిఆర్ఎస్ నాయకులు హెచ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు పవన్‌కుమార్, సంఘ సేవకులు రమేష్ తదితరులు గోవింద్‌రావుని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



లోయర్ ధూల్‌పేట్‌లోని శ్రీ సంతోషి మాత ఆలయంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సతీష్ గురుస్వామి, రోహన్ ఆర్ట్స్ అధినేత ఆచంట వెంకట్‌రావు (ఆచంట నాని), మనోజ్ బిరాద ర్, రాజ్‌కుమార్ సింగ్, గణేష్ సింగ్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

—మన తెలంగాణ/గోషామహల్

## అయ్యప్ప స్వాములకు సేవ చేయడం అదృష్టం

▸▸ అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్




**మన తెలంగాణ/కూకట్‌పల్లి:** అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు సేవ చేయడం ప్రతీ ఒక్కరి అదృష్టమని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ దీనబంధుకాలనీలోని గ్లోబల్ మాడల్ స్కూల్లో శ్రీధర్మశాస్త అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 01 నుంచి రాత్రి 8 నుంచి 10 గంటల వరకు అయ్యప్ప స్వాముల అల్పాహారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా మాల ధరించిన స్వాములతో పాటుగా సివిల్ స్వాములు సైతం అల్పాహార కార్యక్రంలో దాతలుగా చేరి స్వాములకు సేవ చేస్తున్నారు. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో అవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ హాజరై స్వాములకు అల్పాహారం నిర్వహిస్తున్న దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ నెల 21వరకు జరిగే అల్పాహార కార్యక్రమం కొనసాగుతుందని స్వాములతో పాటుగా దాతలు ముందుకు రావాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రదాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ రాష్ట్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో అవోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్టా రవి కుమార్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వందనపు శిల్ప జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, వాన రఘు వంశీ, గురుప్రసాద్, సాయి, నాగరాజు, ప్రవీన్, స్వామి, సతీష్, దారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ల పునఃర్విభజన శాస్త్రీయబద్ధంగా లేదు.. పునరాలోచించాలని టిడిపి ఫిర్యాదు



**మన తెలంగాణ/కేపీహెచ్‌బి:** జీహెచ్ఎంసీ వార్డుల పునః ర్విభజనలో భాగంగా పేద, మధ్యతరగతి ప్రజల కోసం నిర్మించిన హౌసింగ్‌బోర్డు కా లనీ డివిజన్‌ను శాస్త్రీయత లేకుండా మూడు డివిజన్‌లు గా విభజించారని డివిజన్ టీడీపీ నాయకులు షేక్‌సతార్ ఆక్షేపించారు. ఈ మేరకు మూసాపేట సర్కిల్ కార్యాలయంలో డివిజన్‌ల పునర్విభజనపై లిఖిత పూర్వక పిర్యాదు చేశారు. కేపీహెచ్‌బి డివిజన్‌లోని ఈ డబ్ల్యూస్ , ఎల్‌ఐజి, ఎంఐజి, హెచ్ఐజిలలో విభజించకుండా ఒకే డివిజన్‌లో ఉండేలాచూడాలని సూచించారు. ఇప్పటికే వాటర్ డ్రైనేజీ, ట్రాక్, అక్రమ కట్టడాలు, ఇళ్ళ మధ్య వైన్‌షాపు, హాస్టల్స్‌లతో అంబులెన్స్ ల రాకపోకలకు కూడా దారి లేకుండా ఇబ్బందికరంగా అసౌకర్యంగా మారి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకాని, ప్రభుత్వ ఆసుపత్రికాని లేక ఇబ్బందికరంగా ఉన్న కేపీహెచ్‌బీ కాలనీని మూడు డివిజన్‌లుగా మార్చడం వల్ల కార్పొరేటర్ల సంఖ్య పెరుగుతుందే తప్ప ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందా అని షేక్ సత్తార్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేతినేని కిషోర్, కొల్లూరి శ్రీనివాసులు, జంపని సాయి, భాషా, రసూల్,సాయిచందు తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ ప్రధాన రోడ్డుపై ఎంవిఎస్ఆర్ కళాశాల బస్సుల అక్రమ పార్కింగ్

▸▸ ఇబ్బందికరంగా వాహనాల రాకపోకలు




**మన తెలంగాణ/ బాలాపూర్:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో గల ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సులను బడంగ్‌పేట్,నాదర్‌గుల్ ప్రధానరోడ్డుపై అక్రమంగా పార్క్ చేస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే ఈ రోడ్డుపై డివైడర్‌తో పాటు స్పీడ్‌బ్రేకర్లు సైతం లేకపోవడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయని,ఇది చాలదు అన్నట్లుగా కళాశాల యాజమాన్యం తరచూ పదుల సంఖ్యలో బస్సులను తమ ఇష్టానుసారంగా రోడ్డుపై అక్రమంగా పార్క్ చేస్తుండడంతో తమ ఇబ్బందులు మరింతగా పెరిగాయని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు విస్తరణ పనులు కొనసాగుతున్న కారణంగా నాదర్‌గుల్ వద్ద ఈ రోడ్డు పూర్తిగా మూసివేయబడి ఉందని,మధ్యలో తమ బస్సులను కళాశాల యాజమాన్యం రోడ్డుపై అక్రమంగా పార్కింగ్ చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు.పూర్తిగా ప్రైవేటు వాహనాలైన బస్సులను తమ కళాశాల ప్రాంగణంలో పార్కింగ్ చేసుకోవాల్సింది పోయి ఇతరుల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగించే విధంగా కళాశాల యాజమాన్యం ఇష్టానుసారంగా రోడ్డుపై నిలుపుదల చేయడంపై పలువురు వాహనదారులతో పాటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా కళాశాల యాజయాన్యం తమ బస్సులను రోడ్డుపై కాకుండా కళాశాల ప్రాంగణంలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని,లేనిపక్షంలో వారిపై సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని ఈ సందర్భంగా పలువురు స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## తొలితరం దళిత ఉద్యమ రూపకర్త నాగయ్యకు ఘన నివాళి



**మన తెలంగాణ/గోషామహల్:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అంబేద్కర్), ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఆదివార ం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలితరం దళిత ఉద్యమాల రూపకర్త, ప్రముఖ అంబేద్కర్ వాది డాక్టర్ కె నాగయ్య 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలుగు రాష్ట్రాల చీఫ్ కో= ఆర్డినేటర్ టి పద్మా రావు, ప్రముఖ సంఘ సేవకులు, లతా రాజు ఫౌండేషన్ చైర్మెన్ కె కె రాజు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్‌కుమార్, బిఎస్పీ నాయకులు ఎస్ ఎల్లన్న, బౌద్ధ సంఘం నాయకులు పివి రత్నం, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు జి వెంకటస్వామి, మాల విద్యావంతుల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నిమ్మ బాబూరావు, దళిత సంఘాల నాయకులు బాపనపల్లి ప్రమోద్‌కుమార్, దుప్పాడ అప్పలరాజు, సొతిరి వినయ్‌కుమార్, ఎం దుర్గాప్రసాద్, జి వినయ్‌కుమార్, ఎస్ జె విజయ్ కృష్ణ, సిఆర్ మునిస్వామి, మోహన కృష్ణ, జోసెఫ్ తదితరులు పాల్గొని దివంగత నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను కీర్తించారు.



# మన తెలంగాణ

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



www.manatelangana.news

సోమవారం 15, డిసెంబర్ 2025

1 పేజీ




## ఆశీర్వదించిన ప్రజలకు అండగా నిలవాలి

**అహ్మదీపూర్ సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్‌ను అభినందించిన మాజీ మంత్రి హరీశ్ రావు**



**మన తెలంగాణ / గజ్వేల్ :** తెలంగాణ తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అహ్మదీపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బ్యాగరి ప్రభాకర్ విజయం సాధించిన విషయం విదితమే. ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, వార్డు మెంబర్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని మాజీ మంత్రి హరీష్ రావు అభినందించారు. ఆశీర్వదించిన ప్రజలకు అండగా నిలవాలని, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన అహ్మదీపూర్ పంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన ప్రభాకర్ సమీప ప్రత్యర్థి పై 352 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది రాజిరెడ్డి, పాల రమేష్ గౌడ్, అహ్మద్, నిజాముద్దీన్, చాడ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎన్నికల సాధారణ పరిశీలకురాలు భారతి లక్ష్మి నాయక్**



**మన తెలంగాణ/మనోహరాబాద్:** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్ మనోహరాబాద్ మండలం కాళ్లకల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిద్దెల యాదగిరికి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు



**మన తెలంగాణ సిద్దిపేట అర్బన్:** ఈటి టెక్ ఎక్స్ ఎక్స్పో బ్రెయిన్ ఫీడ్ కార్యక్రమం స్కూల్ ఫస్ట్ యాప్, ట్రస్మా సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎక్స్పో ను ఆరంభించారు. ఈ సందర్భంగా డి ఎస్ ఎం స్కూల్ సిద్దిపేట కరస్పాండెంట్ మిద్దెల యాదగిరికి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. వీరు ట్రస్మా జాయింట్ సెక్రెటరీ గా సేవలు అందిస్తూ ఈ సందర్భంగా ట్రస్మా సభ్యులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమాలు డా. జె. ఎస్. పరంజ్యోతి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు. మిద్దెల యాదగిరి గత 34 ఏళ్లుగా సిద్దిపేటలో పాఠశాల నడుపుతూ విద్యారంగంలో ఎంతో కృషి చేస్తూ ఉన్నారు.వీరి వద్ద చదువుకున్న వారు ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడినారు.గతంలో మిద్దెల యాదగిరి పలు పురస్కారాలు అందుకున్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి



**మన తెలంగాణ / నారాయణఖేడ్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఖేడ్ నియోజకవర్గంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డుసభ్యులను గెలిపించుకోవాలని ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం నియోజకవర్గంలోని ర్యాకల్ గ్రామంలో గణేష్ భూషణం కత్తెర గుర్తు, తుర్కాపల్లి గ్రామంలో కుమ్మరి రమేష్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న ఏ ఒక పని చేయలేదని ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాండ్ పేపర్ రాసి ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మి బాయిరవీందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాల్‌రెడ్డి, అఖిల్, ద్యానిల్ అప్పురావు, మారుతిరావు, శేఖర్‌రావు, హన్మంత్, భూమయ్య, అంజిరెడ్డి, సాయాగౌడ్, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి**



**మన తెలంగాణ/ గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామ సర్పంచ్ గా ఇటీవల భారీ మెజార్టీ తో గెలుపొందిన అశోక్ రెడ్డిని ఆదివారం ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది అశోక్ రెడ్డి పిడిచేడ్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం అభినందనీయం అన్నారు. ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు. ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు.

# పాపన్నపేటలో ప్లాస్టిక్ నిషేధం

- కాగితాలకే పరిమితం!
- 51 మైక్రాన్లలోపు నాణ్యతలేని ప్లాస్టిక్‌తో
- నిండిపోయిన సంతలు, హోటళ్లు, దుకాణాలు
- సంతల నుంచి దేవాలయాల వరకూ ప్లాస్టిక్
- అధికారుల నిర్లక్ష్యం, ప్రజల ఆరోగ్యంపై ముప్పు!
- మాంసం దుకాణాల్లో నాణ్యతలేని కవర్లతో ప్రజారోగ్యానికి ముప్పు
- తనిఖీలు శూన్యం జరిమానాలు గల్లంతు!
- పంచాయతీ–మండల అధికారులపై ప్రజల ఆగ్రహం

ప్లాస్టిక్‌తోనే రోజువారీ జీవనం





**మన తెలంగాణ/పాపన్నపేట:** ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించినా, పాపన్నపేట మండలంలో మాత్రం నిబంధనలు అమలుకావడం లేదు. 51 మైక్రాన్ల కన్నా తక్కువ నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు సంతలు, హోటళ్లు, కిరాణా దుకాణాలు, విచ్చలవిడిగా వాడుతున్నారు. అమలుకాని నిబంధనలు కనిపించని అధికారులు ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాల్సిన మండల, పంచాయతీ స్థాయి అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రస్తుతం పూర్తిగా నీరుగారిపోయాయని ప్రజలు వాపోతున్నారు.

### సంతల నుంచి మాంసం దుకాణాల వరకూ ప్లాస్టిక్ దండయాత్ర

మండలంలో వారానికి ఒకసారి జరిగే సంతలలోనే కాకుండా, నిత్యావసర సరుకులు, కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, చికెన్, మటన్ దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా పెరిగింది. ముఖ్యంగా మాంసాహార విక్రయాల్లో నాణ్యతలేని కవర్లు వాడటం ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోంది. పాపన్నపేట మండల కేంద్రంతో పాటు ఏడుపాయల వనదుర్గ భవానీ దేవస్థానం పరిసరాలు, ఇతర గ్రామాల్లోనూ ప్లాస్టిక్ వినియోగం తగ్గడం లేదు. దేవాలయాల వద్ద కూడా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు దర్శనమిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

చల్లని పానీయాలు ప్లాస్టిక్ గ్లాసుల్లో వడ్డించడం,ఫంక్షన్లలో ప్లాస్టిక్ ప్లేట్లు, వాటర్ గ్లాసులు వినియోగించడం, పార్సిల్లు ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వడం సాధారణమైంది. 51 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ వాడకూడదనే నిబంధనలను ఎవరూ పట్టించుకోవడం లేదు.

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే పర్యావరణ, ఆరోగ్య ప్రమాదాలపై అధికారులు మౌనం పాటిస్తున్నారు. తనిఖీలు లేకపోవడం, జరిమానాలు విధించకపోవడంతో వ్యాపారులు నిబంధనలను ధిక్కరిస్తున్నారు.

### జిల్లా యంత్రాంగం స్పందించాలనే డిమాండ్

ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకుని ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు కఠినంగా అమలు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బెజ్జంకి మండల సర్పంచులు వీరే







**మన తెలంగాణ/బెజ్జంకి :** ఉత్కంఠంగా సాగిన స్థానిక ఎన్నికల లెక్కింపులో కొన్ని గ్రామాల్లో రిటర్నింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ఫలితాలకోసం వేచి చూడవలసిన పరిస్థితి నెలకొంది. మండలంలో 24 గ్రామ పంచాయతీల గాను నరసింహుల పల్లె గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా 23 గ్రామ పంచాయతీల ఎన్నికలు ఆదివారం చెదురు ముదురు సంఘటనలు చోటు చేసుకోగా పోలీసుల జోక్యంతో లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. మండలంలో 24 గ్రామ పంచాయతీలలో బెజ్జంకి సర్పంచ్ గా బొల్లం శ్రీధర్ (బీఆర్ఎస్), తలారివని పల్లె సర్పంచ్ గా గరికోట సురేష్ (కాంగ్రెస్), ముత్తన్నపేట సర్పంచ్ గా గుర్రాల అనురాధ ( కాంగ్రెస్), బెజ్జంకి క్రాసింగ్ సర్పంచ్ గా చిట్టంపల్లి రవళి (కాంగ్రెస్), పోతారం సర్పంచు గా సింగిరెడ్డి రాజేందర్ (కాంగ్రెస్), గుగ్గిళ్ళ సర్పంచ్ గా మల్లయ్య (బీఆర్ఎస్), రామ్ సాగర్ సర్పంచ్ గా ఇంగళ లక్ష్మి (కాంగ్రెస్), రేగులపల్లి సర్పంచు గా జంగిలి లక్ష్మి (కాంగ్రెస్), చిలాపూర్ పల్లి సర్పంచ్ గా ఎర్రవెల్లి శ్రీనివాస్ (బీఆర్ఎస్), గుండారం సర్పంచ్. తాళ్ళపల్లి భీమయ్య (బీఆర్ఎస్), పేరక బండ సర్పంచ్ గా కర్రవుల స్వప్న (ఇండిపెండెంట్) , తోటపల్లి సర్పంచ్ గా జుట్టు అశ్విని (బీఆర్ఎస్) దేవక్కపల్లి సర్పంచ్. నేరెళ్ల వెంకటలక్ష్మి (బీఆర్ఎస్), గూడెం సర్పంచ్ గా గూడెల్లి శ్రీకాంత్ (కాంగ్రెస్), వీరాపూర్ సర్పంచ్ గా చిలుముల సతీష్ (ఇండిపెండెంట్) , చిలాపూర్ సర్పంచ్ గా శానగొండ స్వరూప (కాంగ్రెస్), తిమ్మయ్యపల్లి సర్పంచ్ గా దానబోయిని సత్తవ్వ (బీఆర్ఎస్), వడ్లూర్ సర్పంచ్ పులి రమేష్ (కాంగ్రెస్), నరసింహులపల్లి సర్పంచ్ గా జెట్టి రమేష్ (ఏకగ్రీవం), లక్ష్మీ పూర్ సర్పంచ్ గా ముక్కిస కవిత (కాంగ్రెస్) , కళ్ళపెల్లి సర్పంచ్. మోహన్ (బీఆర్ఎస్), గాగిల్లాపూర్ సర్పంచ్ గా ఎర్రల జానకి (కాంగ్రెస్), బేగంపేట సర్పంచ్ గా ఏల విజయ (ఇండిపెండెంట్) , దాచారం సర్పంచ్ గా బైరి మానస (కాంగ్రెస్)లు గెలుపొందారు. మండలంలోని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పై చేయి సాధించింది. 24 గ్రామ పంచాయతీల గాను కాంగ్రెస్ పార్టీ 12 . బీఆర్ఎస్ 8. ఇండిపెండెంట్ 4. సాధించారు. బీఆర్ఎస్ నాయకుడి మల్లేశం పై ఇండిపెండెంట్ అభ్యర్థి కర్రేవుల స్వప్న ఒక్క ఓటు తేడాతో గెలిచింది. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు రావు స్వగ్రామం తోటపల్లి గ్రామంలో సర్పంచ్ , ఉపసర్పంచ్ లు బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు.

## వీరే ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు

**మన తెలంగాణ సిద్దిపేట అర్బన్ సిద్దిపేట రూరల్:** రెండవ విడత ఎన్నకల్లో భాగంగా సిద్దిపేట రూరల్ గ్రామాలలో సర్పంచ్ లుగా గెలుపొందినవారిలో చింతమడక గ్రామ సర్పంచ్ గా మోతుకు సుమలత శంకర్, మాచాపూర్సర్పంచ్ గా గుమ్మడి బాలరాజు , తోర్నాల గ్రామ సర్పంచ్ గా అర్వపల్లి పద్మావతి గోపీనాథ్ రెడ్డి , సీతారాం పల్లి గ్రామ సర్పంచ్ గా రత్నాకర్ , బందపర్లపల్లి సర్పంచ్ గా నాగరాజు వెంకటాపూర్ దేవేందర్ బుస్సాపూర్ సర్పంచ్ గా బాలా రెడ్డి, బచ్చాయపల్లె సర్పంచ్ గాదుర్గం ప్రేమలత యాదగిరి , చిన్న గుండవెల్లి సర్పంచ్ గా మెరుపుల వీరేందర్ గౌడ్ , రాంపూర్ సర్పంచ్ గా కోదూరి మమతా రాజు , రావురుకుల సర్పంచ్ గా బట్టు తిరుపతి, పుల్లూరు సర్పంచ్ గా కొంచెం లత వెంకట్ యాదవ్ , రాఘవాపూర్ సర్పంచ్ గా గ్యార పద్మ శ్రీనివాస్, ఇర్కోడ్ సర్పంచ్ గా ఘణపురం కృష్ణ లు, నారాయణరావు పేట మండలంలో ఇబ్రహీంపూర్ సర్పంచ్ గా కుంభాల లక్ష్మీ రాఘవరెడ్డి , మాట్లిస సర్పంచ్ గా పొన్నాల భాగ్యమా సత్తయ్య , గుర్రాల గొంది సర్పంచ్ గా ఆకుల స్వప్న సతీష్ , బంజేరుపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి యాడ భార్గవి చెందు , శేఖర్ రావు పేట సర్పంచ్ గా మునిగెల రాజు , లక్ష్మీ దేవిపల్లి సర్పంచ్ గా పోతుల రమేష్ , కోదండ రావుపల్లి సర్పంచ్ గా గ్యరపాక పద్మ నారాయణరావుపేట సర్పంచ్ గా బొంగురపు ఎల్లారెడ్డి మల్యాల సర్పంచ్ గా ధోతి రఘు జక్కాపూర్ సర్పంచ్ గా గోపాలపురం భాను గెలుపొందారు. సిద్దిపేట అర్బన్ మండలం 11 గ్రామాలలో గెలిచిన సర్పంచ్ లుగా నాంచార్ పల్లి సర్పంచ్ గా పురమాండ్ల నరసింహారెడ్డి ఎల్లుపల్లి పూల బాలకృష్ణ రెడ్డి , బక్రీ చెప్యాల సర్పంచ్ గా జక్కుల శ్రీలత శ్రీనివాస్ కిష్టాసాగర్ సర్పంచ్ గా మౌనిక నరేందర్ రెడ్డి , బూరుగుపల్లి సర్పంచ్ గా బాలయ్య , మందపల్లి సర్పంచ్ గా పన్యాల అర్చన శ్రీనివాస్ రెడ్డి , వెల్కటూరు సర్పంచ్ గా బొల్లు లక్ష్మి , మిట్టపల్లి సర్పంచ్ గా చింతల శ్రీనివాస్ , ఏన్సనిపల్లి సర్పంచ్ గా నాగుల స్రవంతి ప్రశాంత్, తడకపల్లి సర్పంచ్ గా తోదెంగల్ వెంకట్ పొన్నాల గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి అమ్ముల వెంకయ్య గెలుపొందారు.

# కాంగ్రెస్‌లోనే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

*** వంటిమామిడి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొడిత్యాల ప్రభాకర్ గుప్త**

**మన తెలంగాణ/ ములుగు:** కాంగ్రెస్ పార్టీలోనే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని వంటిమామిడి మార్కెట్ కమిటీ ఉపాధ్యాక్షుడు కొడిత్యాల ప్రభాకర్ గుప్త ధీమావ్యక్తం చేశారు. గ్రామాల్లో గెలుపొందిన కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్,వార్డు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం బహిలంపూర్ లో ఏర్పాటుచేసిన ఓ సమావేశంలో ప్రభాకర్ గుప్త మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా శ్రమించాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ,పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టి అమలు పరుస్తున్న పథకాలను గూర్చి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని శ్రేణులకు ఆయన సూచించారు. రాబోవు ఎంపిటీసి,జెడ్పిటిసి ఎన్నికలకు శ్రేణులు సంసిద్ధం కావాలని పేర్కొన్నారు. ఎన్నిక ఏదైనా ఇక గెలుపు కాంగ్రెస్ పక్షంగా ఉంటుందని ప్రభాకర్ గుప్త ధీమావ్యక్తం చేశారు.

## అందోల్ మండలంలోని ఎన్నికల ఫలితాలు

**మనతెలంగాణ/జోగిపేట:** అన్నాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి సింగూర్ మల్లేశ్వరి విజయంసాధించారు. చింతకుంట కాంగ్రెస్ అభ్యర్థి కోల నాగరాజు, మన్సాన్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి రవిందర్, రోళ్లపాడ్ కాంగ్రెస్ అభ్యర్థి అంజమ్మ, కిచ్చన్నపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గజేందర్‌గౌడ్, ఎర్రారం బీఆర్ఎస్ అభ్యర్థి తలారి యాదమ్మ, రాంసాన్‌పల్లి కాంగ్రెస్ పండుగ హన్మంత్, కన్సాన్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి సునితమహిపాల్, తాలెల్మ కాంగ్రెస్ అభ్యర్థి సునితఅశోక్, నేరెడిగుంట బీఆర్ఎస్ అభ్యర్థి ఒగ్గ సాయికిరణ్, బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి వైదేహి, అక్సాన్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సార మధుమతి, తాడ్మన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్‌రెడ్డి, నాదులాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లోల్ల అనిత, కోడెకల్ కాంగ్రెస్ అభ్యర్థి కలాలి లక్ష్మి, డాకూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుగారి వసంత్‌రెడ్డి, మాసాన్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి బంటు సత్యనారాయణ, పోతిరెడ్డిపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి విజయ, కొండారెడ్డిపల్లి కాంగ్రెస్ అభ్యర్థి పూజామాణిక్యం, సంగుపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రారెడ్డి, అల్మాయిపేట కాంగ్రెస్ అభ్యర్థి దుర్గాప్రసాద్, చందంపేట బీఆర్ఎస్ అభ్యర్థి చంద్రకళ, సాయిబాన్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి మల్లేశం, పోసానిపేట కాంగ్రెస్ అభ్యర్థి గంట గోపాల్, కొండారెడ్డిపల్లి తాండాలో బీఆర్ఎస్ అభ్యర్థి ఓంసింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో 14 స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలుపొందగా బీఆర్ఎస్ మద్దతుదారులు 11 మంది గెలుపొందారు.

## వికారాబాద్ జిల్లాలో రెండో విడత పోలింగ్‌లో

# కాంగ్రెస్ ఆధిక్యం

రెండో స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్

- మొత్తం 175 సర్పంచ్ స్థానాల్లో 85 చోట్లలో కాంగ్రెస్ కైవసం

**మన తెలంగాణ వికారాబాద్ జిల్లా బ్యూరో:** వికారాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించింది. జిల్లాలోని వికారాబాద్ నియోజకవర్గంలో బంట్వా రం, మోమిన్ పేట్, మర్పల్లి, వికారాబాద్, ధరూర్, కోట్ పల్లి, చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబు పేట మండలం కలుపుకొని మొత్తం ఏదు మండలాల్లో 155 సర్పంచ్ స్థానాలకు, 1226 వార్డులకు ఆదివారం ఉదయం నుంచే పోలింగ్ నిర్వహించారు. ఏదు మండలాల్లో మొత్తం 175 గ్రామ పంచాయతీలు, 1520 వార్డులు ఉన్నాయి. ఇప్పటికే 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. 175 సర్పంచ్ స్థానాల్లో 20 మంది సర్పంచ్‌లు,1520 వార్డు సభ్యులలో 294 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. వెలువడిన ఫలితాల్లో అన్ని కలుపుకొని కాంగ్రెస్ పార్టీకి 85, బీఆర్ఎస్‌కు 65, బీజేపీ 15, స్వతంత్రులు 10 మంది చొప్పునా ఆయా పార్టీల మద్దతు దారులు 175 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలు దక్కించుకున్నారు.



## ఆర్ఎంఎల్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం



**మన తెలంగాణ/మేడ్చల్:** మేడ్చల్ ఇండస్ట్రియల్ లోని ఆర్ఎంఎల్ కార్మికులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. రాణే ఇంజన్ వాల్స్ కంపెనీగా ఉన్నపుడు కార్మికుల అభివృద్ధి కోసం యూనియన్ అధ్యక్షులు, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశారని కార్మికులు గుర్తు చేశారు. కార్మికులకు జీతాలు పెంచేందుకు మర్రి రాజశేఖర్ రెడ్డి కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కంపెనీలో పని చేసిన కార్మికులకు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి బాగోగులు చూసుకుంటున్నారని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభు ప్రభాకర్, ఆర్ఎంఎల్ యూనియన్ జనరల్ సెక్రటరీ నరసింహ చారి, ఆర్ఎంఎల్ యూనియన్ బిఆర్‌టియు అడ్వైజర్ రమేష్, నాగరాజ్ గౌడ్, ఆర్ఎంఎల్, బాడీ మెంబర్స్ వెంకట్రావు, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, గోపాల్ సురేష్, వెంకటేశ్వరరావు, సుదర్శన్, రాజేశ్వర్, ఆర్ఎంఎల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ యాదగిరి, షీలా ఫోం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ సిరాజుద్దిన్, శ్రీనాథ్, ఆర్ఎంఎల్ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మలివిడతలోనూ

# కాంగ్రెస్‌దే పైచేయి..

- గట్టి పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
- పలు స్థానాల్లో బోణీ కొట్టిన బిజేపి
- స్వస్థలాల్లో ఓటుహక్కు వినియోగించుకున్న కొండా, సబిత తదితరులు
- వికారాబాద్ జిల్లాలోనూ హస్తందే హవా
- 175 స్థానాలకుగాను కాంగ్రెస్ 85, బిఆర్ఎస్ 65, బిజేపి 15, ఇతరులు 10

**మన తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా :** మలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పైచేయి సాధించింది. బిఆర్ఎస్ సైతం గట్టి పోటీ ఇచ్చింది. బిజేపి పలు స్థానాలను కైవసం చేసుకుంది. రంగారెడ్డి జిల్లాలోని ఏడు మండలాల్లో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. కాగా ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. హోరాహోరీ పోరులో బిఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చింది. బిజేపి సైతం కొన్ని స్థానాల్లో ఖాతా తెరిచింది. పలు చోట్ల మేము సైతం అంటూ ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ సత్తాచాటారు. రంగారెడ్డి జిల్లాలోని ఏడు మండలాల్లో ఆదివారం రెండవ విడత ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. వాటిలో కడ్తాల్ మండలంలో 24 సర్పంచ్ స్థానాలకు గాను 11స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బిజేపి 2 స్థానాలు, బిఆర్ఎస్ 7 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇండిపెండెంట్‌లు 4 స్థానాలను కైవసం చేసుకున్నారు. ఆమన్‌గల్ మండలంలో 13 సర్పంచ్ స్థానాలకు గాను కేవలం 3 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బిజేపి 1 స్థానానికే పరిమితమైంది. బిఆర్ఎస్ 4 స్థానాల్లో గెలుపొందింది. ఇండిపెండెంట్‌లు 5 స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇక శంకర్‌పల్లి మండలంలో 24 సర్పంచ్ స్థానాలకు గాను 13 స్థానాల్లో కాంగ్రెస్



విజయం సాధించింది. బిజేపి 1 స్థానానికే పరిమితమైంది. బిఆర్ఎస్ 7 స్థానాల్లో గెలుపొందింది. ఇండిపెండెంట్‌లు 3 స్థానాలను కైవసం చేసుకున్నారు. చేవేళ్ల మండలంలో 25 సర్పంచ్ స్థానాలకు గాను 13 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బిజేపి 4 స్థానాల్లో విజయం సాధించింది. బిఆర్ఎస్ 5 స్థానాల్లో గెలుపొందింది. ఇండిపెండెంట్‌లు 3 స్థానాలను కైవసం చేసుకున్నారు. తలకొండపల్లి మండలంలో 31 సర్పంచ్ స్థానాలకు గాను 8 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బిజేపి 1 స్థానంలో విజయం సాధించింది. బిఆర్ఎస్ 18 స్థానాల్లో గెలుపొందింది. ఇండిపెండెంట్‌లు 4 స్థానాలను కైవసం చేసుకున్నారు. మొయినాబాద్ మండలంలో 19 సర్పంచ్ స్థానాలకు గాను 7 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బిజేపి 4 స్థానాల్లో విజయం సాధించింది. బిఆర్ఎస్ 8 స్థానాల్లో గెలుపొందింది. ఇక్కడ ఇండిపెండెంట్‌లు ఖాతా తెరవలేకపోయారు. షాబాద్ మండలంలో 41 సర్పంచ్ స్థానాలకు గాను 17 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బిజేపి 1 స్థానంలో విజయం సాధించింది. బిఆర్ఎస్ 22 స్థానాల్లో గెలుపొందింది. ఇండిపెండెంట్‌లు 1 స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

### ఓటేసిన ప్రముఖులు..

జిల్లాలో జరిగిన మలివిడత ఎన్నికల్లో పలువురు ప్రముఖులు ఓటు వేసారు. చేవేళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తమ స్వగ్రామంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సైతం తన స్వస్థలంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు.

### వికారాబాద్ జిల్లాలోనూ హస్తం హవా..

వికారాబాద్ జిల్లాలో జరిగిని రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది.175 స్థానాలకుగాను కాంగ్రెస్ 85 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక బిఆర్ఎస్ 65 స్థానాల్లో గెలుపొందింది. బిజేపి 15 స్థానాలతో సరిపెట్టుకుంది. ఇండిపెండెంట్‌లు 10 స్థానాల్లో గెలుపొందారు.

# ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు



**మన తెలంగాణ/ ఆమనగల్లు :** ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో రెండో విడత పంచాయితీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సరిగ్గా మధ్యాహ్నం 1 గంటకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసిన కొన్ని చోట్ల ఓటర్లు క్యూలైన్‌లో ఉన్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి మధ్యాహ్నం 1 గంటలోపు క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఎన్నికల అధికారులు భోజనం తర్వాత మధ్యాహ్నం 2 గంటల తర్వాత కౌంటింగ్ చేపట్టారు. రెండవ విడతలో ఆమనగల్లు మండలంలో 13 సర్పంచ్ స్థానాలకు గానూ 1 ఏకగ్రీవం అయింది. ఆమనగల్లు మండలంలో మధ్యాహ్నం 1 గంట వరకు 90.25 శాతం ఓటింగ్ నమోదైంది. కడ్తాల్ మండలంలో 24 సర్పంచ్ స్థానాలకు 4 ఏకగ్రీవం అయింది. మండలంలో మధ్యాహ్నం 1 గంట వరకు 86.73 శాతం ఓటింగ్ నమోదైంది. తలకొండపల్లి మండలంలో 32 మంది సర్పంచులకు గానూ 3 ఏకగ్రీవం కాగా 88. 39 శాతం నమోదైంది. పోలింగ్ కేంద్రాలను శంషాబాద్ డీసీపీ సందర్శించారు. ఆమనగల్లు, కడ్తాల్ సీఐలు జానకిరాంరెడ్డి, చందా గంగాధర్ అధ్వర్యంలో ఎసైలు వెంకటేష్, వరప్రసాద్, శ్రీకాంత్, చంద్రశేఖర్‌లు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగులు, ప్రజలు ఉదయాన్నే తమ గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.















## కోట్‌పల్లి మండలంలో

# 83.18 శాతం పోలింగ్

- 18 పంచాయతీలకు 5 ఏకగ్రీవంగా ఎన్నిక
- మండలంలో కాంగ్రెస్‌దే హవా
- 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు
- 5 మంది స్వతంత్ర అభ్యర్థులు
- ఒకటి బిజెపి పార్టీ అభ్యర్థి
- 1 టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు

**మన తెలంగాణ/ కోట్ పల్లి :** మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఐదు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా కావడంతో ఆదివారం 13 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా మొత్తం ఓటర్లు17459 మంది ఓటర్లు ఉండగా 14,522 మంది ఓట్లు వేయడం అందులో పురుషులు 7200, మహిళలు 7323 మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తలకొండపల్లి మండల సర్పంచ్‌లు వీరే

**మన తెలంగాణ/తలకొండపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో తలకొండపల్లి మండల వ్యాప్తంగా గెలుపొందిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మండలంలోని 32గ్రామ పంచాయతీల్లో జరిగిన ఎన్నికల్లో మాదాయపల్లి, బల్పులపల్లి, కోరింతకుంటతండాలు ఏకగ్రీవం కాగా 29గ్రామ పంచాయతీల్లో జరిగిన ఎన్నికల్లో తలకొండపల్లి సర్పంచ్‌గా కటికెల శేఖర్‌యాదవ్(బీఆర్ఎస్) రాంపూర్ సర్పంచ్‌గా పట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ (బీఆర్ఎస్) అంతారం భైరపాగ జంగమ్మ(బీఆర్ఎస్) చంద్రధనలో సొల్లు రంగమ్మ (బీఆర్ఎస్) చీపునుంతల గుజ్జుల లక్ష్మమ్మ(కాంగ్రెస్) చెన్నారం రాత్లావత్ రజిత (కాంగ్రెస్) చౌదర్‌పల్లి భారతమ్మ గోపాల్ (కాంగ్రెస్) చుక్కాపూర్ మాకం వీరేశలింగం (బీఆర్ఎస్) దేవునిపడకల్ కానుగుల అనితమల్లేశ్(బీఆర్ఎస్) గడ్డమీదితండా గోరీపల్లి కల్యాణ్ (స్వతంత్ర) హర్యానాయక్‌తండా కొర్ర శిరీష కృష్ణానాయక్ (బీఆర్ఎస్) జంగారెడ్డిపల్లి పసుల మల్లేశ్ (బీఆర్ఎస్) జూలపల్లి కదారి శేఖర్ (బీఆర్ఎస్) ఖానాపూర్ దుగ్గపురం అనితశ్రీను(కాంగ్రెస్) లింగరావుపల్లి కాసు శ్రీనివాస్‌రెడ్డి(కాంగ్రెస్) మెదక్‌పల్లి అవురుచింతల రమేశ్(కాంగ్రెస్) పడకల్ దోకూరి సునీత(కాంగ్రెస్) పడమటితండా పాత్లావత్ ధర్మ (బీఆర్ఎస్) పెద్దూరు తండా కెతావత్ శ్రీను, పూల్‌సింగ్‌తండా పాత్లావత్ శ్రీనునాయక్(స్వతంత్ర) తుమ్మలకుంటతండా ముడావత్ బిచ్చాని (బీఆర్ఎస్) వీరన్నపల్లి రామకృష్ణయాదవ్ (స్వతంత్ర) వీరన్నపల్లి కదారి రామకృష్ణ(స్వతంత్ర) వెల్జాల్ వారణాసి రాములమ్మ (బీఆర్ఎస్) వెంకటాపూర్ బుజ్జిరి పుష్పమ్మ (బీఆర్ఎస్) గడ్డమీదితండా సరోజ సర్పంచ్‌లుగా గెలుపొందారు.

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న శ్రీనివాస్ బృందం



**మన తెలంగాణ/శంషాబాద్:** మండలం నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామిని శ్రీనివాస్ గౌడ్ బృందం దర్శించుకున్నారు. తాళ్ల శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వారి కుటుంబం పై ఉండాలని శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వారు తెలిపారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం వల్ల మా ప్రతి ఒక్క వ్యక్తి కుటుంబంలో మంచి జరుగుతుందని వారు తెలిపారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శి ప్రత్యేకంగా దర్శించుకున్న వారిలో తాళ్ల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల ప్రసాద్ గౌడ్ నరేష్ గౌడ్, మన్నె సుధాకర్, కృష్ణంరాజు, తాళ్ల బిక్షపతి గౌడ్, కోమ్ము సుమన్, నరసింహ, వినోద్ గౌడ్, మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

## తెనుగూడెంలో అత్యంత భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ



**మన తెలంగాణ / ఘట్‌కేసర్ :** పోచారం సర్కిల్ పరిధి వెంకటాపూర్ తెనుగూడెంలో మాజీ ఉపసర్పంచ్ గురుస్వామి కట్ట సత్యనారాయణ గౌడ్ నివాసంలో గురు స్వామి ఉదారి దర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం మహా పడి పూజ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 5 గంటలకు గణపతి హోమం నిర్వహించి 6 గంటలకు గ్రామ పురవీధులలో అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు వైభవంగా జరిగింది. స్వామి వారి 18 పడిమెట్లను పూలమాలతో అలంకరించి స్వాముల శరణు ఘోషతో భజనలు చేస్తూ కీర్తనలు పాడుతూ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తాళ్ళ కుంట వెంకటేశ్వర్ స్వామి ఆలయ సన్నిధానం స్వాములు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయ సాధనకోసం భార్యను సర్పంచ్‌గా గెలిపించుకున్న భర్త

* అలుపెరుగని బాటసారికి జనం జేజేలు



**మన తెలంగాణ/నందిగామ:** తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చడంకోసం తన భార్య రాజేశ్వరిని సర్పంచ్ బరిలో నిలిపి పగలు రాత్రి లేకుండా అహర్నిశలు శ్రమించాడు. ఓటరు దేవుళ్లు దీవించారు. సర్పంచ్‌గా గెలిచారు.. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేట్ సామాజికవేత్త కొడిచర్ల శ్రీనివాస్ తన నాన్న గతంలో రెండు పర్యాయాలు, అతను ఒక్కసారి సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. ఎలాగైనా సర్పంచ్ కుర్చీని దక్కించుకోవడంకోసం తండ్రి ఆశయాన్ని నెరవేర్చడంకోసం గ్రామంలో మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక చింతనతో గ్రామస్తులతో కలిసి గుడి నిర్మాణంలో భాగస్వాములు అయ్యారు. అడ్వకేట్‌గా ఉన్న శ్రీనివాస్ విద్యావంతులైన యువకులను కూడగట్టుకొని అదరక బెదరక ఓటర్లను కలుస్తూ శతవిధాల భగీరథ ప్రయత్నం చేసి తన భార్య రాజేశ్వరిని సమీప ప్రత్యర్థిపై 34ఓట్ల మెజార్టీతో గెలిపించుకున్నాడు. తన మామ దక్కించుకోవాలనుకున్న సర్పంచ్ సీటు కోడలు రాజేశ్వరిర దక్కించుకోవడంపై సర్వత్ర చర్చనీయాంశమైంది.

## శంకర్‌కొండ తండా సర్పంచ్‌గా మండ్లి రాములు ఘన విజయం



**మన తెలంగాణ/ఆమనగల్లు :** మండల పరిధిలోని శంకర్‌కొండ తాండా సర్పంచ్‌గా మండ్లి రాములు ఘన విజయం సాధించారు. ఆదివారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బ్యాట్ గుర్తు తో పోటీ చేసిన మండ్లి రాములు ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి పై ఆయన 101 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈమేరకు ఎన్నికల అధికారులు సర్పంచ్ గా ఎన్నికైన మండ్లి రాములుకు ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు మండ్లి రాములు ను పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# షాబాద్ మండలంలో 41 పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచులు వీరే

* చర్లగూడ ఏకగ్రీవం * ఎన్నికల ఉత్కంఠకు తెర

**మన తెలంగాణ/షాబాద్ :** షాబాద్ మండలంలో 41 గ్రామ పంచాయతీలుండగా చర్లగూడ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం అయింది. ఆదివారం 40 గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికలు అక్కడక్కడ సంఘటనలే మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. సర్పంచులుగా గెలుపొందిన వారిలో చర్లగూడ గ్రామంలో మల్కాపూరం పెంటయ్య ఏకగ్రీవం.

అంతారం ప్రభాకర్‌రెడ్డి(కాంగ్రెస్ పార్టీ), అప్పారెడ్డిగూడ సందీప్‌గౌడ్(కాంగ్రెస్ పార్టీ) బొబ్బిలిగామ సాజిత్ (బీఆర్ఎస్ పార్టీ) లక్ష్మారావుగూడ శ్రీరాంరపూరం కుమార్(బీఆర్ఎస్ పార్టీ), బొడంపహాడ్ కమలమ్మ (బీఆర్ఎస్ పార్టీ) కుమ్మరిగూడ శ్రీశైలంయాదవ్ (బీఆర్ఎస్ పార్టీ) , సర్దార్‌నగర్ కీర్తి (బీఆర్ఎస్ పార్టీ), కేసారం సవిత ( బీఆర్ఎస్ పార్టీ), రేగడిదోస్వాడ పావని(బీఆర్ఎస్ పార్టీ), ముద్దెంగూడ పర్వద నర్సింలు(బీఆర్ఎస్ పార్టీ), పెద్దవేడు రాజ సులోచన (బీఆర్ఎస్ పార్టీ), మక్తగూడ మనస, (బీఆర్ఎస్ పార్టీ), పోలారం శ్రీనివాస్‌రెడ్డి(బీఆర్ఎస్ పార్టీ), కేశగూడ రాజయ్య (బీఆర్ఎస్ పార్టీ), గొల్లూరిగూడ ఈరమ్మ(బీఆర్ఎస్ పార్టీ), కొమరబండ పద్మమ్మ (స్వతంత్ర్య అభ్యర్థి), నాగర్‌గూడ బండ స్వరూపా ( కాంగ్రెస్ పార్టీ), ఏట్ల ఎర్రవల్లి నర్సింలు( కాంగ్రెస్ పార్టీ), సీతారాంపూర్ టి. పావని( కాంగ్రెస్ పార్టీ), మల్లారెడ్డిగూడ సబితగోవర్ధన్‌రెడ్డి( కాంగ్రెస్ పార్టీ), సంకెపల్లిగూడ కుమ్మరి లావణ్య( కాంగ్రెస్ పార్టీ), నాగర్‌కుంట పాలమాకుల మల్లయ్య(బీఆర్ఎస్ పార్టీ), సోలీపేట్ రాజేందర్‌రెడ్డి( కాంగ్రెస్ పార్టీ) షాబాద్ అశోక్ ( కాంగ్రెస్ పార్టీ), మన్మర్రి లాలాపేట బందయ్య(బీజేపీ పార్టీ), రుద్రారం యాదిరెడ్డి (బీఆర్ఎస్ పార్టీ), తిర్మాలాపూర్, మంగమ్మ ( కాంగ్రెస్ పార్టీ), పోతుగల్, నర్సింలు (కాంగ్రెస్ పార్టీ), కుర్వగూడ సంధ్యరాణి( బీఆర్ఎస్) దామర్లపల్లి చైతన్య (బీఆర్ఎస్ పార్టీ) , తిమ్మారెడ్డిగూడ గుత్తి చెన్నయ్య ( బీఆర్ఎస్ పార్టీ), నరెడ్లగూడ చంద్రకళ( కాంగ్రెస్ పార్టీ),లింగారెడ్డిగూడ సుధకర్‌రెడ్డి (బీఆర్ఎస్ పార్టీ) మద్దూర్ రాజునాయక్ (కాంగ్రెస్ పార్టీ) చందన్‌వెల్లి నవనీత (కాంగ్రెస్ పార్టీ) హైతాబాద్ కర్రె శంతమ్మ ( కాంగ్రెస్ పార్టీ) ,కక్కులూర్ కృష్ణగౌడ్( బీఆర్ఎస్) మాచన్‌పల్లి బొడ.రాధ (బీఆర్ఎస్ పార్టీ) ఏల్గొండగూడ ఎం. శివనీల కాంగ్రెస్ పార్టీ) తాళ్లపల్లి స్వాతి (కాంగ్రెస్ పార్టీ)

బీఆర్ఎస్ పార్టీ మొత్తం సర్పంచులు...22

కాంగ్రెస్ పార్టీ సర్పంచులు.....17

బిజేపి సర్పంచులు............01

స్వతంత్ర అభ్యర్థి......01

మొత్తం....41 గ్రామ పంచాయతీలు

# చేవెళ్ల మండలంలో ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

**మన తెలంగాణ / చేవెళ్ల :** చేవెళ్ల మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చేవెళ్ల మండలంలో ఎస్సీలకు ఆరు స్థానాలు, మూడు స్థానాలు మహిళలకు, మరో మూడు స్థానాలు పురుషులకు కేటాయించారు. బీసీకు 6 స్థానాలు కాగా ఇందులో మూడు స్థానాలు మహిళలకు, మూడు స్థానాలు పురుషులకు, మిగిలిన 13 జనరల్ స్థానాల్లో 6 స్థానాలు మహిళలకు, 7 స్థానాలు పురుషులకు కేటాయించారు.

**ఎస్సీ రిజర్వేషన్లలో గెలుపొందిన సర్పంచులు.**

1.అల్లవాడ (ఎస్సీ మహిళ) జుట్టు లావణ్య.
2.కుమ్మెర (ఎస్సీ మహిళ) చెన్నొల్ల అనురాధ.
3.ఖానాపూర్ (ఎస్సీ మహిళ) గజ్జగాని సింధూర.
4.న్యాలట (ఎస్సీ జనరల్) గూడెపు బుచ్చయ్య,
5.అంతారం (ఎస్సీ జనరల్) జుట్టు రామస్వామి.
6.నాంచేరి (ఎస్సీ జనరల్) పులుమామిడి అశోక్.

**బీసీ రిజర్వేషన్లలో గెలుపొందిన సర్పంచులు**

7.హస్తేపూర్ (బీసీ మహిళ) జ్యోతి.
8.ఆలూరు (బీసీ మహిళ) కొలంపేట భాగ్యమ్మ.
9.ఐస్తేపూర్ (బీసీ మహిళ) భామిని లక్ష్మి .
10.కమ్మెట (బీసీ జనరల్) మునిరిక పద్మమ్మ.
11.ముడిమ్యాల్ (బీసీ జనరల్) గౌడిచేర్ల శ్రీనివాస్.
12.గొల్లపల్లి (బీసీ జనరల్) లొంక శ్రీనివాస్ గౌడ్.

**జనరల్ కేటగిరి రిజర్వేషన్లలో గెలుపొందిన సర్పంచులు**

13. గుండాల (జనరల్) నక్క బుచ్చి రెడ్డి.
14. చన్ వెల్లి (జనరల్) గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి ఏకగ్రీవం.
15.తంగడపల్లి (జనరల్) పామేన రాములు.
16.దేవరంపల్లి (జరల్ మహిళ)బచ్చంగారి మనీల.
17.ఎనికేపల్లి (జనరల్) బొమ్మిడి మహిపాల్ రెడ్డి.
18.గొల్లగూడ (జనరల్ మహిళ) చెవుల నిర్మల.
19.మిర్జాగూడ (మహిళ) శుష్మా ఏకగ్రీవం.
20.రావులపల్లి (జనరల్) గౌటూరి రాంచంద్రయ్య గౌడ్
21.తల్లారం (జనరల్ మహిళ) కావలి లక్ష్మీ ప్రసన్న.
22.ఈర్లపల్లి (జనరల్ మహిళ) ముత్తంగి లావణ్య.
23.కౌకుంట్ల (జనరల్) బార్లపల్లి మల్లా రెడ్డి.
24.సింగప్పగూడ (జనరల్) ఇటికేపల్లి రవి.
25.రేగడిఘనాపూర్ (జనరల్ మహిళ) తిప్పని మాధవి.

పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన వారికి ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు.

## నూతన సర్పంచ్‌లను అభినందించిన ప్రకాష్‌గౌడ్

* ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్న గడ్డం శేఖర్ యాదవ్, కోటేశ్వర్‌గౌడ్, లక్ష్మీ లింగం, రవినాయక్, స్వర్ణలత

**మన తెలంగాణ/శంషాబాద్**



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచులను శాలువా కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. శంషాబాద్ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. పాలమాకుల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కోటేశ్వర్ గౌడ్ 110 పై చేలుకు ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన ఆయనతోపాటు నర్కుడా గ్రామ నూతన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ 1300 పైగా ఓట్ల మెజారిటీతో విజయాన్ని నమోదు చేశారు. వారితో పాటు చౌదరిగుడా సర్పంచ్ లక్ష్మి లింగం, షాపూర్ తాండ సర్పంచ్ రవి నాయక్, మరియు ఉప సర్పంచ్, పిల్లోనిగూడ సర్పంచ్ స్వర్ణలత ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు.

ఈ నేపథ్యంలో సర్పంచులుగా విజయం సాధించిన వారిని మాజీ జెడ్పిటిసి తన్వి రాజు ఆర్ గణేష్ గుప్తా చంద్రారెడ్డి మరియు ఇతర నాయకులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మ దావణాకర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మరియు మహేందర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, బొబ్బిలి శేఖర్,తాళ్ల అంజి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

* గౌడ ఐక్య సాధన సమితి జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్
* ఎల్బీనగర్‌లో ఘనంగా 'పాపన్న' విగ్రహావిష్కరణ



**మన తెలంగాణ/శంషాబాద్ :** పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని గౌడ ఐక్య సాధన సమితి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అల్లం రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎల్బీనగర్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నూతన విగ్రహాన్ని గౌడ ఐక్య కార్యాచరణ రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గౌడ సామాజిక వర్గం ఐక్యంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ' స్ఫూర్తితో సమాజ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం గోల్కొండ నవాబులను ఎదిరించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆనాటి కాలంలో దాష్టీకాలను ఎదిరించి ప్రజా రాజ్యాన్ని స్థాపించారన్నారు. కార్యక్రమంలో ముచ్చంతల్ గ్రామ నాయకులు అల్లం జనార్ధన్ గౌడ్ కందూరు సుమన్ గౌడ్ కందూరు సీనయ్య గౌడ్ పల్లె నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ మిత్రులకు జర్నలిస్ట్ మన్నె మధు సన్మానం



**మన తెలంగాణ/శంషాబాద్ :** నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, చౌదర్ గూడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజులను ఆత్మీయ మిత్రుడు జర్నలిస్టు మన్నె మధు ఆదివారం వారి నివాసాల్లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నర్కూడలో సర్పంచ్‌గా భారీ మెజారిటీతో గెలుపొందిన శేఖర్ యాదవ్ తో పాటు చౌదర్‌గూడ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ప్రేమ్‌రాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మీయ మిత్రులు గడ్డం శేఖర్ యాదవ్ నర్ నర్కూడ నూతన సర్పంచ్ గా సొంత గ్రామంలో ఉపసర్పంచ్ ప్రేమ్ రాజ్ యువ నాయకులు ఘనవిజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేస్తూ యువ నాయకుల ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు అయ్యప్పస్వామి మహా పడిపూజ

**మన తెలంగాణ/షాద్‌నగర్ :** శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో మహా పడిపూజ కార్యక్రమం ఉంటుందని అయ్యప్ప భక్త సమాజం సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సాయంత్రం పరిగి రోడ్డు పోచమ్మ దేవాలయం నుంచి అయ్యప్ప స్వామి పటం ఊరేగింపు స్వాముల మహాదీపారాధన ఉంటుందని తెలిపారు. మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా పడివందనానికి సంబంధించిన లక్కీ డ్రాను శ్రీశ్రీశ్రీ గిరీష్ సతిషన్ నాయర్ గురుస్వామి డ్రా తీయగా పావని వెంకట్రాంరెడ్డికి అవకాశం దక్కింది.

ఈ కార్యక్రమంలో మోముల బసప్ప, క్రిటికల్ నందీశ్వర్, చేగురి వేణుగోపాల్, ప్రతాప్ రెడ్డి చింటూ, దాస కృష్ణయ్య, ప్రవీణ్, ముత్యాలు, తదితరులు స్వాములు పాల్గొన్నారు.

## కడ్తాల్ మండలంలో 24 పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచ్‌లు

**మన తెలంగాణ/ కడ్తాల్ :** కడ్తాల్ మండలంలో 24 గ్రామపంచాయితీల్లో గెలుపొందిన సర్పంచులు వీరే

1 కడ్తాల్... రాయికంటి బిక్షపతి (కాంగ్రెస్)
2 ఎక్వాయిపల్లి ... పాలకుర్ల కరుణాకర్‌గౌడ్ (కాంగ్రెస్)
3 కర్కల్ పహాడ్... బాణావత్ తేజీరాం (బీజేపీ)
4 వాసుదేవ్‌పూర్.... కేతావత్ రమేష్ నాయక్ (స్వతంత్ర)
5 మైసిగండి... జాటావత్ ప్రేమ (కాంగ్రెస్)
6 గోవిందాయిపల్లి తాండా ఏకగ్రీవం.. బాణావత్ జాను (స్వతంత్ర)
7 గోవిందాయిపల్లి.... వల్లభదాసు శిల్ప (కాంగ్రెస్)
8 కొండ్రిగానిబోడు తాండా.... బాణావత్ శారద (కాంగ్రెస్)
9 గడ్డమీది తాండా ఏకగ్రీవం ... చిట్టి రమేష్ (స్వతంత్ర)
10 సాలార్‌పూర్ ... ప్రియా రమేష్ (బీఆర్ఎస్)
11 రావిచెడు... బొప్పిడి గోపాల్ (బీఆర్ఎస్)
12 మక్తమాదారం... నర్సియ్యా గౌడ్ (బీఆర్ఎస్)
13 ముద్విపల్లి...... ఈర్లపల్లి రవి (కాంగ్రెస్)
14 చల్లంపల్లి ...... నాయిని యశోద (కాంగ్రెస్)
15 అన్మాస్‌పల్లి.... నేనావత్ శ్రీను (బీఆర్ఎస్)
16 చరికొండ .... పాలకుర్ల మహేందర్‌గౌడ్ (కాంగ్రెస్)
17 న్యామతాపూర్ .... నేనావత్ సుగుణ (కాంగ్రెస్)
18 రేఖ్యతాండా ఏకగ్రీవం ... పాత్లావత్ లక్ష్మీ (స్వతంత్ర)
19 ముద్విన్ ... సంధ్యారాణి (బీజేపీ)
20 నార్లకుంట తాండ ... ఆంగోతు రాంచందర్‌నాయక్ (బీఆర్ఎస్)
21 పెద్దవేములోని బావితాండ... ఆర్. గోపినాయక్ (కాంగ్రెస్)
22 గానుగుమర్ల తాండా ఏకగ్రీవం.... సేవ్యనాయక్ (బీఆర్ఎస్)
23 పల్లెచల్క తాండా... విస్లావత్ నీలావతి (బీఆర్ఎస్)
24 బాలాజీనగర్ తాండా... అమర్‌సింగ్ (కాంగ్రెస్)

# గెలుపొందిన సర్పంచ్‌లు వీరే..

**మన తెలంగాణ/శంకర్‌పల్లి :** శంకర్‌పల్లి మండలం లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల పర్చిన అభ్యర్థులు అధికంగా గెలిచారు. మొత్తం 24 గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో పర్వేద, కొత్తపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 22 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 10 మంది కాంగ్రెస్ పార్టీబలపరిచిన అభ్యర్థులు 7 గురు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు, ఒక్క స్థానం లో బీజేపీ, 3 స్థానాల్లో స్వతంత్రులు విజయం సాధించారు.

1)మోకిలా తండా
వర్త్య శాంతమ్మ బాబు నాయక్ కాంగ్రెస్
2) శేరి గూడ
బి నివేదిత ఇంద్రసేనారెడ్డి (బీఆర్ఎస్ )
3) పొద్దుటూరు
బండ లక్ష్మి నరసింహ (కాంగ్రెస్,)
4) సంకేపల్లి : శ్రీనివాస్ దేశ్ పాండే
స్వతంత్ర
5)ఎర్వగూడ : మన్నే పాండు
బీ ఆర్ ఎస్
6)లక్ష్మారెడ్డి గూడ : దివ్య గోవర్ధన్
కాంగ్రెస్
7)ఇరుక్కుంట తండా ల
లక్ష్మ ణ్ నాయక్
కాంగ్రెస్
8)మహారాజ్ పేట్
వడ్ల సుజాత నరసింహ చారి బీజేపీ
9) గాజులగూడ
అనూష ప్రశాంత్ రెడ్డి
కాంగ్రెస్.
10)దొంతన్ పల్లి
అజీజ్
స్వతంత్ర
11) పిల్లిగుండ్ల
స్వాతి కాంతి రెడ్డి
కాంగ్రెస్
12) టంగటూరు
బద్దం హరిత కృష్ణారెడ్డి కాంగ్రెస్
13)అంతప్ప గూడ
బీరయ్య
కాంగ్రెస్
14)గోపులారం
తంగడపల్లి రవీందర్ రెడ్డి
కాంగ్రెస్
15)రావులపల్లి కలాన్.
వారణాసి సువర్ణ కృష్ణమూర్తి కాంగ్రెస్
16)చందిప్ప
మల్లికార్జున్
బీఆర్ఎస్
17) మాసాని గూడెం
బద్రి అర్చన ప్రభు గౌడ్ ( బీఆర్ఎస్ )
18) మహాలింగాపూర్ మాచ్చన్నగారి రాఘవేందర్ రెడ్డి (బీఆర్ఎస్ )
19)కొండకల్
ఎరుకల లక్ష్మ ణ్
బీఆర్ఎస్
20)మోకిలా
21)పర్వేద సురేందర్ గౌడ్
కాంగ్రెస్ (ఏకగ్రీవం)
22)కొత్త పల్లి బలవంత్ రెడ్డి.
కాంగ్రెస్
(ఏకగ్రీవం)
23)ఎల్వర్తి
మారేపల్లి భాగ్య లక్ష్మి పాపారావు
బీ ఆర్ ఎస్
24)అలాంఖాన్ గూడ:
కందూరి మాధవి స్వతంత్ర